
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

★★★★★

అమరావతి
విజయవాడ

మంగళవారం 1 ఆగస్టు 2017

జనసేన జోష్

- గన్నవరం నుంచి సచివాలయం వరకు ర్యాలీ
- మార్గమధ్యలో పవన్ అభివాదం



9



పోస్టు మార్టం చేసే ముందు శవాలను ఉంచే మార్చురీ గది

శవాలపై పైసా వసూల్

ఏ రోడ్డు ప్రమాదంలోనే... విధి వక్రీకరించో... కుటుంబ సభ్యులు చనిపోతే ఆ బాధ వర్ణనాతీతం. అంతటి కష్టంలో ఉన్న వారికి సాటి వారిగా సాయపడాలే గానీ... ఎంతిస్తారు... అంటూ బేరాలు ఆడటం మానవత్వం అనిపించుకోదు. అందునా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే వారిలో ఎక్కువ మంది నిరుపేదలే. అటువంటి వారిని లంచాల కోసం పీక్కుతినడం పరమదుర్మార్గం. పవిత్రమైన వైద్య వృతిలో ఉంటూ అటువంటి అమానవీయ చర్యలకు పాల్పడుతున్న ఓ వైద్యుని ఉదంతంపై ప్రత్యేక కథనం...

2

- పోస్టుమార్టం చేయాలంటే రూ. 10 వేలు సమర్పించాల్సిందే
- ఓ అధికారి ధనదాహం
- విధి 'వంచితుల ఆ'వేదన' తీర్చలేనిది
- అధికారుల ఆదేశాలు బేఖాతర్

రూ. 5..10..15...

- సిటీ బస్సుల్లో.. చార్జీల సవరణ
- చిల్లర సమస్యకు పరిష్కారం
- కనీస చార్జీ రూ.5
- సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లకు తగ్గింపు
- దూర ప్రాంతాలకు వడ్డన
- ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని దూర ప్రాంతాలకు పెంపు

8



సిల్టు మేత..

- డీసిల్టుకు లక్షల్లో బిల్లులు
- పనులపై కరువైన పర్యవేక్షణ
- వర్షం వస్తే నీరంతా రోడ్లపైనే...

14



దురదృష్టం వెన్నాడి.. అయినవాళ్లు కానరాని లోకాలకు వెళ్లిపోతే.. వారి మృతదేహాలకు ప్రభుత్వాసుపత్రి మార్చురీలో జరగాల్సిన పోస్టుమార్టం విధి వంచితుల పాలిట శాపంగా మారుతోంది. ఎందుకంటే ఇక్కడ పంచనామా చేయాలంటే మామూళ్లు సమర్పించుకోవాలి. కావాల్సిన వారు చనిపోయి పుట్టెడు దుఖంలో ఉన్నవారి పట్ల ఓ వైద్యుని ధన దాహం అశాంతిని రేపుతోంది. మానసికంగా కుంగదీస్తోంది. ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారు ఎవరు? సామాన్య, మధ్యతరగతి ప్రజలే కదా?! కనీస స్పృహ కూడా లేకుండా మార్చురీలో ఓ వైద్యుడు శవ పోస్టుమార్టంకు కూడా బేరం పెడుతున్నాడు. శవ పంచనామా జరిగితే ప్రభుత్వ రాయితీలు అందుకోవచ్చని పాపం మృతుల బంధువులు ఆశిస్తే.. మీకు వచ్చే ప్రయోజనంలో నాకు ఇచ్చేది ఓ లెక్కా అంటూ శవాల మీద ఆ వైద్యుడు చేసే వ్యాపారం పాపం ఆ వంచితులను ఎంతగానో కుంగదీస్తోంది. ప్రభుత్వాసుపత్రి మార్చురీలోని ఓ వైద్యుడు సాగిస్తున్న అవినీతి దందాపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..



మార్చురీ లోపల దృశ్యం
స్ట్రెచర్‌పై మృతదేహం

శవాల మీద.. 'పైసా వసూల్‌'!

- పోస్టుమార్టం చేయాలంటే రూ. 10 వేలు సమర్పించాల్సిందే
- ఓ అధికారి ధనదాహం
- విధి 'వంచితుల ఆ'వేదన' తీర్చలేనిది
- అధికారుల ఆదేశాలు బేఖాతర్

(ప్రభుత్వాసుపత్రి)

ప్రభుత్వాసుపత్రిలో పంచనామా చేయటానికి పలు మృత దేహాలు వస్తుంటాయి. అనుమానాస్పద మృతి, ఎంఎల్‌సి, యాక్సిడెంట్‌ వంటి కేసులు వారు మృతి చెందినప్పుడు తప్పనిసరిగా పంచనామా చేయవలసి ఉంది. ఈ పంచనామా నిర్వహించటానికి ఓ వైద్యుడు తనకు పది వేలు ప్రసాదంగా సమర్పించాలని డిమాండ్‌ చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పోలీసు వారు కేసు వివరాలు రాసి పంచనామాకు వైద్యుల వద్దకు పంపుతారు. ఒక హెచ్‌ఓడితో పాటు ముగ్గురు వైద్యులు పని చేస్తున్నారు. వీరిలో ఒకరు శవాన్ని చూస్తే ప్రసాదం కొరకు ఉవ్విళ్లూరుతున్నారు. మృతదేహాన్ని పెట్టుకుని సంబంధికులు రోదిస్తుంటే ఆ వైద్యుని ఆశలన్నీ ఆ శవ పంచనామాకు వచ్చే ప్రసాదంపైనే ఉంటున్నాయని పలువురు తెలియజేస్తున్నారు. నెలకు సుమారు 100 దాకా విభాగంలో శవపంచనామాలు జరుగుతున్నాయి. ఆ వైద్యుని వద్దకు పంచనామాకు శవం వెళ్లగానే సంబంధీకులను పిలిపించుకుని బేరసారాలు ఆడుతున్నారు. తనకు పది వేలు ఇస్తేగాని నీకు శవ పంచనామా నివేదిక ఇవ్వడం సాధ్యపడదని తెలుపుతున్నాడు. అయిన వారు చనిపోయి రోదనలో ఉండే వారి సంంబంధీకులు తప్పని పరిస్థితుల్లో అంత ఇచ్చుకోలేమని చెప్పినా, ప్రాధేయపడినా వారికి మీకు నేను శవ పంచనామా ఇవ్వడం కుదరదని చెబుతున్నాడు. శవ పంచనామా జరిగితే ఆపద్బంధు, చంద్రన్న బీమా వంటి పథకాల ద్వారా మృతుని సంబంధీకులు ప్రయోజనాలు పొందుతారు. అయితే సదరు వైద్యుడు మీకు లభించే ప్రయోజనంలో నేను స్వీకరించేది కేవలం ఐదు శాతం మాత్రమేనని వారికి తాపీగా శెలవిస్తాడు. చనిపోయిన బాధలో తాము ఉంటే ఇదేమి బేరసారాలని శవంపై మరమరాలు ఏరుకునే రకంలా ఈ వైద్యుడున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మరీ గట్టిగా ఇవ్వలేని వారి వద్ద నుంచి 5 వేలు స్వీకరిస్తున్నట్లు సమాచారం. ఆసుపత్రి సంబంధీకులకు కూడా ఈ విషయంలో ఎటువంటి మినహాయింపులు లేవని ఖరాకండిగా చెబుతున్నాడు. ఈ నిజాయితీ అతని విధులపై చూపితే బాగుంటుందని పలువురు బాధితులు రోదిస్తూ తెలియజేస్తున్నారు. మీ దగ్గర తీసుకునే డబ్బు నా ఒక్కడికే కాదని పై స్థాయి వరకు పంపిణీ చేస్తే మిగిలేది తనకు రెండువేలేనని చెబుతాడు. ఈ విభాగంలో డబ్బులు అడిగిన వారిపై ఏసీబీకి తెలియజేయాలని నెంబర్లతో సహా రాసిన స్టిక్కర్లను ఇతనే తొలగించినట్లు కొందరు తెలియజేస్తున్నారు. మహిళలు వెళ్లినా వారిపట్ల చులకనగా మాట్లాడుతూ నీకు నివేదిక కావాలంటే పైకం చెల్లించాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లడం జరిగింది. వారు ఇతనిని మందలించినా ఇతనిలో మార్పులేదని తెలుస్తుంది. తక్షణమే ఈ విషయంపై తగు చర్యలు గైకొనాలని బాధితులు తెలియజేస్తున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

- డాక్టర్‌ చక్రధర్‌, సూపరింటెండెంట్‌

రోగుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు ఇప్పటి వరకు రాలేదు. అలాంటి ఫిర్యాదులు వస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఇక్కడికి వచ్చేవారు చైతన్యంగా ఉండాలి. ఎవరైనా లంచం అడిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలి.



ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ భవనం




మార్చురీ దగ్గర మృతుల బంధువుల పడిగాపులు



శవ పంచనామా చేస్తున్న పోలీసులు

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 11 నుంచి నుంచి సెప్టెంబర్‌ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : సెప్టెంబర్‌ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : సెప్టెంబర్‌ 23 నుంచి అక్టోబర్‌ ఒకటి వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాల కారణంగా ఎటువంటి సేవా టికెట్లు దర్శనాలు, జారీచేయబడవు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

ఆ మూడింటికి ఇన్‌చార్జులే!

● సీఐలకు కలిసిరాని 'అజిత్‌సింగ్ నగర్' ● గన్నవరం, పటమట స్టేషన్‌లకు కూడా...

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో ఇన్‌చార్జిలపై భారం పెరుగుతోంది. పోలీసు కమిషనరేట్ పరిధిలో మొత్తం 20 ఠాణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి మహిళా పోలీస్‌స్టేషన్. మిగిలిన వాటిలో అజిత్‌సింగ్ నగర్, పటమట, గన్నవరం స్టేషన్లు ఇన్‌చార్జిల పాలనలో ఉన్నాయి. హెడ్‌కానిస్టేబుల్ సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకోవడంతో అప్పటి గన్నవరం సీఐ ఆలీపై వేటు పడింది. తర్వాత కొద్ది రోజులకు గౌస్‌బేగ్‌కు ఇక్కడ పోస్టింగ్ ఇచ్చారు. పరిణామాలు, పరిస్థితుల వల్ల ఆయన సెలవులో వెళ్లిపోయారు. అప్పటి నుంచి అయిదు నెలలుగా గన్నవరం స్టేషన్ ఇన్‌చార్జి పాలనలో నడుస్తోంది. కంకిపాడు సీఐ శ్రీధర్‌కుమార్ ఈ స్టేషన్‌కు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఓ వడ్డీ వ్యాపారి, వైద్యులకు మధ్య తలెత్తిన వివాదంతో నమోదైన కేసుకు సంబంధించిన సమాచారం ఉన్నతాధికారులకు ఇవ్వకుండా వ్యవహారాలను చక్కబెట్టినందుకు పటమట సీఐ కెనడీపై వేటు పడింది.

అప్పటి నుంచి దీనికి ఇన్‌చార్జిగా పెనమలూరు సీఐ దామోదర్‌ను నియమించారు. తాజాగా అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ ఖాళీ అయింది. ఈ స్టేషన్‌లో ఇద్దరు సీఐలూ వరుసగా సస్పెండయ్యారు. కృష్ణంరాజుకు ముందు పనిచేసిన ప్రసాదరావుపై వంగవీటి రంగా విగ్రహాన్ని ధ్వంసం ఘటన ప్రభావం పడింది. దీనికితోడు మరికొన్ని కారణాలతో ఆయనను సస్పెండ్ చేశారు. తర్వాత కొద్దిరోజుల్లోనే కృష్ణంరాజుకు పోస్టింగ్ ఇచ్చారు. ఈయనపై ఏసీబీ కేసు ఉన్నప్పటికీ ఫోకల్ పోస్టింగ్ ఇచ్చారు. దాన్ని బాధ్యతగా నిర్వహించాల్సిన కృష్ణంరాజు దృష్టంతా 'సివిల్' వ్యవహారాలపైకి మళ్లింది. కొన్ని కీలకమైన సమాచారాలను ఇవ్వడంలో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించారన్న ఆరోపణలు రావడం, అదే సమయంలో రౌడీషీటర్ ఖల్‌నాయక్ గ్యాంగ్ రెచ్చిపోయి గంధసిరి వెంకటేశ్వర్లును హత్య చేయడంతో కృష్ణంరాజును విధుల నుంచి తప్పించారు. ఈ పరిణామాలతో అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టే వారికి సెంటిమెంట్ అడ్డుపెడుతోంది. వివిధ కారణాల రీత్యా వీఆర్‌లో ఉన్న పది మందికి కొద్దిరోజుల క్రితమే అధికారులు అటాచ్‌మెంట్ ఇచ్చారు. మొత్తంగా విజయవాడ కమిషనరేట్‌లోని అన్ని ఠాణాలను ప్రక్షాళన చేయాలని అధికారులు యోచిస్తున్నారు. అప్పటి వరకు ఈ మూడు స్టేషన్లను ఇన్‌చార్జిలతో నడిపించి, తర్వాత సమర్థులకు స్థానాలు కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతి చెందిన షంషేర్

విద్యాధరపురం: స్థానిక ఆర్టీసీ డిపో సమీపంలోని బైపాస్ రోడ్డులో సోమవారం జరిగిన ప్రమాదంలో కంసాలిపేటకు చెందిన యువకుడు మృతి చెందాడు. కంసాలిపేటకు చెందిన ఎస్.కె.షంషేర్ (22) రాయనపాడులోని కాంట్రాక్టర్ వద్ద పని చేస్తున్నాడు. షంషేర్ తన వాహనంపై అతని మామయ్య ఖాజావలి, ఇతని స్నేహితుడు మరొక వాహనంపై రాయనపాడు బయలుదేరారు. విద్యాధరపురం ఆర్టీసీ డిపో వద్ద బైపాస్ రోడ్డులో వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు షంషేర్‌ను ఢీకొంది. దీంతో షంషేర్ రోడ్డుపై పడిపోగా వెనుక నుంచి ఆర్టీసీ బస్సు వెనుక టైర్ షంషేర్‌పై ఎక్కింది. ఈ సంఘటనలో షంషేర్ అక్కడికక్కడే మృతి చెందాడు. భవానీపురం ఎస్సై శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి

పెనమలూరు: తాడిగడప వంద అడుగుల రోడ్డులో ట్రాఫిక్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి పరారయ్యారు. తాడిగడప జంక్షన్ వద్ద ట్రాఫిక్ విధుల్లో ఉన్న వి.వెంకటరామన్ (పీసీ 2796) వద్దకు ఒక వ్యక్తి పరిగెత్తుకుంటూ వచ్చి తనను కొడుతున్నారని, కాపాడమని వేడుకున్నాడు. బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులను ఆపి కానిస్టేబుల్ మాట్లాడుతుండగా, మరో ముగ్గురు ఆటోలో వచ్చి కానిస్టేబుల్‌తో మాట్లాడుతున్నారు. ఇంతలో బాధితుడు అదృశ్యమయ్యాడు. అతను కనిపించకుండా పోవడానికి కానిస్టేబుల్ కారణమంటూ ఐదుగురు కలిసి కానిస్టేబుల్‌పై దాడి చేసి పరారయ్యారు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫేస్‌బుక్‌లో వేధింపులపై ఫిర్యాదు

పాయకాపురం: ఫేస్‌బుక్ (ఎఫ్‌బీ) అకౌంట్‌లో వివాహిత ఫొటోలను అసభ్యంగా పోస్ట్ చేస్తూ వేధిస్తున్న నిందితుడిపై సత్యనారాయణపురం పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. కేదారేశ్వరపేటకు చెందిన వివాహిత (23) రెండేళ్ల క్రితం ఫేస్‌బుక్‌లో అకౌంట్ క్రియేట్ చేసుకుంది. అప్పట్లో తన ఫొటోలను అప్‌లోడ్ చేసుకున్న ఆమె అనంతరం ఆ అకౌంట్‌ను వాడటం లేదు. ఇటీవల గుర్తు తెలియని వ్యక్తి ఆమె అకౌంట్ నుంచి ఫొటోలు సేకరించి అసభ్యంగా పోస్ట్ చేస్తున్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన ఆమె కుటుంబ సభ్యులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కార్డన్ సెర్చ్‌లో భాగంగా అనుమానితుల ఐరిష్ తీస్తున్న పోలీసులు

జక్కంపూడి హౌసింగ్ కాలనీలో కార్డన్ సెర్చ్

● ఆరుగురు పాత నేరస్థుల అరెస్టు ● రికార్డులు లేని బైక్‌లు సీజ్

చిట్టినగర్: దొంగతనాలు, బ్లేడ్‌బ్యాచ్, రౌడీషీటర్లు, అల్లరిమూకల ఆగడాలను అరికట్టేందుకు పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్ ఆదేశాల మేరకు వెస్ట్ జోన్ ఏసీపీ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో జక్కంపూడి హౌసింగ్ కాలనీలో సోమవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఏసీపీ, ముగ్గురు సీఐలు, 14 మంది ఎస్సైలు, 18 మంది ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్స్, 100 మంది సిబ్బందితో ఆ ప్రాంతానికి చేరుకున్న పోలీసులు బృందాలుగా విడిపోయి కాలనీలో తనిఖీలు చేశారు. కాలనీలోని బ్లాక్‌లను జల్లెడ పట్టారు. కాలనీని దిగ్బంధించి ప్రతి వాహనాన్ని ఆపి రికార్డులు తనిఖీ చేశారు. సుమారు 40 బ్లాక్‌లకు వెళ్లిన పోలీసులు ప్రజల సమస్యలు అడిగి అనుమానితుల వివరాలు తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో అనుమానితులందరి ఐరిష్ తీయించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను గుర్తించి ఆరా తీశారు.

అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చుట్టు పక్కల వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని స్థానికులకు సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ఏం చేస్తున్నారో తెలుసుకున్నారు. పాత కేసుల్లో ఉన్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. రికార్డులు లేని పలు ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. కొత్తపేట సీఐ దుర్గారావు, వన్‌టౌన్ సీఐ కాశీవిశ్వనాథ్, భవానీపురం సీఐ కె.శ్రీనివాసరావు, కొత్త పేట ఎస్సైలు మూర్తి, సుబ్బారావు, వేణుగోపాల్, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లి సంబంధం చెడిపోయిందని మనస్తాపంతో యువతి ఆత్మహత్య

చిట్టినగర్: తల్లి మానసిక పరిస్థితి సరిగా లేదు. కుదిరిన పెళ్లి సంబంధం చెడిపోయింది. ఇక తనకు పెళ్లయ్యే యోగం లేదని భావించిన ఆ యువతి మనోవేదనకు గురైంది. తండ్రి బయటకు వెళ్లగా ఇంట్లో మిగిలినవారంతా నిద్రిస్తున్నారు. మనస్తాపానికి గురైన యువతి చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పాత రాజరాజేశ్వరిపేటకు చెందిన షేక్ హనీఫ్ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్యకు మతిస్థిమితం సరిగా ఉండదు. పెద్ద కుమార్తె హసీనా (19) పదో తరగతి వరకు చదివి ఇంటి వద్దే ఉంటుంది. ఇటీవల ఆమెకు ఓ పెళ్లి సంబంధం కుదిరింది. అయితే హసీనా తల్లికి మతిస్థిమితం సరిగా లేకపోవడంతో మూడు రోజుల క్రితం యువకుడి తరపు వారు తమకు ఈ సంబంధం వద్దని చెప్పారు. దీంతో మనస్తాపం చెందిన హసీనా తండ్రి సోమవారం పనికి వెళ్లగానే మిగిలిన వారు నిద్రలో ఉండగా చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.

ఎనిమిది గంటల సమయంలో చెల్లెలు నిద్రలేచి చూడగా హసీనా ఫ్యానుకు వేలాడుతుండటం చూసి వెంటనే తండ్రికి ఫోన్ చేసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బహిష్కరణలో ఉన్నా ఇక్కడే మకాం

రెండు కిలోల గంజాయితో పోలీసులకు పట్టుబడ్డ రౌడీషీటర్

పాయకాపురం: నగర బహిష్కరణలో ఉన్నా ఇక్కడే మకాం వేసిన మరో రౌడీషీటర్ ఉదంతం పాయకాపురంలో వెలుగులోకి వచ్చింది. సదరు రౌడీషీటరు కదలికలను గమనించిన పాయకాపురం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకోవడమేకాకుండా రెండు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్థానిక శాంతినగర్‌కు చెందిన నెలటూరి కోటేశ్వరరావు అలియాస్ కోటి (28)పై పాయకాపురం స్టేషన్‌లో రౌడీషీటు ఉంది. పోలీసులు షీటు తెరచినా ఇతని ఆగడాలు శ్రుతిమించుతుండడంతో ఈ ఏడాది మార్చిలో నగర బహిష్కరణ వేటు వేశారు. బహిష్కరణలో ఉన్నా అడపా దడపా నగరంలోకి వచ్చి వెళుతున్నాడన్న సమాచారం ఉంది. ఇటీవల న్యూ రాజరాజేశ్వరీపేటలో నగర బహిష్కరణలో ఉన్న రౌడీషీటర్లు ఓ వ్యక్తిని హత్య చేయడంతో, బహిష్కరణలో ఉన్న రౌడీషీటర్లపై పోలీసులు నిఘా ఉంచారు. రౌడీషీటర్ కోటి శాంతీనగర్‌లో తిరుగుతున్నట్లు సమాచారం అందింది. గంజాయితో సంచరిస్తున్న కోటిని పోలీసులు అరెస్టు చేశారు.

ఇళ్లల్లో చోరీలకు పాల్పడే పాత నేరస్థుడి అరెస్టు



నిందితుడు సాంబశివరావు

గుణదల: రాత్రి వేళల్లో ఇంటి తాళాలు పగులకొట్టి చోరీలు చేస్తున్న నిందితుడిని సీసీఎస్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అతని నుంచి రూ.1.10 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పాత నేరస్థుల కదలికలపై దృష్టి సారించిన సీసీఎస్ పోలీసులకు ఎన్టీఆర్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న మధురానగర్‌కు చెందిన గొల్లపల్లి సాంబశివరావు(21) కనిపించాడు. అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా ఇంటి తాళాలు పగులకొట్టి చోరీలు చేస్తున్నట్లు వెల్లడైంది. జూలై 24వ తేదీన పటమట భాగయ్య బజార్, అచ్చమ్మ బజార్‌లోని ఇళ్లల్లో నిందితుడు దొంగతనాలు చేశాడు. అతని నుంచి 32 గ్రాముల బంగారు గొలుసు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక చేతి గడియారం మొత్తం సుమారు రూ.1.10 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పాత నేరస్థుడేనని పోలీసులు తెలిపారు. వెల్డింగ్ పనిచేస్తూ జీవనం సాగించేవాడని, వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో చోరీలు చేసి జల్సాలకు అలవాటు పడినట్లు తెలిపారు.

స్వీట్ షాపులో చోరీ చేసిన బాలుడి అరెస్టు

ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న బాలుడిని సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారించగా గుంటుపల్లి రైల్వే రోడ్డులోని ఓ స్వీట్ షాపులో నగదు చోరీ చేసి పరారైనట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. నిందితుడి నుంచి రూ.500 స్వాధీనం చేసుకుని బాలుర సంరక్షణ కేంద్రానికి తరలించారు.

నేటి నుంచి టీడీపీ గ్రామ సభలు

మైలవరం: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో టీడీపీ సభలు నిర్వహించాలని పార్టీ మండలాధ్యక్షుడు తాతా పోతురాజు సూచించారు. ఆగస్టు 1న చంద్రగూడెం, 2న మొర్సుమిల్లి, 3న పుల్లూరు, 4న మైలవరం, 5న వెల్వడం, 6న గణపవరం, పొందుగల, 7న చంద్రాల, 8న కీర్తిరాయనగూడెం, 9న తోలుకోడు గ్రామాల్లో సభలు జరపాలని గ్రామ పార్టీ అధ్యక్షులకు సూచించారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర:
గౌతమ్‌నంద

శాంతినగర్‌లో మద్యం షాపులు వద్దు

● ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు వినతి

ఇబ్రహీంపట్నం: కొండపల్లి శాంతినగర్‌లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు గౌరా శ్రీనివాసరావు సోమవారం తహసీల్దార్ ఇంతియాజ్‌పాషాకు వినతి పత్రం అందజేశారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కొండపల్లి ప్రాంతంలో శాంతినగర్ ప్రశాంతమైన వాతావారణం కలిగి ఉందని, ఇలాంటి ప్రాంతంలో మద్యం దుకాణాలు, బారు ఏర్పాటు చేయటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. గతంలో గ్రామస్థులు అందరూ కలిసి ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేసినప్పుడు అనుమతులు ఇవ్వమని హామీ ఇచ్చారన్నారు. కానీ ప్రస్తుతం మద్యం షాపుల ఏర్పాటుకు వ్యాపారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శివాజీ కూడా అనుమతులు ఇవ్వలేదని చెప్పినప్పటికీ మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. వీటిని వెంటనే ఆపకపోతే ధర్నా చేస్తామని పేర్కొన్నారు.

క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు..



విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న లోకాయుక్త విశ్రాంత చీఫ్ జస్టిస్ రామానుజం

రెడ్డిగూడెం: విద్యార్థులు క్రమశిక్షణతో పాటు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని విశ్రాంతి లోకాయుక్త చీఫ్ జస్టిస్ రామినేని రామానుజం పేర్కొన్నారు. మండలంలోని రంగాపురం గురుకుల పాఠశాలలో శ్రీమతి రామినేని మణి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ప్రథమస్థానం పొందిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. మండలంలోని 6 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమస్థానం పొందిన 8 మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున రూ.1.20 లక్షల నగదు, ప్రశంసా పత్రాలను రామానుజం అందజేశారు. అనంతరం రామానుజం మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు కూడా ప్రభుత్వం నాణ్యమైన విద్య అందిస్తుందనన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు విజయబాబు, ఎంపీడీవో రామకృష్ణనాయక్, తహసీల్దార్ శివకుమార్, ప్రధానోపాధ్యాయులు, టీడీపీ నాయకులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్వే



సర్వే చేస్తున్న సీఆర్పీ రమేష్

రెడ్డిగూడెం: మండల కేంద్రమైన రెడ్డిగూడెం పంచాయతీ పరిధిలో బడి బయట విద్యార్థుల వివరాల కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్వే చేసినట్లు క్లష్టర్ రిసోర్స్‌పర్సన్ రమేష్ తెలిపారు. గతంలో స్మార్ట్ పల్స్ సర్వే రెవెన్యూ శాఖ నిర్వహించిందని, పాఠశాల రికార్డుల్లో ఉన్న విద్యార్థులకు, సర్వేలో విద్యార్థుల సంఖ్యకు పొంతన లేకపోవడంతె అధికారుల ఆదేశం మేరకు సర్వే చేస్తున్నామన్నారు. సర్వేలో చనిపోయిన విద్యార్థులను కూడా నమోదు చేశారని తెలిపారు. ప్రస్తుత సర్వేలో తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో ఉన్న వారి వివరాలు కూడా సేకరించి అధికారులకు తెలియజేస్తామని రమేష్ తెలిపారు.

ఎమ్మార్ వ్యాక్సిన్‌పై అవగాహన ఉండాలి

● నేటి నుంచి అన్ని గ్రామాల్లో టీకాలు
● 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు..
● పొంగు, తట్టు వంటి వ్యాధుల నుంచి రక్షణ



జి.కొండూరులో మానవహారంగా వివేకానంద విద్యార్థులు

గొల్లపూడి: ఎమ్మార్ వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హెల్త్ సూపర్ వైజర్ అప్పారావు పేర్కొన్నారు. గొల్లపూడిలో సోమవారం పాఠశాల విద్యార్థులతో ఎమ్మార్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుంచి రూబెల్లా నివారణకు ఎమ్మార్ వ్యాక్సిన్‌ను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, సబ్ సెంటర్లు, పాఠశాలల్లో వ్యాక్సిన్ వేసేందుకు ఏర్పాట్లు చేశారని తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు వ్యాక్సిన్‌ను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమన్నారాయణ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

జి.కొండూరులో ర్యాలీ

జి.కొండూరు: పిల్లల్ని పొంగు, తట్టు నుంచి రక్షించే ఎమ్మార్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించేందుకు జి.కొండూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన జి.కొండూరు, కవులూరు గ్రామాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. జి.కొండూరులో వివేకానంద విద్యార్థులు, కవులూరులో సాధన పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.పద్మావతి, ఎంపీడీవో బి.ఎం.లక్ష్మీకుమారి, తహసీల్దార్ కె.సుధారాణి, సర్పంచ్ చిన్ని వెంకటేశ్వరరావు, వైద్య,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



గొల్లపూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



రెడ్డిగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది, అధికారులు

న్యూమోనియా, మెదడువాపు నుంచి రక్షణ

రెడ్డిగూడెం: స్థానిక మండల ఆరోగ్య కేంద్రంలో సోమవారం మీజిల్స్-రూబెల్లా(ఎమ్మార్) టీకాపై ఆశావర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారిణి ప్రసన్నరాణి మాట్లాడుతూ ప్రాణాంతకమైన రూబెల్లా వల్ల న్యూమోనియా, మెదడువాపు, కంటిలో పొలు, వినికిడి లోపం వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అర్హత గల పిల్లలకు టీకాలు వేయాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.శివకుమార్, ఎంపీడీవో రామకృష్ణనాయక్, ఇవోపీఆర్‌డీ బాల వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య ఒప్పంద కార్మికులకు రూ.800 జీతం పెంపు

గొల్లపూడి: గొల్లపూడి గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య ఒప్పంద కార్మికుల సమస్య సోమవారం పరిష్కారమైంది. పంచాయతీ పరిధిలో పని చేస్తున్న సిబ్బంది తమకు రావాల్సిన బకాయిలు చెల్లించడంతో పాటు జీతాలు పెంచాలని కొద్ది రోజులుగా పాలకవర్గానికి విన్నవించుకుంటున్నారు. అయితే పాలకవర్గం పది రోజుల సమయం కోరింది. సోమవారంతో పది రోజులు సమయం పూర్తికావడంతో సిబ్బంది విధులకు వెళ్లకుండా తమ సమస్య పరిష్కారించాలని డిమాండ్ చేయడంతో పాలకవర్గం, ప్రజాప్రతినిధులు కలిసి ఒక్కొక్క కార్మికునికి రూ.800 జీతం పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. మూడు నెలలుగా బకాయి ఉన్న జీతాలను కూడా మొత్తం ఒక్కసారిగా చెల్లించేందుకు అంగీకరించారు. సమస్య పరిష్కారం కావడంతో పారిశుధ్య సిబ్బంది పంచాయతీ పాలకవర్గానికి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పుస్తకాల పంపిణీ

మైలవరం: మండలంలోని గణపవరం సీఎస్ఐ పాఠశాల విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. గణపవరం విశ్వజ్యోతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు ఎస్.లల్లిమ్మ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని కె.సుకన్య, సర్పంచ్ దొప్పల సుధారాణి విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కుమార్, జమున, బాలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

దాతల వితరణను సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు టై, బెల్టులు, ప్లేట్లు అందజేస్తున్న కృష్ణారెడ్డి

రెడ్డిగూడెం: విద్యార్థులు దాతలు ఇచ్చిన వితరణను సద్వినియోగం చేసుకోవాలని రాఘవాపురం పాలకేంద్రం అధ్యక్షుడు అలవాల వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాఘవాపురం పాల కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని రాఘవాపురం జీజీ ఆదర్శ పాఠశాలలోని 101 మంది విద్యార్థులకు వెంకటకృష్ణారెడ్డి టై, బెల్టు, భోజనంప్లేట్లు, టూత్‌పేస్టులను ఉచితంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా పాలకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్టులు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎండీ బేగం, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బీ వీఆర్‌కె ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మైలవరం
5
విజయవాడ, మంగళవారం 1 ఆగస్టు, 2017
మైలవరం । జి.కొండూరు । రెడ్డిగూడెం । ఇబ్రహీంపట్నం । విజయవాడ రూరల్

లంక భూములకు రాజధాని తరహా ప్యాకేజీ ఇవ్వాలి

ఇబ్రహీంపట్నం: కృష్ణా నదీ తీరం వెంబడి ఉన్న లంక భూములను ప్రభుత్వ అవసరాల నిమిత్తం తీసుకుంటే రాజధాని తరహా ప్యాకేజీ అమలు చేయాలని డీసీసీ కార్యదర్శి సీహెచ్.దాసు తహసీల్దార్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. 80 ఏళ్లగా ఎస్సీ, బీసీలకు చెందిన ప్రజలకు లంక భూములే జీవనాధారంగా ఉన్నాయన్నారు. లంక భూములు తీసుకుంటే ఎస్సీ, బీసీ వర్గాల యువతకు నిరుద్యోగ భృతి కూడా అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కొల్లిమర్ల నరసింహస్వామి పాల్గొన్నారు.

మందకొడిగా వరి నాట్లు

- జి.కొండూరుకు పూర్తి స్థాయిలో అందని సాగునీరు
- చెరువుల్లోకి చేరని వైనం
- వర్షాలు కురిసినా ఫలితం లేదు


వెలగలేరులో నాట్లు వేస్తున్న కూలీలు

జి.కొండూరు: మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరి నాట్లు మందకొడిగా సాగుతున్నాయి. ఇప్పటికే హెచ్.ముత్యాలంపాడు గ్రామంలో చాలా వరకు వరి నాట్లు వేశారు. ప్రస్తుతం వెలగలేరు, కందులపాడు, చెవుటూరు, కవులూరు తదితర గ్రామాల్లో రైతులు బోర్ల కింద, కొన్ని చోట్ల చెరువుల కింద వరి నాట్లు వేస్తున్నారు. జూన్, జూలై మాసాల్లో కురిసిన వర్షాలకు రైతులు వరినాట్లు ప్రారంభించారు. వెల్లటూరు బందు చెరువు, కందులపాడు వీరయ్య చెరువు, కవులూరులోని రెండు చెరువులు, వెలగలేరు బలేరావు చెరువు, జి.కొండూరు, ఆత్కూరు, వినపాక చెరువులకు గోదావరి జలాలు వచ్చాయి. దీంతో ఆయా గ్రామాల్లో చెదురుమదురుగా నాట్లు వేస్తున్నారు. మరి కొద్ది రోజుల్లో ఆయా గ్రామాల్లో వరి నాట్లు ఊపందుకునే అవకాశాలు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లోని చెరువులకు సాగునీరు ఇప్పటికీ చేరకపోవడంతో బోర్ల కింద మాత్రమే నాట్లు పడే అవకాశం ఉంది. సీజన్ ప్రారంభంలోనే వర్షాలు కురిసినా, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు వచ్చినప్పటికీ, ఆశించిన స్థాయిలో సాగునీరు అందకపోవడంతో నాట్లు నింపాదిగా సాగుతున్నాయి.

సూక్ష్మ పోషకాలు ఉచితంగా ఇవ్వడం అభినందనీయం



సూక్ష్మ పోషకాలైన జింకు, బోరాన్ లాంటివి ప్రభుత్వం ఉచితంగా అందించడం అభినందనీయం. రైతులకు మేలు చేస్తుంది. చాలా మంది రైతులకు ఉచితంగా అందిస్తున్నారన్న విషయం తెలియదు. ఇప్పటికే కొందరు రైతులు జింకు ఉచితంగా పొంది మెట్ట, మాగాణి భూముల్లో చల్లుకున్నారు.

- చట్టు శ్రీనివాసరావు, వెలగలేరు రైతు

కమిటీలతో పార్టీలకు చేటు జరగకూడదు


జ్యేష్ఠ రమేష్‌బాబు

జి.కొండూరు: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు, విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకునే కమిటీల తీరుతో పార్టీలకు చేటు వాటిల్లితే ఆయా పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన కుంటముక్కల్లో విలేకర్లతో మాట్లాడుతూ 2004 ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి 200 పైగా సీట్లు వచ్చిన తర్వాత ఆయన ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ, ఆదర్శ రైతుల వల్ల 2009లో సీట్ల సంఖ్య 160కి పడిపోయిందన్నారు. ప్రస్తుతం జన్మభూమి కమిటీ వల్ల కొన్ని చోట్ల మంచి పనులు జరుగుతున్నా, చాలా చోట్ల తప్పులే జరుగుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు బాధ్యత అధికారులపైనే ఉండాలన్నారు. ఒక వేళ లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు దొర్లితే కమిటీ సభ్యులు ఆ విషయాలను పాలకుల దృష్టికి తీసుకెళ్లాలే తప్ప పెత్తనం చేయకూడదన్నారు. ఇప్పటికైనా పాలకులు పూర్తిగా కమిటీలపై ఆధార పడకుండా పూర్తిగా పారదర్శకంగా పథకాలు అమలయ్యేలా చూస్తే పార్టీకి మేలు జరుగుతుందన్నారు.

వైసీపీవి అసత్య ప్రచారాలు

- టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు

జి.కొండూరు: ఉద్యోగ వర్గాల్లో అభద్రతా భావాన్ని కలిగించేందుకు వైసీపీ అసత్య ప్రచారాలు, అభూత కల్పనలకు పాల్పడుతుందని టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ వైసీపీ తీరు వినాశకారే విపరీత బుద్ధి అన్న చందంగా తయారైందని దుయ్యబట్టారు. అబద్ధపు రాతలతో ఉద్యోగ వర్గాలను ఆందోళనకు గురిచేయడం విడ్డూరంగా ఉందన్నారు. నవ్యాంధ్ర నిర్మాణంలో తోడుగా నిలుస్తున్న ఉద్యోగ వర్గాలకు, వారి న్యాయమైన కోర్కెలన్నింటినీ నెరవేరుస్తున్న చంద్రబాబుపై ఆయా వర్గాలన్నీ పూర్తి విశ్వాసంతో ఉన్నాయన్నారు. వయో పరిమితిని 50 ఏళ్లకు కుదిస్తున్నారని, స్వచ్ఛంద పదవీ విరమణ కోరుతున్నారని చేప్పే వినే స్థితిలో ఉద్యోగులు లేరన్నారు. నిరాధార వార్తల్ని సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి యనమల ఖండించడంతో ఉద్యోగ వర్గాల్లో పూర్తి విశ్వాసం నెలకొందన్నారు.

అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు



ఉపాధ్యాయులకు ఘన సన్మానం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. రేషనలైజేషన్, సాధారణ బదిలీల్లో భాగంగా గుంటుపల్లి జడ్పీ పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లారు. వీరందరికి సోమవారం ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కె.రఘునాథప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో కేకేవీ శర్మ, బి.విష్ణువర్ధనరావు, ప్రభాకర్‌బాబు, ఎ.వెంకయ్య, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 టన్నుల జింక్ సల్ఫేట్ సిద్ధం

జి.కొండూరు: 12 టన్నుల జింక్ సల్ఫేట్ పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు ఏవో రాంకుమార్ సోమవారం తెలిపారు. మండల పరిధిలోని కవులూరు పీఏసీఎస్‌లో 7 టన్నులు, చెవుటూరులో 5 టన్నుల జింక్ సల్ఫేట్‌ను మంగళవారం నుంచి రైతులకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు విధిగా ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాల జిరాక్స్ తీసుకుని రావాలని సూచించారు. ఇప్పటికే వెలగలేరు పీఏసీఎస్ ద్వారా 10 టన్నుల జింక్ సల్ఫేట్‌ను రైతులకు ఉచితంగా అందించామని తెలిపారు.

మీ ఇంటికి-మీ భూమి షెడ్యూల్

మైలవరం: రైతు సేవలో రెవిన్యూ శాఖలో భాగంగా మీ ఇంటికి-మీ భూమి షెడ్యూల్‌ను తహసీల్దార్ శివయ్య సోమవారం విడుదల చేశారు. ఆగస్టు 1న ఉదయం 9 గంటలకు కీర్తిరాయనగూడెం, 2న కనిమెర్ల, వెదురుబీడెం, 3న తోలుకోడు, 4న గణపవరం, 5న టి.గన్నవరం, 8న చంద్రాల, 9న పొందుగల, 10న వెల్వడం, 11న మైలవరం, 16న జంగాలపల్లి, సబ్జపాడు, 17న పుల్లూరు, 18న దాసుళ్లపాలెం, 19న చంద్రగూడెం, 22న మొర్సుమిల్లి, ములకపెంట గ్రామాల్లో సభలు జరుగుతాయని తెలిపారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ రామచంద్రరావు

జి.కొండూరు: తోటి విద్యార్థులతో స్నేహంగా ఉండాలే తప్ప ర్యాగింగ్‌కు పాల్పడకూడదని మైలవరం సీఐ రామచంద్రరావు విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని చెవుటూరు శ్రీవాణి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సరదాగా ఉండాలి కానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టి సరదా పడకూడదన్నారు. తోటి వారితో సహోదర ప్రేమను కలిగి ఉండాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై డి.రాజేష్, కళాశాల డైరెక్టర్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆహారజ్యోతిపై అవగాహన నేడు

మైలవరం: ప్రభుత్వం చేపట్టిన ఆహారజ్యోతిపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సీడీపీవో లలితకుమారి తెలిపారు. మంగళ, బుధవారాల్లో జరిగే అవగాహన కార్యక్రమాల్లో ఎంపీడీవో హరిహరనాథ్, తహసీల్దార్ కెవి శివయ్య, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు రాము, సర్పంచ్ కృష్ణవేణి, మండల సమాఖ్య సభ్యులు, డ్వాక్రా సంఘ సభ్యులు, ఏఎన్ఎంలు, మహిళా టీచర్లు హాజరవుతారన్నారు. సదస్సులో ఎక్కువ కాలరీలు ఉన్న పౌష్టికాహారాన్ని తయారు చేసే పద్ధతులను వివరిస్తారని తెలిపారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేత


దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేస్తున్న వీఎంసీ మాజీ చైర్మన్ జాలిపర్తి గోపాలకృష్ణ

గొల్లపూడి: దివ్యాంగులు ఇంటికే పరిమితం కాకుండా బయటకు వచ్చేందుకు వీలుగా వారికి ట్రై సైకిళ్లు అందించినట్లు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ జాలిపర్తి గోపాలకృష్ణ పేర్కొన్నారు. స్థానిక మంత్రి ఉమా కార్యాలయం వద్ద సోమవారం వికలాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న దివ్యాంగులకు మంత్రి ఉమా సైకిళ్లను పంపించారని తెలిపారు. ప్రస్తుతం ముగ్గురు దివ్యాంగులకు సైకిళ్లు ఇచ్చామని, హ్యాపీ సండే నాడు పది మంది దివ్యాంగులకు సైకిళ్లు అందించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, దుర్గగుడి పాలక మండలి సభ్యులు గూడపాటి పద్మశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు బొర్రా తిరుపతిరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు నర్రా వాసు, టీడీపీ నేతలు వేమూరి సుధీర్, సాధనాల ప్రసాద్, బాషా, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిన్న పంటపొలం.. నేడు ప్రఖ్యాత విద్యాకేంద్రం!

అమరావతిలో తరగతులు ప్రారంభించిన 'విట్'

(ఆంధ్రజ్యోతి, అమరావతి)
అవి నిన్నమొన్నటి వరకూ పంటభూములు.. మరి నేడో!? విజ్ఞానకాంతులు వెదజల్లే ప్రఖ్యాత విశ్వవిద్యాలయానికి నెలవులు! ప్రజా రాజధానిగా రూపొందుతున్న అమరావతిలోని ఐనవోలు వద్ద నిర్మాణంలో ఉన్న విట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో కొద్ది రోజుల క్రితమే తరగతులు ప్రారంభమై, నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిలో విద్యాబోధన మొదలుపెట్టిన తొట్టతొలి ప్రైవేట్ విశ్వవిద్యాలయంగా నిలిచింది. తమిళనాడులోని వెల్లూరు ప్రధాన కేంద్రంగా, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తన క్యాంపస్‌లను కలిగి ఉన్న ఈ విఖ్యాత యూనివర్సిటీ తరగతుల ప్రారంభంతో అమరావతిలో విద్యాపరిమళాలు గుబాళించడం మొదలైంది!
అమరావతిని ప్రపంచంలోనే పేరొందిన విద్యాకేంద్రంగా మలచాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేసే క్రమంలో భాగంగా అందులో దేశ, విదేశాలకు చెందిన పలు సుప్రసిద్ధ యూనివర్సిటీలు, విద్యాసంస్థలు తమ క్యాంపస్‌లను నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నాయి. అయితే మిగిలిన అన్ని ప్రైవేట్ విశ్వవిద్యాలయాల కంటే ముందుగా విట్, ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీలు తమ క్యాంపస్‌లను చకచకా నిర్మింపజేస్తూ, ఈ విద్యాసంవత్సరం నుంచే వాటిల్లో తరగతుల ప్రారంభానికి చర్యలు తీసుకున్నాయి. ఇప్పటికే లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరుపుకున్న ఎస్.ఆర్.ఎం.లో తరగతులు ఆగస్టులో మొదలవబోతుండగా, విట్ తరగతులు మాత్రం గత వారంలో ప్రారంభమయ్యాయి. విట్ క్యాంపస్ ప్రారంభోత్సవాన్ని ఈ ఏడాది సెప్టెంబరులో నిర్వహించనున్నట్లు ఆ యూనివర్సిటీ వర్గాల ద్వారా తెలిసింది.

ఇంజినీరింగ్‌లో 670 మంది.. పీహెచ్‌డీలో 30 మంది..!

రాజధానిలోని వెలగపూడి తాత్కాలిక సచివాలయ సముదాయానికి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఐనవోలు శివార్లలో నిర్మాణం జరుపుకుంటున్న విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో తరగతుల ప్రారంభంతో ఆ ప్రాంతం విద్యార్థినీ విద్యార్థులతో కళకళలాడుతోంది. రెండేళ్ల క్రితం వరకూ పంటలతో కనిపించిన భూముల్లో అతి స్వల్పకాలంలోనే రూపుదిద్దుకుంటున్న ఈ విద్యాలయం పలువురి దృష్టిని విశేషంగా ఆకర్షిస్తోంది.




విట్ యూనివర్సిటీ అమరావతి క్యాంపస్‌లో జరుగుతున్న తరగతులు (ఫైల్ ఫొటోలు)

విట్ అమరావతి క్యాంపస్‌లో తొలి విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్‌లో 670 మంది ప్రవేశాలు పొందగా, పీహెచ్‌డీలో 30 మంది చేరారు. బీటెక్‌లో సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, డేటా అనలిటిక్స్ స్పెషలైజేషన్‌తో సీఎస్ఈ, నెట్‌వర్క్ సెక్యూరిటీ స్పెషలైజేషన్‌తో సీఎస్ఈ, 5 సంవత్సరాల ఇంటెగ్రేటెడ్ ఎంటెక్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్‌తోపాటు ఇంజినీరింగ్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో పీహెచ్‌డీ కోర్సులను ప్రస్తుతం ప్రారంభించారు. తమ క్యాంపస్‌లో చదువుతున్న డే స్కాలర్లతోపాటు గుంటూరులోని వసతిగృహాల్లో ఉండే విద్యార్థుల సౌకర్యార్థం విజయవాడ, గుంటూరుల నుంచి 16 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు విట్ ఏపీ రిజిస్ట్రార్ డాక్టర్ సీఎల్వీ శివకుమార్ తెలిపారు. అత్యాధునిక తరగతి గదులతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలున్న విద్యను సముపార్జించేందుకు విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులనూ తమ క్యాంపస్‌లో కల్పిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి చేతులమీదుగా సెప్టెంబరులో క్యాంపస్‌ను ప్రారంభింపజేసేందుకు విట్ ఏపీ ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ ఆధ్వర్యంలో సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

నవ్యాంధ్ర అభ్యున్నతికి 'నాటా'

- అమరావతిలో పరిశ్రమల స్థాపనకు ఆస్ట్రేలియాలోని ప్రవాసాంధ్రులు సుముఖం
- ఏపీ ఎన్ఆర్‌టీతో చర్చలు
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో త్వరలో భేటీ
- వెల్లడించిన నాటా ఆస్ట్రేలియా అధ్యక్షుడు డాక్టర్ తిపిర్నేని ప్రసాద్



నవ్యాంధ్ర తెలుగు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో ప్రొఫెషనల్ ఫైనాన్షియల్ ప్లానర్ ఇమ్రాన్ అమ్జాద్

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : ఆస్ట్రేలియాలో నివసిస్తున్న తెలుగు విద్యార్థులు, వృత్తి నిపుణుల సమస్యల పరిష్కారానికి నవ్యాంధ్ర తెలుగు అసోసియేషన్(నాటా) గత రెండేళ్లుగా పని చేస్తోంది. ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రా కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ అక్కడి తెలుగు వారికి ఇండియన్ హై కమిషన్(ఇండియన్ ఎంబసీ)కి వారధిగా ఉంటోంది. కాన్‌బెర్రాలో మే, 2015లో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం ఆస్ట్రేలియాలోని ప్రముఖ నగరాలైన మెల్‌బోర్న్, పెర్త్, అడిలైడ్, డార్విన్, హోబర్ట్‌లలో గత ఏడాది తన అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంది. ఆస్ట్రేలియాలో సుమారు ఐదు లక్షలమంది భారతీయ సంతతికి చెందిన వారు ఉంటే వారిలో 1.5 లక్షల మంది ఒక్క నవ్యాంధ్ర నుంచే ఉన్నారని సంస్థ అధ్యక్షుడు తిపిర్నేని ప్రసాద్ ఆంధ్రజ్యోతితో ఫోన్‌లో మాట్లాడుతూ తెలిపారు. గత మూడేళ్లుగా ఉగాది సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏపీ ఎన్ఆర్‌టీ అధ్యక్షుడు వేమూరి రవి కుమార్ ఆధ్వర్యంలో నవ్యాంధ్రలో పారిశ్రామికాభివృద్ధికి ఆస్ట్రేలియాలో స్థిరపడిన ప్రవాసాంధ్రులతో ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. అమరావతిలో పరిశ్రమల స్థాపనకు త్వరలో సీఎం చంద్రబాబునాయుడు సమక్షంలో ఎంవోయులు కుదుర్చుకుని పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. ఫేస్‌బుక్, వాట్సాప్‌ల ద్వారా తమను సంప్రదించిన తెలుగు వారి బాగోగులకు తమ సంస్థ బాధ్యత వహిస్తోందని తెలిపారు.

ఆస్ట్రేలియాలోని తెలుగువారికి ఆర్థిక సలహాలు

ఈ క్రమంలోనే నవ్యాంధ్ర తెలుగు అసోసియేషన్ జాతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రా నగరంలోని గుంగాలిన్ లైబ్రరీ కాన్ఫెరెన్స్ హాల్‌లో ప్రొఫెషనల్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ నిపుణులతో సోమవారం ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సంస్థ ఫ్రీడమ్ ఫైనాన్స్‌కు చెందిన ప్రొఫెషనల్ ఫైనాన్షియల్ ప్లానర్ ఇమ్రాన్ అమ్జాద్ మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో కాస్ట్‌ఆఫ్ లివింగ్ పెరిగిన వైనాన్ని గణాంకాలతో కళ్లకు కట్టారు. భవిష్యత్తు అవసరాలకు డబ్బును పొదుపు చేసుకునే మార్గాలను విశదీకరించారు. నాటా సభ్యులకు రాయితీపై తన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎ.ఎన్.డ్ మార్టిగేజ్ లెండర్ సంస్థకు చెందిన సైరా ఫరాజ్ మాట్లాడుతూ మార్టిగేజ్ రుణాలపై రాయితీ పథకాలపై నాటా సభ్యులకు అవగాహన కల్పించారు. రెడ్‌బ్రిక్ ప్రొపర్టీ గ్రూప్‌కు చెందిన నిపుణులు నళిన్ రత్నాయకే, అనిష్ సెబాస్టియన్‌లు మట్లాడుతూ ఆస్ట్రేలియాలో ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లపై అవగాహన కల్పించారు. నాటా సభ్యులకు రాయితీలతో కూడిన సేవలు అందిచండానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నాటా అధ్యక్షుడు తిపిర్నేని ప్రసాద్ అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆస్ట్రేలియాలో తెలుగు వారినందరినీ ఒకతాటి మీదకు తీసుకువచ్చామని, వారి ఆర్థిక, సామాజిక భద్రతకు తాము పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాటా ఉపాధ్యక్షురాలు శిరీష.పి, నాటా కార్యదర్శి కొమ్మన కళ్యాణ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు అనిల్‌కుమార్ కొర్నెపాటి తదితరులు పాల్గొన్నారు.

నాటా లోగో

లాం నుంచే పాలన

- అగ్రి వర్సిటీ.. గుంటూరు నుంచి లాంకు తరలింపు



ఆంధ్రజ్యోతి, అమరావతి: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిపాలన విభాగం లాంలో కొలువు తీరుతోంది. ప్రస్తుతం గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని పరిపాలన విభాగాన్ని లాంఫాంలో కొత్తగా నిర్మించిన ఫ్యాకల్టీ భవనంలోకి తరలిస్తున్నారు. గురువారం నుంచి లాంలోనే పాలన అందించాలని వర్సిటీ అధికారులు నిర్ణయించారు. తొలి విడతగా వీసీ, రిజిస్ట్రార్‌తో పాటు పది మంది ముఖ్య అధికారులు లాంలోని ఫ్యాకల్టీ భవనంలోకి తరలివెళ్లనున్నారు. ఇందుకోసం లాంలోని ఫ్యాకల్టీ భవనంలో ఏర్పాట్లు చేస్తున్నారు. వీసీ, రిజిస్ట్రార్ ఛాంబర్లు, కాన్ఫరెన్స్ హాలులో ఫర్నిచర్ సిద్ధం చేశారు. వీసీ, రిజిస్ట్రార్‌తో పాటు డీన్ ఆఫ్ అగ్రికల్చర్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెక్షన్, కంప్ట్రోలర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్, పాలిటెక్నిక్ కోఆర్డినేటర్, డీన్ కమ్యూనిటీ సైన్స్, డైరెక్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ ఆయా విభాగాలు తొలివిడత లాంకు తరలిస్తున్నారు. తర్వాత ఇతర విభాగాలను తరలించనున్నట్లు చెప్తున్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వర్సిటీ ప్రధాన కార్యాలయం, పరిపాలన విభాగాలను 2015 ఫిబ్రవరిలో గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని విజయదుర్గా అపార్ట్‌మెంట్‌కు తరలించారు. ఏపీలో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు రాజధాని సమీపంలోని లాంఫాంలో దాదాపు 900 ఎకరాలు సిద్ధం చేశారు. లాంలో వర్సిటీ నిర్మాణానికి 2015 నవంబరులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్‌సింగ్ శంకుస్థాపన చేశారు. జాతీయ ప్రయోజనాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించతలపెట్టిన ఈ విశ్వవిద్యాలయ మాస్టర్ ప్లాన్ రాకలో జాప్యం వల్ల పనులు చేపట్టలేదు. ముందుగా 2016లో ఫ్యాకల్టీ భవనాన్ని నిర్మించారు. ఇప్పుడు ఇందులోనే వర్సిటీ పరిపాలన యంత్రాంగం కొలువు తీరుతోంది.

పెచ్చుమీరుతున్న ఆర్‌ఎస్‌ఎస్ దాడులు

- బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కాళ్లపై పడిన అధికార, ప్రతిపక్షాలు
- గుజరాత్ కేంద్రంగా దేశంలో రెచ్చిపోతున్న మాఫియాలు
- జిల్లాకు చేరుకున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్ మార్చ్
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ నారాయణ



లాంగ్ మార్చ్ సందర్భంగా గుంటూరు నగరంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ కార్యకర్తల ర్యాలీ



మాట్లాడుతున్న సీపీఐ నారాయణ



చిలకలూరిపేటలో ప్రసంగిస్తున్న అపరంజిత్

గుంటూరు (సంగడిగుంట): తెలుగు రాష్ట్రాల్లో అధికార, ప్రతిపక్షాలు సిగ్గువిడిచి కాషాయీకరణ కాళ్లపై పడ్డాయని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. కేరళ వంటి చిన్న రాష్ట్రంలో జరిగిన ఒక్క సంఘటనకే కేంద్ర హోం మంత్రి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారని, దేశంలో భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ నాయకులు రోజు చేసే దాడులకు కేంద్రం ఎందుకు స్పందించడం లేదన్నారు. జూలై 15వ తేదీ కన్యాకుమారి నుంచి ప్రారంభమైన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్‌మార్చ్ సోమవారం జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా గుంటూరు మహిమా గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన సభలో నారాయణ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గుజరాత్ కేంద్రంగా ఆర్థిక దోపిడీ జరుగుతోందన్నారు. డ్రగ్స్ మాఫియాలు దేశంపై దాడి చేస్తున్నాయన్నారు. రాజ్యాంగబద్ధమైన రెండు అత్యున్నత పదవులు ఆర్ఎస్ఎస్ నాయకులు చేపట్టటంతో లౌకికవ్యవస్థకే ప్రమాదం ఏర్పడిందన్నారు. గుజరాత్‌కు చెందిన మాంసం ఎగుమతిదారులు డబ్బులిస్తే అడ్డంకులు చెప్పడం లేదని, ఇవ్వనివారిపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు.

పవన్ సీఎంను కలిస్తే అభ్యంతరం ఏముంది..

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కలవడం తమకు అభ్యంతరం లేదన్నారు. కేవలం ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రిని ఎవరైనా కలవవచ్చుని, తాము కూడా చాలాసార్లు కలిశామన్నారు. వెంకయ్యనాయుడికి శేషజీవితం ప్రశాంతంగా గడుపుకొనేందుకు ఉపరాష్ట్రపతి పదవిని ఇచ్చారన్నారు. కేటీఆర్, లోకేష్‌లు కొత్త బిచ్చగాళ్ల మాదిరిగా వ్యవహరిస్తున్నారన్నారు.

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కావాలి ..

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కావాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి విశ్వజిత్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు కుదించుపోతుండగా ప్రైవేటు రంగంలో అవకాశాలు రాక ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు నిరాశలో మునిగిపోతున్నారన్నారు. ర్యాలీ గుంటూరు చేరిన సందర్భంగా స్థానిక సీపీఐ నేతలు జంగాల అజయ్‌కుమార్, కోటా మాల్యాద్రి, ప్రజానాట్య మండలి సభ్యులు స్వాగతం పలికి చుట్టుగుంట సెంటర్ నుంచి మహిమా గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేఎన్‌యూ విద్యార్థి నాయకురాలు అఫాయిసా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యను ప్రాథమిక హక్కుగా చట్టబద్ధం చేయాలి : అపరంజిత్ రాజా

చిలకలూరిపేట అర్బన్ : ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తూ విద్యను ప్రాథమిక హక్కుగా ప్రభుత్వం చట్టబద్ధం చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకురాలు అపరంజిత్‌రాజా డిమాండ్ చేశారు. లాంగ్‌మార్చ్ చిలకలూరిపేటకు చేరిన సందర్భంగా మాట్లాడుతూ స్వదేశీ విద్యాలయాలను బలోపేతం చేయడంతోపాటు పరిశోధన రంగానికి నిధులు కేటాయించాలన్నారు. ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి తిరుమలైరామన్, ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు వలిఉల్లాఖాద్రి ప్రసంగించారు. లాంగ్‌మార్చ్‌కు వచ్చిన జాతీయ నాయకులను చిలకలూరిపేట ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి షేక్ సుభాని సత్కరించారు. రాష్ట్ర కార్యదర్శి లెనిన్, అఫ్సర్, సీపీఐ నాయకులు సీఆర్ మోహన్, వెంకటేశ్వరరావు, రామారావు, రామసుబ్బాయమ్మ, నిర్మల పాల్గొన్నారు.

హెల్త్ యూనివర్సిటీకి అమరావతిలో స్థలం

- ఆంధ్రజ్యోతితో రిజిస్ట్రార్ అప్పలనాయుడు



ఎస్.అప్పలనాయుడు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి అమరావతిలో స్థలం చూసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు రిజిస్ట్రార్ సంబంగి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈసారి ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లకు ప్రశాంతంగా కౌన్సెలింగ్ జరిగిందన్నారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఈ ఏడాది మెడికల్ సీట్ల కౌన్సెలింగ్ ఎలా జరిగింది?

చాలా ప్రశాంతంగా జరిగింది. గత ఏడాది వరకు తెలంగాణాకు కూడా సీట్ల కేటాయింపు ఉండేది. ఇప్పుడు ఏ రాష్ట్రం వారికైనా సీట్లు కేటాయించాం. నీట్ ర్యాంక్‌ల ఆధారంగా మొత్తం సీట్ల ప్రక్రియ జరిగింది. పైగా ఆన్‌లైన్‌లోనే అన్నీ జరగడంతో ఇబ్బంది లేకుండా పోయింది.

రెండో విడత కౌన్సెలింగ్ ఎప్పుడు నిర్వహిస్తారు?

బీ, సీ కేటగిరీ సీట్లకు సోమవారమే కౌన్సెలింగ్ ముగిసింది. సీ కేటగిరీ సీట్లు చాలావరకు భర్తీ కాలేదు. యూనివర్సిటీ కేటాయించిన సీట్లన్నీ భర్తీ అయినా, తిరిగి విద్యార్థులు కళాశాలలు మారే అవకాశం ఉంది. ఈ దృష్ట్యా కొన్ని ఖాళీలు ఏర్పడతాయి. రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించడానికి కమిటీ సమావేశం కావాల్సి ఉంది. ఆగస్టు రెండో వారంలో సీట్ల భర్తీకి కౌన్సెలింగ్, సీ కేటగిరీ సీట్లకు మూడో వారంలో రెండో విడత కౌన్సెలింగ్ జరిగే అవకాశం ఉంది. తేదీలు నిర్ణయమయ్యాక ప్రకటిస్తాం..

వీసీ పోస్టుకు దేశస్థాయిలో దరఖాస్తులు ఆహ్వానించారు కదా?

వీసీ పోస్టుకు దేశ స్థాయిలో దరఖాస్తులను ఆహ్వానించాం. ఇంతకు ముందు 19 దరఖాస్తులు వచ్చాయి. తిరిగి వారు దరఖాస్తు చేయనక్కర్లేదు, వాస్తవంగా ఈ పోస్టులో పదవీ విరమణ చేసిన వారినే నియమిస్తారు. ఇప్పటివరకూ వర్సిటీ వీసీ లందరూ పదవీ విరమణ చేసిన వారే. పాలనానుభవం, అకడమిక్ బ్యాక్ గ్రౌండ్ ముఖ్యం.

హెల్త్ వర్సిటీకి అమరావతిలో స్థలం చూస్తున్నారా?

అవును. సీఎం చంద్రబాబు, మంత్రి కామినేని అమరావతిలో యూనివర్సిటీ పెట్టాలని చూస్తున్నారు. దీనికోసం ప్రతిపాదనలు పంపించాం. దీంతోపాటు యూని వర్సిటీకి అనుబంధ కళాశాల ఒకటి ఉండాలని కూడా ప్రతిపాదన ఉంది. త్వరలో కాలేజీ కూడా అనుబంధంగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా పరిశోధన, అభివృద్ధి, అకడమిక్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం ఉంది.

సి కేటగిరి ఎంబీబీఎస్ సీట్లకు ఫీజు భారం

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని ఎంబీబీఎస్, బీడీఎస్ సీ కేటగిరీ సీట్లకు ఫీజు భారం పడింది. ఈ కారణంగా ఎంబీబీఎస్‌లో సి కేటగిరీలో 222 సీట్లు మిగిలిపోయాయి. ఆదివారం రాత్రి 11 గంటలకు బి, సి కేటగిరి సీట్లకు హెల్త్ యూనివర్సిటీలో కౌన్సెలింగ్ ముగిసింది. బీ కేటగిరీలో 730 సీట్లు ఉండగా, అన్నీ భర్తీ అయ్యాయి, సి కేటగిరీలో 343 సీట్లు ఉంటే వాటిలో 121 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. సి కేటగిరీ సీట్లకు ఏడాదికి రూ.30లక్షలు ఫీజు చెల్లించాల్సి రావడంతో చాలామంది వెనుకంజ వేసినట్లుగా సమాచారం. అయితే ఆగస్టు మూడోవారంలో రెండో కౌన్సెలింగ్‌లో ఎన్ని సీట్లు భర్తీ అవుతాయన్నది వేచి చూడాల్సి ఉందని చెబుతున్నారు. బిడీఎస్‌లో బి కేటగిరిసీట్లు 136, సి కేటగిరి సీట్లు 166 మిగిలాయి.

ప్లాట్ల కొలతలు కచ్చితంగా ఉండాలి

ల్యాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవరావు

తుళ్లూరు: రైతులకు ఇచ్చిన ప్లాట్ల కొలతలు కచ్చితంగా ఉండాలని సీఆర్‌డీఏ భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు సర్వేయర్లకు సూచించారు. సోమవారం తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో సర్వేయర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతులు కోరుకున్న సైజుల ప్రకారం ప్లాట్ల కొలతలు ఉండాలని, అందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరుగుతున్న నేపథ్యంలో ఎక్కడా లోపం జరగకుండా పెగ్‌మార్కింగ్ ఉండాలన్నారు. గ్రీవెన్స్ సందర్భంగా రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను చెన్నకేశవరావు స్వీకరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నకేశవరావు

సచివాలయం ఉద్యోగుల కోసం.. నేడు, రేపు ఉచిత వైద్య శిబిరం

ఆంధ్రజ్యోతి, అమరావతి: సచివాలయ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆగస్టు 1, 2 తేదీల్లో రెండు రోజులపాటు వెలగపూడి సచివాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో (ఈనెల ఒకటి, రెండు తేదీల్లో) ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నారన్నారు. కార్డియాలజీ, గైనకాలజీ, యూరాలజీ, థైరాయిడ్ సమస్యలపై ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. విజయవాడకు చెందిన ఆంధ్రా హాస్పిటల్స్ సౌజన్యంతో నిర్వహించనున్న ఈ వైద్య శిబిరాన్ని సచివాలయంలోని మూడో బ్లాక్‌లో ఉన్న ఉద్యోగుల అసోసియేషన్ హాలులో మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.

సీఆర్‌డీఏ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

ఆంధ్రజ్యోతి, అమరావతి: విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయ కమ్యూనికేషన్స్ విభాగంలో నూతనంగా భర్తీ చేయనున్న మేనేజర్ (మీడియా రిలేషన్స్), వెబ్ డిజైనర్ పోస్టుల కోసం సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఉద్యోగాల కోసం వరుసగా 8, 9 మంది చొప్పున హాజరయ్యారు. వీరిని సీఆర్డీయే అడిషనల్ కమిషనర్ వి.రామమనోహరరావు సారథ్యంలోని ఆరుగురితో కూడిన బృందం ఇంటర్వ్యూ చేసింది. ఫలితాలు వారం, 10 రోజుల్లో వెలువడతాయని తెలుస్తోంది. ఈ 2 పోస్టులకు కలిపి మొత్తం 17 మందికి ఇంటర్వ్యూ లేఖలు పంపగా, వారందరినీ సోమవారం ఇంటర్వ్యూలు చేశారు. కాగా.. ఈ పోస్టుల్లో ఎలాగైనా నియమితులవ్వాలని భావిస్తున్న కొందరు అభ్యర్థులు వివిధ మార్గాల ద్వారా తమ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

పై ఐటీ పార్కుకు ప్రత్యేక బస్సులు

బస్‌స్టేషన్ (వన్‌టౌన్) : నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహంతో ఏపీఎస్ ఆర్టీసీ ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళగిరిలో ప్రారంభించిన 'పై' ఐటీ పార్కునకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ కృష్ణా రీజియన్ రీజనల్ మేనేజర్ వి.వి.రామారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామవరప్పాడు రింగ్ నుంచి ఏలూరు రోడ్డు మీదుగా, ఆటోనగర్, బెంజ్‌సర్కిల్ నుంచి వారధి మీదుగా 'పై' ఐటీ పార్కునకు బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలియజేశారు. పీఎన్‌బిఎస్ నుంచి ఫైర్‌స్టేషన్ వారధి మీదుగా, సిటీ బస్ టెర్మినల్ నుంచి ఎంజీరోడ్డు, బెంజ్‌సర్కిల్, వారధి, మీదుగా మంగళగిరిలోని పార్కుకు జూలై 31 నుంచి బస్సులు నడపడం ప్రారంభించినట్లు ఆర్ఎం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

15నుంచి ఆర్గానిక్ కం నర్సరీ ఎక్స్‌పో-2017

ఆంధ్రజ్యోతి, అమరావతి : రాష్ట్ర ఉద్యాన శాఖ, కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా ఈనెల 15 వ తేదీ నుంచి 18 వరకు విజయవాడ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఆర్గానిక్ కం నర్సరీ ఎక్స్‌పో- 2017ను నిర్వహించనున్నారు. ఉద్యాన తోటల పెంపకంలో సేంద్రియ పద్ధతులను ప్రోత్సహించేందుకు మొట్ట మొదటి సారిగా నిర్వహించే ఈ ఎక్స్‌పోలో అనేక రకాల పండ్లు, పూల ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. మైక్రో ఇరిగేషన్, అగ్రి ఎక్స్‌పోర్ట్ సర్వీసెస్, హార్టికల్చర్ యూనివర్సిటీ, షెడ్ నెట్ నర్సరీస్, గ్రీన్ హౌసెస్, గార్డెన్ అసోసియేట్స్, 'టి'ష్యూకల్చర్, పరిశోధన విభాగాలు, ఎరువులు, పురుగు మందుల కంపెనీలు ఎగ్జిబిషన్ కం సేల్స్ స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నాయి. సేంద్రియ పద్ధతులతో ఉద్యాన పంటల్లో ప్రగతి సాధించేందుకు ఆర్గానిక్ కం నర్సరీ ఎక్స్‌పో-2017 నిర్వహిస్తున్నట్లు ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి సోమవారం ఆంధ్రజ్యోతికి తెలిపారు.

చారిత్రక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక

- రాష్ట్ర పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ఎంకే మీనా
- కొండవీడు అభివృద్ధికి నాలుగు నెలల్లో మాస్టర్‌ప్లాన్

యడ్లపాడు: రాష్ట్రంలోని చారిత్రక ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చారిత్రక కొండవీడుకోట ప్రాంతాన్ని ఆయన తన బృందంతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ, పురావస్తు శాఖలతో కలసి కొండవీడుకోట అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్‌ను నాలుగు నెలల్లో రూపొందించి ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు చెప్పారు. కొండపల్లి కోట అభివృద్ధికి సంబంధించి మాస్టర్‌ప్లాన్ సిద్ధమైందన్నారు. అభివృద్ధి కోసం గతంలో రూ.3.5కోట్లు కేటాయించారని, ప్రస్తుతం మరో రూ.4కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఏడాదిలోగా కొండపల్లి కోటను గోల్కొండ కోట లాగా తీర్చిదిద్ది పర్యాటకులకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. ఆయన వెంట పర్యాటకశాఖ జాయింట్ డైరెక్టర్, అన్నపురెడ్డి విజయ్, కె.లోకేష్, సాగర్ బాబు, విజయబాబు తదితరులు ఉన్నారు.



అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న పోలీసులు

వీర జవాన్‌కు కన్నీటి వీడ్కోలు

ఉయ్యూరు: శ్రీనగర్‌లో విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వడ్డపల్లి వీరబాబుకు ఉయ్యూరులో సోమవారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక కాపుల రామాలయం సెంటర్‌కు చెందిన వడ్డపల్లి వీరబాబు(27) నాలుగు సంవత్సరాలుగా శ్రీనగర్‌లో ఉడి-2 యూనిట్‌లో జవాన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 16న కొండపైనుంచి ప్రమాదవశాత్తు జారి తీవ్రంగా గాయపడి అక్కడ వైద్యశాలలో చికిత్స పొందుతూ 29న మృతి చెందాడు. మృతదేహాన్ని ఆశాఖ సిబ్బంది సోమవారం ఉదయం ఉయ్యూరు తీసుకురాగా హిందూ శ్మశాన వాటికలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు ఎన్‌డీఆర్‌ఎఫ్ ఏసీ జె.సెంతిల్ కుమార్ వీరబాబు మృతదేహంపై జాతీయ పతాకం కప్పి నివాళులర్పించారు. హైదరాబాద్ విమానాశ్రయం సీఐఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.కృష్ణ, ఉయ్యూరు సీఐ సత్యనారాయణ, పట్టణ, రూరల్ ఎస్సైలు రాంబాబు, రామారావు, సిబ్బంది వీరబాబుకు నివాళులర్పించారు. స్థానిక నాయకులు కె.వాసు, వి.శ్రీనివాస ప్రసాద్, ఓంకార్‌తోపాటు పలువురు వీరబాబు అంతిమయాత్రలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలి

మైలవరం: లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో మెలిగి మొదటి సంవత్సరం విద్యార్థులతో చెడుగా ప్రవర్తించకుండా ఉండాలన్నారు.

చిన్నారులకు మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరి

అవగాహన ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ: చిన్నారులకు మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యాక్సిన్ ప్రాధ్యాన్యత వివరిస్తూ సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి 40 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా వ్యాక్సిన్‌ను అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ పంపిణీ నిర్వహణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు, నర్సులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లకు తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నగరంలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లు, హై రిస్క్ ప్రాంతాల్లో కూడా వ్యాక్సిన్ పంపిణీకి ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. వ్యాక్సిన్ ప్రాధాన్యతపై తల్లి తండ్రులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వ్యాక్సిన్ పంపిణీకి ఆయా గ్రామాల, మండల ప్రజా



ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపైన్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ ఆర్.నాగమల్లేశ్వరి,వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టీవీఎస్ఎన్ శాస్త్రీ, డీపీఎంవో డాక్టర్ సుబ్రమణ్యం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపూడితో పశ్చిమకృష్ణా సస్యశ్యామలం

ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు

ఎ.కొండూరు : చింతలపూడి ఎత్తిపోతల పథకంతో పశ్చిమకృష్ణా సస్యశ్యామలం అవుతుందని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. మండలంలోని చీమలపాడులో టీడీపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకుంటే రానున్న రోజుల్లో ప్రతిపక్ష వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.రాష్ట్ర విభజన సమయంలో రూ.16వేల కోట్లు లోటు నేడు రూ.24వేల కోట్లకు చేరిందని అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమ పథ కాలను అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిపై నమ్మకంతో 33 వేల ఎకరాలు భూమిని రాజధానికి రైతులు ఇచ్చారని, వారి ఆశయాలకు అనుగుణంగా సింగపూర్ సౌజన్యంతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి కృషి జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13 జిల్లాలను అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. యువనేత నారా లోకేష్ మంత్రిగా ఐటీని రాష్ట్రంలో అభివృద్ధి పరుస్తున్నారని, విశాఖపట్నంను ఐటీ హబ్‌గా మార్పు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అర్జునుడు, స్వామిదాసు, తదితరులు

చేయడంతోపాటు విజయవాడ, గుంటూరు నగరాలను కూడా ఐటీ హబ్‌లుగా మార్చి యువతకు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వేగవంతంతోపాటు పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరిచ్చి రైతులు సస్యశ్యామలంగా పంటలు పండించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రస్తుతం మెట్ట ప్రాంతమైన తూర్పు కృష్ణలో నూజివీడు నుంచి జగ్గయ్యపేట వరకు చింతలపూడి ఎత్తిపోతల పథకం త్వరితగతిన పూర్తిచేసి నీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈపథకం ద్వారా నీరు వచ్చే ఈ ప్రాంతం అంతా సస్యశ్యామలం అవుతుందని అర్జునుడు పేర్కొన్నారు. దేశంలో 29 రాష్ట్రాల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు కృషిని ప్రశంసిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు, అలవాల రమేష్‌రెడ్డి, ఎంపీపీ వాసం మునియ్య, గడ్డి కృష్ణారెడ్డి, రవికుమార్, శంకర్ పాల్గొన్నారు.

రూ.5.10.15

- సిటీ బస్సుల్లో.. చార్జీల సవరణ
- కనీస చార్జీ రూ.5
- సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లకు తగ్గింపు
- పరిమిత కిలోమీటర్ల వరకు ఉపశమనం
- చిల్లర సమస్యకు పరిష్కారం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/బస్‌స్టేషన్)

సిటీ బస్సు చార్జీలను రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) సవరించింది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ సర్వీసులకు సంబంధించి చేపట్టిన చార్జీల సవరణ నేటినుంచి అమల్లోకి వస్తోంది. మినిమం టికెట్ ధరను తగ్గిస్తూ ఆర్టీసీ సంచలన నిర్ణయం తీసుకుంది. సిటీ ఆర్డినరీలో రూ. 7గా ఉన్న కనీస ధర రూ. 5, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో కనీస ధర రూ. 8 నుంచి రూ. 5కు తగ్గించారు. సిటీ ఆర్డినరీలో 10 కిలోమీటర్ల దూరం (ఐదు స్టేజీలు) వరకు రూ. 10కి తగ్గించింది. పరిమిత కిలోమీటర్ల చార్జీలను గణనీయంగా తగ్గించినా ఎక్కువ కిలోమీటర్లు తిరిగే దూర ప్రాంతాలకు మాత్రం బాగానే వడ్డించింది. సిటీ ఆర్డినరీ సర్వీసుల్లో 10 కిలోమీటర్ల పైబడి నుంచి, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఆరు కిలోమీటర్ల పైబడి నుంచి చార్జీలను అమాంతం పెంచేశారు. సిటీ ఆర్డినరీ సర్వీసుల్లో మాత్రం ఎక్కువ కిలోమీటర్లకు పెంపుదల చేసినా.. కొన్ని మినహాయింపులు కూడా ఇచ్చారు.

ఒకపక్క నిర్వహణ వ్యయం పెరుగుతుండటం, మరోవైపు ప్రైవేటు పోటీ, పెరుగుతున్న డీజిల్ ధరలు వెరసి ఆర్టీసీ కృష్ణా రీజియన్ పరిధిలోని సిటీ బస్సు డిపోలన్నీ నష్టాల బాటలో ఉన్నాయి. ఆర్టీసీ సిటీ డివిజన్ పరిధిలోకి వచ్చే గవర్నర్‌పేట - 1, విద్యాధరపురం, ఇబ్రహీంపట్నం, గవర్నర్ పేట - 2, గన్నవరం, ఉయ్యూరు బస్ డిపోలన్నీ నష్టాల బాటలోనే ఉన్నాయి. ఆర్టీసీ బస్సులకు ప్రయాణికుల ఆదరణ తగ్గటంతో రానురాను నష్టాల శాతం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితులలో సిటీ బస్ డిపోలు లాభాల బాట పట్టాలంటే నిర్వహణ వ్యయాన్ని అధిగమించాలి. గతంలో సిటీ బస్సుల చార్జీలు, ఆటోలకు మధ్య ఉన్న వ్యత్యాసంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ నేపథ్యంలో, తాజాగా చార్జీల సవరణలో ఆటోల మైండ్‌గేమ్‌కు దాదాపుగా ఆర్టీసీ ఫుల్‌స్టాప్ పెట్టింది. పరిమిత దూరం (2కిలోమీటర్లు - ఒక స్టేజీ) విషయానికి వస్తే బయట ఆటో చార్జీ రూ. 5 ఉండగా ఆర్టీసీ బస్సు చార్జీలు సిటీ ఆర్డినరీలో అయితే రూ.7, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ. 8 ఉండేది. దీనివల్ల ఎక్కువ మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల కంటే ఆటోలనే ఆశ్రయి స్తున్నారు. ఒకవేళ ఆర్టీసీ బస్సుల్లో ఎక్కినా చిల్లర సమస్య వల్ల ప్రయాణికుడు రూ. 10 ఇచ్చినా మిగిలిన రూ.2 రావటం కష్టమే! ఇలాంటి పరిస్థితులలో చిల్లర సమస్య తలెత్తకుండా ప్రయాణికుల సౌకర్యం కోసమే తగ్గించా మని ఆర్టీసీ చెబుతున్నా.. అంతర్గతంగా ఆటోవాలాలకు బాగానే దెబ్బ వేసింది.

ఆర్డినరీ చార్జీల సవరింపు ఇలా

స్టేజ్ నెం.	కి.మీ	ప్ర.చా చార్జీ	స.చా చార్జీ	పిల్లల చార్జీ
1	2	రూ.7	రూ.5	రూ.5
2	4	8	8	5
3	6	9	10	5
4	8	10	10	5
5	10	11	10	5
6	12	12	15	8
7	14	14	15	8
8	16	15	15	8
9	18	16	15	8
10	20	17	20	10
11	22	18	20	10
12	24	19	20	10

మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు చార్జీల సవరింపు ఇలా

స్టేజ్ నెం.	కి.మీ	ప్ర.చా చార్జీ	స.చా చార్జీ	పిల్లల చార్జీ
1	2	రూ. 8	రూ. 5	రూ. 5
2	4	10	10	5
3	6	13	15	10
4.	8	14	15	10
5.	10	15	15	10
6.	12	16	15	10
7.	14	17	20	10
8	16	18	20	10
9	18	19	20	10
10	20	20	20	10
11	22	21	20	10
12	24	22	25	15

● పరిమిత దూరానికి చార్జీల ఉపశమనం ఇలా

పది కిలోమీటర్ల దూరం వరకు అంటే ఐదు స్టేజీల వరకు చార్జీల ధరలు సిటీ ఆర్డినరీ బస్సుల్లో ప్రయాణికులకు ఉపశమనంగా ఉన్నాయి. 2 కిలోమీటర్లకు (ఒక స్టేజీ) రూ. 7 నుంచి రూ. 5, 4 కిలోమీటర్లకు (2 స్టేజీలు) రూ. 8 లో మార్పు లేదు. 6 కిలోమీటర్లకు (3 స్టేజీలు) రూ. 9 నుంచి రూ. 10కి పెంపుదల చేపట్టారు. 8 కిలోమీటర్లకు (4 స్టేజీలు) రూ. 10 లో ఎలాంటి మార్పు లేదు. పది కిలోమీటర్లకు (5 స్టేజీలు) రూ. 11 నుంచి రూ. 10 కి తగ్గించటం జరిగింది. ఇక మెట్రోఎక్స్‌ప్రెస్ సర్వీసుల విషయానికి వస్తే.. రెండు కిలోమీటర్ల (1 స్టేజీ)కు రూ. 8 నుంచి రూ. 5కు తగ్గించడం జరిగింది.

నాలుగు కిలోమీటర్లకు (2 స్టేజీలు) రూ. 10లో ఎలాంటి మార్పు లేదు. 6,8 కిలోమీటర్లకు (3,4 స్టేజీలు) రూ. 13, రూ. 14 ల చార్జీ మాత్రం కామన్‌గా రూ. 15 పెంచినా.. 12 కిలోమీటర్లకు (6 స్టేజీలు) రూ. 16 నుంచి రూ. 15కు తగ్గించారు.



విలేకరుల సమావేశంలో పవన్ కల్యాణ్

జనసేన జోష్

● గన్నవరం నుంచి సచివాలయం వరకు ర్యాలీ

● మార్గం మధ్యలో పవన్ అభివాదం

● ట్రాఫిక్ రద్దీతో వాహనాలను మళ్లించిన పోలీసులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: విజయవాడ నగరంలో జనసేన జోష్ కనిపించింది. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలపై సీఎంతో చర్చించడానికి ఆ పార్టీ నేత పవన్ కల్యాణ్ సోమవారం విజయవాడకు వచ్చారు. ఆయనకు అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం నుంచి వెలగపూడిలోని సచివాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కారులు, మోటారుసైకిళ్లపై పార్టీ జెండాలతో హడావుడి చేశారు. మార్గం మధ్యలో పవన్ వాహనంలో నుంచి బయటకు వచ్చి ప్రజలకు అభివాదం చేశారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ పెరిగిపోవడంతో పోలీసులు ర్యాలీలోని కొన్ని వాహనాలను దారి మళ్లించారు. బైక్‌లను ఒక మార్గంలోకి, కారులను మరో మార్గంలోకి పంపించారు. బెంజ్ సర్కిల్ వద్దకు వచ్చే సరికి మోటారు బైక్‌లను ఎంజీ రోడ్డులోకి పంపించారు. ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పవన్ బస చేసిన మురళీ ఫార్చ్యూన్ హోటల్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసిన వాహనాలను మళ్లించారు. పవన్‌ను చూడడానికి అభిమానులు భారీగా ఇక్కడికి తరలిరావడంతో కొంత అలజడి కనిపించింది.



విజయవాడ నగరంలో సందడిగా బైక్ ర్యాలీ చేస్తున్న పవన్ అభిమానులు





పవన్ కల్యాణ్‌ను చూసేందుకు వేచిఉన్న మహిళా కార్యకర్తలు, అభిమానులకు అభివాదం చేస్తున్న పవన్ కల్యాణ్

రూ.7.50 కోట్లతో మందడం ప్రధాన రహదారి అభివృద్ధి

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని గ్రామాల్లో ఒకటైన మందడం నుంచి సాగే ప్రధాన రహదారిని రూ.7.50 కోట్లతో అభివృద్ధి పరచాలని సీఆర్డీయే నిర్ణయించింది. ఈ గ్రామం మీదుగా వెళ్లే మంగళగిరి-రాయపూడి రోడ్డును సుమారు 2 కిలోమీటర్ల మేర (మందడం గ్రామ హద్దులకు లోబడి) పూర్తి స్థాయిలో పటిష్టపరచడంతోపాటు అభివృద్ధి పరచేందుకు ఈ నిధులను వెచ్చించనున్నారు. రాజధానిగా అమరావతి ప్రకటన అనంతరం ఒక్కసారిగా వాహనాల రాకపోకలు పెరగడంతో ఆ ప్రాంతంలోని పెద్ద గ్రామాల్లో ఒకటైన మందడం వద్ద ట్రాఫిక్ చిక్కులు ఎక్కువయ్యాయి. వెలగపూడిలో తాత్కాలిక సచివాలయ సముదాయం ప్రారంభం అనంతరం ఈ గ్రామం మీదుగా ప్రయాణాలు సాగించే వాహనాల సంఖ్య మరింత పెరిగి, పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. ఈ ఇక్కట్లను తొలగించేందుకు మందడం పరిధిలో ఈ రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను కొన్ని నెలల క్రితం తొలగించి, రోడ్డును విస్తరించారు. దీనివల్ల ఇబ్బందులు కొంత తగ్గినప్పటికీ పూర్తిగా మాత్రం తొలగలేదు. పైగా అతి త్వరలోనే రాజధానిలోని పరిపాలన, న్యాయనగరాలకు సంబంధించిన నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయి. వీటికి అవసరమైన నిర్మాణ సామగ్రి, యంత్ర పరికరాల చేరవేతలో ఈ రోడ్డే కీలకం కానుంది. ఈ నేపథ్యంలో మందడం పరిధిలో ఈ రోడ్డును పటిష్టపరచేందుకు సీఆర్డీయే టెండర్లను పిలిచింది. వీటి సమర్పణకు ఆగస్టు 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు అవకాశమిచ్చింది.

రూ.3.80 కోట్లతో రోడ్డు నిర్మాణం..

వెలగపూడిలోని సెక్రటేరియట్‌కు ఉత్తరం వైపున ఉన్న ప్రహరీగోడ పక్కగా మల్కాపురం- ఐనవోలు ఆర్ అండ్ బీ రహదారిని కలిపే రోడ్డు నిర్మాణానికి కూడా సీఆర్డీయే బిడ్లను ఆహ్వానించింది. దీని అంచనా వ్యయం రూ.3.80 కోట్లు. దీని టెండర్ల స్వీకరణకు ఆగస్టు 8ని గడువుగా పేర్కొంది.

సుబ్బారావు సేవలు ఎనలేనివి

సీఆర్డీయే కమిషనర్ సీహెచ్ శ్రీధర్



సుబ్బారావును సత్కరిస్తున్న శ్రీధర్, రామమనోహరరావు

ఆంధ్రజ్యోతి, అమరావతి: సీఆర్డీయే ఫైనాన్స్ మేనేజర్‌గా అమరావతికి అవసరమయ్యే నిధుల సేకరణకు చెన్నుపాటి సుబ్బారావు ఎంతో కృషి చేశారని కమిషనర్ డాక్టర్ సీహెచ్ శ్రీధర్ కొనియాడారు. సోమవారం పదవీ విరమణచేసిన సుబ్బారావుకు విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభలో శ్రీధర్ ప్రసంగించారు. అదనపు కమిషనర్ వి.రామమనోహరరావు, వివిధ విభాగాల అధికారులు తమ ప్రసంగాల్లో జన్మనిచ్చిన తల్లిదండ్రులు, భార్యాపిల్లల సమక్షంలో సుబ్బారావు పదవీవిరమణ సత్కారం అందుకోవడం ఎంతో అదృష్టమన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్, రామమనోహరరావు తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు. సీఆర్డీయే డైరెక్టర్లు కె.పాలేశ్వరరావు (అకౌంట్స్ అండ్ ఫైనాన్స్), ఆర్. రామకృష్ణారావు (ప్లానింగ్), వి.రాముడు (డెవలప్ మెంట్ ప్రమోషన్), జేఎస్సార్కే శాస్త్రి (స్ట్రాటజీ), ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్.ఆర్.అరవింద్, సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, ఆఫీస్ మేనేజ్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ వి.శ్రీనివాసరావు, లీగల్ మేనేజర్ ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత చరిత్రపై టెలి సీరియల్

● అంబేద్కర్‌గా వర్ల రామయ్య

విజయవాడ (కబేళా) : స్థానిక విద్యాధరపురంలో ఏపీ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ వర్ల రామయ్య నివాసంలో ఏపీ సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితచరిత్రపై సోమవారం షూటింగ్ జరిగింది. ఇందులో సీరియల్ క్లైమాక్స్(చివరి)సన్నివేశాలను వర్ల రామయ్యపై దర్శకుడు దిలీప్ రాజా చిత్రీకరించారు. ఏపీ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ వర్ల రామయ్య అంబేద్కర్ పాత్ర పోషిస్తున్నారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ ఉపన్యాసం, న్యాయశాఖమంత్రిగా ప్రమాణ స్వీకారం, బుద్ధిజం తీసుకుంటున్న సన్నివేశాలను చిత్రీకరించినట్టు దర్శకుడు తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజు రాత్రి 7.30 గంటలకు దూరదర్శన్ సప్తగిరి చానెల్‌లో ఈ కార్యక్రమం ప్రసారమవుతుందని తెలిపారు. బాల్యంలో అంబేద్కర్ పాత్రను మాస్టర్ వార్షిక్ చేయగా, విద్యార్థి దశలో షణ్ముక, విదేశాల్లో చదుకునే పాత్రను గోవాడ వెంకట్, అంతిమ దశ పాత్రను వర్ల రామయ్యలు పోషించారన్నారు. లాలాల జపతిరాయ్ పాత్రను ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాత్రలో పాయకరావు పేట ఎమ్మెల్యే అనీత, భగత్‌సింగ్ మద్దతుదారులైన ప్రీతిలత వాడేకర్ ప్రాతలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలు నటించినట్టు తెలిపారు. గాంధీజీ పాత్రలో సోమేష్ గౌడ్, నెహ్రూగా అనేష్‌కుమార్‌రాజు, భగత్ సింగ్‌గా చాణిక్య, అంబేద్కర్ గురువుగా సినీనటుడు నరసింహారావు, అంబేద్కర్ తల్లిదండ్రుల పాత్రల్లో బెజవాడ నాగమణి, బార్గవ్‌లు నటించారు. క్లైమాక్స్ చిత్రీకరణతో 100 భాగాల సీరియల్ నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. ఈ బాధ్యతను తనకు అప్పగించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నక్కా ఆనంద్‌బాబుకు దర్శకుడు కృతజ్ఞతలు తెలిపారు.



అంబేద్కర్ పాత్రధారి వర్ల రామయ్యపై సన్నివేశం చిత్రీకరిస్తున్న దర్శకుడు

గరగపర్రు బాధితులకు ప్యాకేజీ అమలు చేయాలి

● వామపక్షాల డిమాండ్



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

విజయవాడ: గరగపర్రు దళిత బాధితులకు మంత్రులు ఇచ్చిన ప్యాకేజీని రెండు వారాల్లో అమలు చేయాలని, దళితుల నుంచి పారిశ్రామిక అవసరాల నిమిత్తం తీసుకున్న భూములను తిరిగి వారికే అప్పగించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు డిమాండ్ చేశారు. పది వామపక్షాల ఆధ్వర్యంలో విజయవాడలోని ఎంబీవీకె భవనంలో దళితులపై దాడులు, కులవివక్షను నిరసిస్తూ సోమవారం సభ జరిగింది, సభలో ఆయన ఐదు తీర్మానాలను ప్రవేశపెడుతూ మాట్లాడారు. పశ్చిమగోదావరి జిల్లా గరగపర్రు దళిత బాధితులకు మంత్రులు ఇచ్చిన ప్యాకేజీ, హామీలను రెండు వారాలలో అమలు చేయాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల కాలంలో ఒక్క దళితుడికి కూడా ఎకరా భూమి ఇవ్వకపోయినా, దళితులకు చెందిన భూములను బలవంతంగా తీసుకుంటున్నారని, దళితులపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని, ఇటువంటి ధోరణులను విడనాడాలని చెప్పారు.

ఘరానా దొంగ అరెస్టు

విశాఖపట్నం: విశాఖ నగరంలో చోరీలకు పాల్పడుతున్న విజయవాడకు చెందిన ఘరానా దొంగను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 1,300 గ్రాముల బంగారం, మూడు లక్షల నగదు, రెండు మోటార్‌సైకిళ్లు, మూడు సెల్‌ఫోన్లు, భారీగా గృహోపకరణాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిన్నింటి విలువ సుమారు రూ.75 లక్షలు వరకూ ఉంటుందని పోలీసులు తెలిపారు. సీసీఎస్ ఏసీపీ వై.గోవిందరావు మాట్లాడుతూ విజయవాడలోని బెంజ్‌సర్కిల్ ప్రాంతానికి చెందిన పోకతోట గంగాధర్ అలియాస్ కార్తీక్ అలియాస్ సిద్ధూ(24)కు ఎవరూ లేకపోవడంతో అమ్మ ఆశ్రమంలో వుండేవాడు. చెడువ్యసనాలకు బానిస కావడంతో 2011లో అక్కడ నుంచి బయటకు పంపేశారు. అప్పటి నుంచి సెల్‌ఫోన్ చోరీలతో తన నేర జీవితాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా పెద్దపెద్ద ఇళ్లలో చోరీలు చేసే స్థాయికి ఎదిగాడు. గొల్లలపాలెం కూడలి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నేరాల చిట్టా విప్పాడు. అతని వద్ద నుంచి సుమారు రూ.75 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

వాలుజడకు బంగారం సింగారం

ఓ
వాలుజడ... మల్లెపూల జడ...
పాముజడ.. సత్యభామ జడ... బారు జడలను
చూడగానే భావకులకు కవిత్వం పొంగుకొచ్చేస్తుం
టుంది. కొత్త కొత్త హెయిర్‌స్టైల్స్ ఎన్ని వచ్చినప్పటికీ
అమ్మాయిలకు వాలుజడ అందం ముందు బలాదూరే. అందుకే
పొడుగు జడ అంటూ ఉండాలే కానీ వాలుజడ సింగారానికి బంగారు
జడ చేయించి మురిసిపోతున్నారు ఈతరం అమ్మానాన్నలు. అందుకే
నగరంలోని నగల దుకాణాల్లో బంగారు జడలు విభిన్న సైజుల్లో
వడ్డాణాల సరసనే కొలువు దీరుతున్నాయి. పాతే కొత్త అన్నట్లు ఒకనాటి
టెంపుల్ జ్యువెలరీని ధరించడమే ఈనాటి ట్రెండ్. ప్రతి షాపులోనూ
వీటి కోసం ప్రత్యేక గదినే కేటాయిస్తున్నారు. నగిషీ పనితనంతో
కంటికి ఇంపైన రీతిలో కొట్టొచ్చినట్లుండే దేవీదేవతా బొమ్మల
నగల్లో జడలదీ ప్రత్యేక స్థానమే. అసలే అపరంజి బొమ్మ...
ఆపై జడ కుచ్చులతో అల్లిన వాలుజడ... దానిపై
మిలమిల మెరిసిపోతున్న బంగారు జడ...
చూసేవారికి కన్నుల పండుగ కాదా
మరి..!

- వడ్డాణాలకు దీటుగా పుత్తడి జడల డిజైన్లు
- పెళ్లి కూతురు అలంకరణలో ప్రత్యేకస్థానం
- సామాన్యులది సైతం అదే దారి

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

జడ సింగారం వేద కాలం నాటిదే....

నిజానికి జడ అలంకారం కొత్తగా వచ్చిందేమీ కాదు. వేదకాలం నుంచి స్త్రీల అలంకారంలో షోడశ సింగారాల పేరిట పదహారు అలంకారాలు ఉన్నాయి. అందులో ఒకటి కేశ సింగారం. రకరకాల కేశాభరణాలను తలలో, జడలో అలంకరించేకునేవారు. అంతెందుకు సత్యభామ జడ వెనక పెద్ద కథే ఉంది. విష్ణుమూర్తి మోహిని అవతారం కోసం విశ్వ కర్మ అద్భుతంగా అల్లిన జడ అది. దీని పైన దివ్య జ్ఞానాన్ని సూచించే పాముపడగ, దాని కింద 27 నక్షత్రాలను ప్రతిబింబించే బిళ్లలు, వాటికి చివర ముల్లోకాలను తలపించే మూడు పెద్ద బంతులు, ఒక్కో బంతికి మరో మూడు చిన్నబంతులు ఉంటాయి. ఈ తొమ్మిది చిన్న బంతులు నవ గ్రహాలను సూచిస్తే మొత్తం పన్నెండు బంతులు రాశులకు చిహ్నంగా ఉంటాయట. సృష్టికి సంకేతంగా ఈ జడని చేశాడని ప్రతీతి. దాన్నే కృష్ణుడు సత్యభామకు కానుకగా ఇచ్చాడట. జడ పొడగునా బంగారు బిళ్లలు అలంకరించుకునే వారు ఆధునిక కాలంలోనూ ఉన్నారు. మొత్తంమీద జడ, జడ అలంకారం అనేవి చాలా పాతవే.. మధ్య మధ్యలో మాయమైనా మళ్లీమళ్లీ వస్తూనే ఉంటాయి. ఎందుకంటే అమ్మాయి వయ్యారం వాలుజడలోనే ఉంది మరి..!





పూల జడను మింగేసిన బంగారు జడ

బారు జుట్టు లేకున్నా పెళ్లికూతురు అలంకరణలో భాగంగా సవరం పెట్టి పొడవు జడ వేసి పూలజడ కుట్టడం తెల్సిందే. ప్రస్తుతం పూలజడ స్థానాన్ని బంగారు జడ ఆక్రమించేసింది. నిజానికి అమ్మాయిల్లో చాలా మందిది పొట్టిజుట్టే అయినా కేవలం పెళ్లి అలంకారం కోసమే బంగారు జడలు కొనేవాళ్లూ ఉన్నారు. సంపన్నులైతే వజ్రాల నగలతో పాటు జడలు కొంటున్నారు. ఆర్థిక స్థోమత అంతగా లేని వాళ్ల వన్‌గ్రామ్ గోల్డ్, గోల్డ్ ప్లేటెడ్ నగలు ఉండనే ఉన్నాయి. రంగురంగుల రాళ్లు పొదిగిన కుందన్ కారీ జడలు, క్రిస్టల్ జడలు, ముత్యాలు, పూసలతో అల్లిన జడలు సామాన్యులకు అందుబాటులో ఉంటున్నాయి.

పొట్టి జడలూ ఫ్యాషనబులే...

పెళ్లి అలంకరణలో భాగంగా బారు జడే అలంకరించుకున్నా, ఇతర సమయాల్లో తమ జడకి సరిపోయే చిట్టి పొట్టి బంగారు జడలను కొనుగోలు చేసి పెళ్లి, పేరంటాలు, ఇతర వేడుకలకు అలంకరించుకుంటూ తమదైన ఫ్యాషన్ ప్రదర్శించే భామలు ఉన్నారు. ఈతరం అమ్మాయిలు పచ్చలు, కెంపులు, అనకట్ వజ్రాలు పొదిగిన రకరకాల బంగారు జడలను ఇష్టపడుతున్నారు.



N.e.w. T.r.e.n.d

అమ్మపాలే.. అమృతం

తల్లి పాలు బిడ్డకు అందించే మొట్టమొదటి పౌష్టికాహారం. బిడ్డకు తల్లి పాలు పట్టడం వల్ల తల్లీ, బిడ్డలిద్దరూ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా వారి మధ్య విడదీయరాని అనుబంధం ఏర్పడుతుంది. అందుకే బిడ్డపుట్టిన నాటి నుంచి ఆరు నెలల వయసు వరకు, అవసరాన్ని బట్టి ఏడాది వరకు తల్లపాలే తాగించాలని వైద్యులు సూచిస్తారు. తల్లిపాలలో విటమిన్లు, ప్రొటీన్లు, మినరల్స్ సమపాళ్లలో ఉండటం వల్ల బిడ్డ శారీరక, మానసిక వికాసం వేగంగా వృద్ధి చెందుతుంది. కానీ ఆధునిక సమాజంలో చాలా మంది బిడ్డకు తల్లిపాలు పట్టడం లేదు. ఉద్యోగాలు, బిజీ లైఫ్, శారీరక సౌందర్యం తగ్గుతుందనే అపోహ...వెరసి రకరకాల కారణాలతో పిల్లలకు డబ్బా పాలు, పౌడర్ పాలను అలవాటు చేస్తున్నారు. ఇది శిశువు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపెడుతోంది. ఈ పరిస్థితుల్లో శిశువుకు తల్లిపాలు పట్టాల్సిన ఆవశ్యకత, దాని వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించేందుకు ప్రతి ఏటా ఆగస్టు ఒకటవ తేదీ నుంచి 7 ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు.

- విజయవాడ సెంట్రల్





- తల్లిపాలు బిడ్డకు సంతులిత ఆహారం ● నేటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు
- ఆధునిక సమాజంలో పెరుగుతున్న డబ్బాపాల సంస్కృతి ● డబ్బా పాలతో అనర్థాలు

తల్లిపాలే సంతులిత ఆహారం

తల్లి పాలు సంతులిత ఆహారం. బిడ్డ ఆరోగ్యం, పోషణకు అవసరమైన అన్ని రకాల పోషక విలువలు తల్లిపాలలో సమపాళ్లలో ఉంటాయి. తల్లి పాలు తాగించడం వల్ల శిశువు పెరుగుదల, ఆరోగ్యం, జీర్ణశక్తి తదితర వ్యవస్థలన్నీ చురుగ్గా పనిచేస్తాయి. తల్లి పాలలో ఉండే పసుపు పచ్చని కొలస్ట్రం (కొలస్ట్రాల్) అనే పదార్థం గుండె, రక్త ప్రసరణ వ్యవస్థ, నాడీ వ్యవస్థల పనితీరును అభివృద్ధి పరుస్తుంది. శిశువును ప్రమాదకరమైన పచ్చ కామెర్ల వ్యాధి నుంచి కాపాడుతుంది. ఏ కృత్రిమ పాలలో ఉండని వంద రకాల పోషక విలువలు తల్లిపాలలో సంవృద్ధిగా ఉంటాయి. ఇవి పిల్లల సంపూర్ణ ఆరోగ్య వికాసానికి దోహదపడతాయి. తల్లిపాలలో ఉండే మ్యాక్రో ఫేజెస్ అనే కణాలు శరీరంలోని బ్యాక్టీరియా, వైరస్‌లను చంపి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తల్లిపాలలో కార్బోహైడ్రేట్ల శాతం ఎక్కువగా ఉండటం వల్ల గెలాక్టోజ్, గ్లూకోజ్‌ల వృద్ధి జరిగి శిశువులో మెదడు వేగంగా అభివృద్ధి చెందుతుంది. తల్లిపాలలో కరిగి ఉండే డిహెచ్‌ఏ, ఏఆర్‌ఏ వంటి కొవ్వు పదార్థాల వల్ల మెదడు, రెటీనా తదితర ప్రధాన విభాగాల్లో కణజాలం అభివృద్ధి వేగంగా జరుగుతుంది.

పరిశోధనల్లో తేలిన విషయాలు

పరిశోధనల్లో అనేక ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. తల్లిపాలు తాగించడం వల్ల శిశువుకు శ్వాస సంబంధిత వ్యాధులు, చెవిలో ఇన్‌ఫెక్షన్స్ వచ్చే అవకాశం తక్కువ. అస్తమా, మూత్ర సంబంధిత వ్యాధులు, చిన్నపేగు, పెద్ద పేగుల వ్యాధులు, మెదడు పై పొరల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్లు, కీళ్ల వ్యాధులు, తెల్లరక్త కణాల వ్యాధులు రాకుండా అరికట్టవచ్చు. పెద్ద పేగులో ఉండే కొలాన్ అనే భాగానికి అల్సర్ రాకుండా కాపాడవచ్చు. తల్లిపాలు తాగిన వారికి డయాబెటిస్, ఊబకాయం, గుండె జబ్బులు వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. గుండె పనితీరు, ర క్త ప్రసరణ వ్యవస్థలో ఇబ్బందులు తలెత్తే అవకాశం తక్కువ. ఆడవారిలో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది.

తల్లిపాలకు ఇతర పాలకు తేడా...

ఆవు పాలలో క్యాసీన్ అనే ప్రోటీన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఈ ప్రోటీన్ కడుపులోకి వెళ్లాక ముక్కలు ముక్కలుగా విడిపోతుంది. దీంతో ఆహారం జీర్ణం కావడం కష్టమవుతుంది. అదే తల్లిపాలలో ఈ ప్రోటీన్ తగినంత పరిమాణంలో ఉండటం వల్ల శిశువుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహారం జీర్ణమవుతుంది. తల్లిపాలలో లాక్టోజ్ పరిమాణం (ఎల్/7జీ) ఉండగా ఆవుపాలలో అది (ఎల్/48జీ)గా ఉంటుంది. నాడీ వ్యవస్థ పనితీరులో అత్యంత కీలకపాత్ర పోషించే లాక్టోజ్ పరిమాణం ఎక్కువగా ఉండటం వల్ల తల్లి పాలు తాగే శిశువులకు చాలా మేలు జరుగుతుంది. తల్లి, గోవు పాలలోని కొవ్వు శాతం ఒకేలా ఉన్నప్పటికీ నాణ్యతలో మాత్రం చాలా తేడా ఉంటుంది. తల్లిపాలలో ఉండే లినోలియిక్ ఆమ్లం శిశువు సంపూర్ణ వికాసానికి దోహదపడుతుంది. తల్లిపాలలో ఐరన్ 50 శాతం ఉంటుంది. ఆవు పాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అందువల్ల ఏ రకంగా చూసినా బిడ్డకు తల్లిపాలు పట్టడం ఇద్దరికీ ఉపయోగం.

డబ్ల్యూహెచ్‌వో ఆధ్వర్యంలో ఏటా ఘనంగా వారోత్సవాలు

తల్లిపాల ప్రాముఖ్యతను గురించి అందరికీ అవగాహన కల్పించేందుకు ఏటా ఆగస్టు మొదటి వారం రోజుల పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌వో) ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మనదేశంలో బీపీఎన్‌ఐ అనే సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగతున్నాయి. జిల్లాలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో ఏటా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తూ గ్రామాల్లో, పట్టణాల్లో పలు అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఇవి పాటిస్తే మేలు....

- బిడ్డ పుట్టిన తొలి అరగంటలోనే తల్లిపాలు పట్టడం ప్రారంభించాల్సిందే. తల్లి ఆపరేషన్ మత్తులో ఉంటే దాదాపు బిడ్డపుట్టిన నాలుగు గంటల్లోనే తల్లిపాలు తాగించాలి. తొలిగంటలో పట్టే తల్లిపాలు అద్భుతమైన వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయి. తల్లిపాలే తొలిటీకాగా మనం తెలుసుకోవాలి.
- ప్రతి గర్భిణీకి వైద్యులు పురిటికి ముందుగానే తల్లిపాలు, శిశుసంరక్షణ గురించి అవగాహన కల్పించాలి. ఆరు మాసాల గర్భిణీ సమయంలోనే స్త్రీ తన వైద్యులతో రొమ్ములు తనిఖీ చేయించుకోవాలి. ఒకవేళ చనుమొనలు లోనికి కూరుకుపోయినట్లయితే 6,7వ నెలల నుంచి వేళ్లతో నొక్కడం ద్వారా లేదా ఇన్‌వెర్టడ్ సిరంజ్ టెక్నిక్ ద్వారా చనుమొనల లోపాన్ని నివారించుకోవాలి.
- పాలిచ్చే తల్లి రోజుకు దాదాపు అరలీటరు నుంచి లీటర్ వరకు పాలు తాగాలి. పళ్లు, ఆకుకూరలు, కాయగూరలు, క్యారెట్లు, పప్పులు, మాంసం, గుడ్లు లాంటి బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి.
- తల్లి ఆనందంగా ప్రేమతో ఆత్మవిశ్వాసంతో బిడ్డకు విధిగా పాలు ఇవ్వాలి. తనకున్న అనుమానాలను వైద్యుడికి వివరించి నివృత్తి చేసుకోవడం మరువరాదు. పోతపాలు బిడ్డ ఎదుగుదలను అడ్డుకుంటాయి.
- నెలల నిండే వరకు శిశువు కోరినప్పుడల్లా పాలు ఇవ్వాలి. మూడు నెలల తరువాత శిశువు అవసరాన్ని బట్టి పాలు ఇవ్వాలి. 2 లేదా 3 గంటల వరకు ఒక సారి పాలు తాగించాలి. దీనిని టైంటేబుల్ ఫీడింగ్ అంటారు. బిడ్డకు రెండేళ్లు నిండేవరకు తల్లిపాలు తాగించాలి. ఆరవ నెల నుంచి ఘనపదార్థాలు ఇవ్వాలి.
- బిడ్డ బాగా ఒళ్లు చేయాలంటే ఒక్కొక్క రొమ్ము దగ్గర 10 నుంచి 20 నిముషాల వరకు అంటే రొమ్ము ఖాళీ అయ్యే వరకు బిడ్డకు పాలు తాగించాలి. అప్పుడే పాలలోని మాంసకృత్తులు, కొవ్వుపదార్థాలు బిడ్డకు పుష్కలంగా లభిస్తాయి. ముందు తాగించే పాలలో నీళ్లే అధికంగా ఉంటాయి. చివరి వరకు ఇచ్చే పాలలో మాంసకృత్తులు ఉంటాయి.
- తల్లికి రొమ్ము క్యాన్సర్, రొమ్ము క్షయ, ఎయిడ్స్ లాంటి అనారోగ్యాలు ఉన్నప్పుడు లేదా ఆయా వ్యాధులకు మందులు వాడుతున్నప్పుడు మాత్రమే బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ఆపాలి. అంతేగాని తల్లికి సాధారణంగా వచ్చే జ్వరం, దగ్గు లాంటి రుగ్మతల కారణంగా బిడ్డకు పాలివ్వడం మానరాదు. మానసిక వ్యాధులు, పచ్చ కామెర్లు, ప్రాణాపాయ మైన తీవ్ర అస్వస్థతలు వచ్చినప్పుడు డాక్టర్ సలహా విధిగా పాటించాలి.



రంగస్థల నటుడు 'మద్దాలి' మృతి తీరని లోటు

విజయవాడ కల్చరల్ : ప్రముఖ రంగస్థల నటుడు, నిర్వాహకుడు మద్దాలి రామారావు మరణం రంగస్థలానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ అన్నారు. తాడేపల్లిలోని ఆయన స్వగృహంలో సోమవారం మధ్యాహ్నం కన్నుమూసిన ఆయనకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జరాసంధుడు, దుర్యోధనుడు, కీచకుడు, రావణుడు వంటి ప్రతినాయక పాత్రలతో రంగస్థలంపై మెప్పించిన గొప్ప కళాకారుడన్నారు. తన బృందంతో పల్లెపల్లెకు వెళ్లి తన నాటకాన్ని ప్రజలకు పరిచయం చేసిన నటుడు మద్దాలి రామారావు అన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు కళారత్న పురస్కారాన్ని ఇచ్చి గౌరవించిందన్నారు. నటరత్న, రంగమార్తాండ వంటి పదికిపైగా బిరుదులతో పాటు పలు రివార్డులు అందుకున్నారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సాంస్కృతిక శాఖ తరఫున ప్రగాఢ సానుభూతిని విజయభాస్కర్ తెలిపారు.

హరికథా గానాన్ని సంరక్షించుకోవాలి

ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్



వై.వి.బి.రాజేంద్రప్రసాద్‌ను సత్కరిస్తున్న కొల్లూరి, హరికథా గానం చేస్తున్న నేమాని నాగలక్ష్మి భాగవతారిణి

విజయవాడ కల్చరల్ : సంప్రదాయ కళలన్నీ విజ్ఞాన ఖనిజాలని అటువంటి కోవకు చెందిన హరికథా గానాన్ని మనం సంరక్షించుకోవాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. ఏపీ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 'హరికథా సప్తాహం' కార్యక్రమం సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన పాశ్చాత్య పోకడల ఒరవడిలో సంప్రదాయ కళలు కొట్టుకుపోతున్నాయని, వాటిని రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ సంప్రదాయ కళలన్నింటిలో ప్రవేశం ఉన్నవారే హరికథను చెప్పగలిగిన సమర్థత కలిగి ఉంటారన్నారు. స్త్రీలు కూడా నేటికీ హరికథలు చెప్పటానికి రావటం అభినందనీయమన్నారు. కల్చరల్ సెంటర్ డైరెక్టర్ ఈమని శివనాగిరెడ్డి మాట్లాడుతూ హరికథల నిరాదరణకు నోచుకోని నేటి సందర్భంలో వాటిని ప్రోత్సహించే ఎక్స్‌రే సంస్థ అభినందనీయమన్నారు. వందలాది మందిని హరికథకులుగా తయారు చేసిన తెల్లాకుల వెంకటేశ్వరరావు చిరస్మరణీయులన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొల్లూరి, కె.లక్ష్మీపద్మజ, ఎన్.లలితకుమారి, సిహెచ్.కొండలరావు, చామర్తి వెంకట సుబ్బయ్య, బోడి ఆంజనేయరాజులు పాల్గొన్నారు. అనంతరం తాడేపల్లిగూడెంకు చెందిన నేమాని నాగలక్ష్మి భాగవతారిణి ఆలపించిన భక్తరామదాసు హరికథాగానం జనరంజకంగా సాగింది. ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని భగవంతుని సాక్షాత్కారం కోసం పరితపించే భక్తుని కోసం భగవంతుడు ఒకనాడు ప్రసన్నుడవుతాడని తెలుపుతూ రమణీయంగా రామదాసు కథాగానం సాగింది. ఎంతో రుచిరా శ్రీరామ నామమెంతో రుచిరా అంటూ మధురమైన భక్తరామదాసు కథను రామదాసు సంకీర్తనలతో మేళవించి వినిపించారు. పలుకే బంగారమాయె కోదండపాణి పలుకే బంగారమాయె వంటి పాటలను మధురంగా గానం చేస్తూ నేటి సమాజానికి దగ్గరగా పిట్ట కథలను జోడించి వినోదంగా కథను చెప్పి శ్రోతలను రంజింపజేశారు. వీరికి వయోలిన్‌పై పాణ్యం దక్షిణామూర్తి, మృదంగంపై అమ్ములప్రసాద్ సహకరించారు.

రాజీ డ్రామా!

● డిప్యూటీ తహసీల్దార్ మస్తాన్‌ను తప్పించే యత్నం
● ఇంకా సస్పెండ్ చేయని రెవెన్యూ ● రంగంలోకి ఆర్ఐ
● కార్పొరేటర్‌తో చర్చలు ● బాధితురాలిపై ఒత్తిడి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ధ్రువీకరణ పత్రం కోసం వచ్చిన మహిళను చెరపట్టే యత్నం చేస్తూ రిమాండ్‌లో ఉన్న అర్బన్ రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ మస్తాన్‌ను ఆ ఉచ్చునుంచి బయటపడ వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సంచలనం సృష్టించిన డిప్యూటీ తహసీల్దార్ కామోన్మాదం ఉదంతం రెవెన్యూ శాఖ పరువు తీసిన సంగతి తెలిసిందే. డిప్యూటీ తహసీల్దార్ ఉదంతానికి ముగింపు పలికేందుకు సిగ్గు విడిచి మరీ రెవెన్యూ శాఖ సిబ్బందే తప్పించేందుకు చర్చలు చేపడుతున్నారు. ఈ కథకు ముగింపు పలికేందుకు రెవెన్యూ వర్గాలే రాజీ యత్నాలు చేస్తున్నాయి. రిమాండ్‌లో ఉన్న మస్తాన్‌ను బెయిల్‌పై బయటకు తీసుకు వచ్చేందుకు సివిల్ సప్లయిస్‌లో పనిచేస్తూ రెవెన్యూతో అంటకాగే ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రంగంలోకి దిగారు. బాధిత మహిళను ప్రలోభపెట్టేందుకు గట్టు వెనక ఉన్న ఓ కార్పొరేటర్ సహకారం ఆయన తీసుకున్నట్టు సమాచారం. ఆయనతో కలిసి వెళ్లి బాధితురాలిపై ఒత్తిడి తీసుకు వచ్చినట్టు తెలుస్తోంది. డిప్యూటీ తహసీల్దార్ బెయిల్‌కు సంబంధించిన పేపర్లపై బాధితురాలితో సంతకం చేయించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేసినట్టు తెలిసింది. కార్పొరేటర్ కార్యాలయం నుంచి బాధితురాలికి ఫోన్ చేయిస్తూ ఒత్తిడి తీసుకు రావటం జరిగింది. బాధితురాలు ససేమీరా అనటంతో వ్యవహారం బెడిసి కొట్టింది.

48 గంటలు దాటినా సస్పెన్షన్ విధించరా ?

అవినీతి వ్యవహారాలు, వివాదాస్పద వ్యవహారాలలో ఒక ఉద్యోగి మీద అభియోగాలు నమోదైతే ఆ ఉద్యోగిపై 48 గంటలలోగా సస్పెన్షన్ విధించాలి. కానీ రిమాండ్‌లో ఉన్న మస్తాన్‌పై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. దీనిని బట్టి రెవెన్యూ అధికారులపై అనుమానాలు నెలకొంటున్నాయి. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఒకరు రాజీ కోసం బాధితురాలిని ఒత్తిడి చేయటం చూస్తే.. రెవెన్యూ పెద్దలే మస్తాన్‌ను రక్షించేందుకు పూనుకుంటున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయి.



గౌరంగబాబుకు సత్కారం

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా నియమితులైన యలమంచిలి గౌరంగబాబును రామినేని వంశీయులు, ఆత్మీయులు సోమవారం ఘనంగా సన్మానించారు.

ముగిసిన టీచర్ల బదిలీల కౌన్సెలింగ్

● ఐదు వేల మందికి స్థానచలనం

మచిలీపట్నం-టౌన్: మచిలీపట్నంలో గత పది రోజులుగా నిర్వహిస్తున్న టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం ముగిసింది. స్క్రీన్ పై స్థానాలు చూసిన టీచర్లు తమకు కావాల్సిన స్థానాలను కోరుకున్నారు. మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ జరిగింది. వివిధ కేటగిరిలలో 7210 మంది టీచర్లు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 4653 మంది విధిగా బదిలీ కావలసిన వారు కాగా 2537 మంది రిక్వెస్టు బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంమీద ఐదువేల మంది టీచర్లు బదిలీ అయ్యారు. వీరందరూ మంగళవారం కోరుకున్న స్థానాల్లో చేరనున్నారు. విద్యాశాఖలో రేషనలైజేషన్ ప్రక్రియ కాగా తక్కువ విద్యార్థులున్న పాఠశాలల్లోని టీచర్లు విధిగా బదిలీ కావాల్సి వచ్చింది. అలాగే ఐదేళ్ల ఒకే పాఠశాలలో పనిచేసిన హెచ్ఎంలు, 8 ఏళ్ల ఒకే పాఠశాలలో పనిచేసిన స్కూలు అసిస్టెంట్లు, భాషా పండితులు, పీఈటీలు, పీడీలు, సెకండరీ గ్రేడు టీచర్లు బదిలీ అయ్యారు.

డీఈవో పూల్‌లో 68 మంది ఎస్‌జీటీలు..

రేషనలైజేషన్ ప్రక్రియ అనంతరం 34 పాఠశాలలను పక్క పాఠశాలల్లో విలీనం చేశారు. ఆ సందర్భంగా అదనంగా 68 మంది సెకండరీగ్రేడ్ టీచర్లు మిగిలారు. వీరిని డీఈవో పూల్‌లో ఉంచారు. వీరిని ఇంకా ఏ పాఠశాలకు పంపలేదు. ఐదు వేల మంది టీచర్లు కొత్త పాఠశాలల్లో మంగళవారం చేరనున్నారు. హైస్కూల్ హెడ్మాస్టర్లు మినహా మిగిలిన టీచర్లందరూ చేరతారు. హైస్కూల్ హెచ్ఎంలకు ఒకటి రెండు రోజులు బదిలీ అయ్యేందుకు అవకాశం ఉంది. బదిలీల ఆర్డర్లు ఆన్‌లైన్‌లో అందాయి.



నవ్వుల్ నవ్వుల్

మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తా రట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.



నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!

ఔనా !

ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తార నేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయక పోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.



మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.


చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను

మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను

గాయంలో ఉన్నా గానీ గానంలో లేను

అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్‌ఎమ్‌ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యూయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నాను'


- క్రిష్ చెంగప్ప.

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి


1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

దారి కనుక్కోండి



చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

సిల్టు మేత

● డీసిల్టుకు లక్షల్లో బిల్లులు
● పనులపై పర్యవేక్షణ కరువు
● ఇక్కడా తక్కువేమీ కాదంటున్న అధికారుల చర్యలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అవినీతిపరులు నగర పాలక సంస్థలో సిల్టు(మురుగు కాలువల్లోని చెత్త) పనులను కూడా వదలడం లేదు. డీసిల్టు నెల నెలా లక్షలకు లక్షలు బిల్లులు పెడుతున్నా కాలువలు, డ్రెయిన్లలో సిల్టు కాస్తయినా కదలడంలేదు. నగరంలోని 78 కిలోమీటర్ల మేర మేజర్ డ్రెయిన్లలో రూ.84 లక్షల అంచనాలతో సిల్టు పనులు చేపట్టారు. అందులో 61 కిలోమీటర్ల డీసిల్టు పనులు పూర్తయ్యాయని అధికారులు ధ్రువీకరిస్తున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఏ డ్రెయిన్లు, కాలువలు చూసినా.. పేరుకుపోయినా సిల్టే దర్శనమిస్తోంది. ముఖ్యంగా మూడు సర్కిళ్లలో ఈ సిల్ట్ పనులు నిరంతరం జరుగుతూనే ఉంటాయి. అయినా మొగల్రాజపురం, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు, ప్రభుత్వ హాస్పిటల్ రోడ్డు, గుణదల తదితర ప్రాంతాల్లో ఈ సిల్టు అడుగుల మందాన పేరుకునే కనిపిస్తూ ఉంటుంది.

నగరంలో ఏ వీధిలో చూసినా మేజర్, మైనర్ డ్రెయిన్లు, సైడు కాలువల్లో, ఐదు అడుగుల లోతున్న డ్రెయిన్లలోనూ మూడడుగుల మందాన పేరుకుపోయిన సిల్టు కనిపిస్తుంది. ఏ కాస్త వర్షం కురిసినా నగర రహదారులు జలాశయాలను తలపిస్తూ ప్రమాదాలకు ఆలవాలంగా మారుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా 2017-18 సంవత్సరంలో రూ. 2.53 కోట్ల బడ్జెట్‌ను కేవలం డీ సిల్టు కోసం కేటాయించడంతో ప్రతీ నెల లక్షలకు లక్షల పనులు చేపడుతూనే ఉన్నారు. అయితే పూర్తి చేసిన సిల్టు పనులపై పర్యవేక్షణను మాత్రం అధికారులు చేపట్టడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవడంలేదు.


వన్‌టౌన్ గణపతి రావు నగర్‌లో డ్రెయిన్ పరిస్థితి


గాంధీ హిల్ వద్ద సిల్టు పేరుకుపోయిన ప్రధాన డ్రెయిను

హైదరాబాద్‌లో వెలుగు చూసిన కుంభకోణం

ఇటీవలే హైదరాబాద్‌లో జరిగిన సిల్టు కుంభకోణం అక్కడి ప్రభుత్వ పనితీరును ప్రశ్నించింది. అధికారుల చేతివాటాన్ని గుర్తించిన మునిసిపల్ మంత్రి ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన ఉన్నతాశాఖాధికారులు కుంభకోణం వెనుక ఉన్న అసలు నేరస్తులను బట్టబయలు చేశారు. ఈ దెబ్బతో కోట్ల రూపాయల బిల్లులను వసూలు చేసుకోచూసిన అధికారులను, కాంట్రాకర్లు అడ్డంగా దొరికిపోయారు. సిల్టు తీశామంటూ చూపిన దొంగ నివేదికలే ఈ విచారణలో ప్రధాన సాక్ష్యాలుగా మారాయి. దీనిపై స్పందిస్తూ మునిసిపల్ శాఖ మంత్రి, ఉన్నతాధికారులు అవినీతికి పాల్పడ్డ అధికారులపై కఠిన చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే అక్కడ జరిగినట్లు ఇక్కడ జరగాలని లేకపోయినా.. జరిగే ప్రతీ పనిపై పర్యవేక్షణ లేకుంటే పర్యవసానాలు ఎలా ఉంటాయో ప్రత్యక్ష ఉదాహరణలు మాత్రం కనిపిస్తూనే ఉన్నాయి.

కిలోమీటర్ల మేర పనులు

నగరంలో 78 కిలోమీటర్ల మేర మేజర్ డ్రెయిన్లు, 195 కిలోమీటర్ల మేర మైనర్ డ్రెయిన్లు ఉన్నాయి. వాటిలో మేజర్ డ్రెయిన్లలోని సిల్టు తీసే పనులను వీఎంసీ ఇంజనీరింగు విభాగం చేపట్టగా, మైనర్ డ్రెయిన్లలోని సిల్టును ప్రజారోగ్య విభాగం నిర్వహిస్తోంది. మేజర్ డ్రెయిన్ల పనుల నిర్వహణ నిమిత్తం ఒక్కో సర్కిల్‌కు ఒక్కో ఎక్స్‌కవేటరు, ఒక ట్రాక్టరును వెరసి మూడు సర్కిళ్లల్లో మూడు ఎక్స్‌కవేటర్లు మూడు ట్రాక్టర్లు ఉన్నాయి. పర్యవేక్షణకు అధికారులను కేటాయించారు. మైనర్ డ్రెయిన్లలో మాత్రం సాధారణ పద్ధతిలో మానవ సంబంధితంగా సిల్టును ప్రజారోగ్య విభాగాధికారులు తీయిస్తుంటారు.

కుక్కల ఆపరేషన్ ప్రక్రియ వేగవంతం

నగర కమిషనర్ జె.నివాస్

కార్పొరేషన్: నగరంలో సంచరిస్తున్న కుక్కల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ఆపరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నగరపాలకసంస్థ కమిషనర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్‌లోని కుక్కల ఆపరేషన్ సెల్‌ను, వర్మీకంపోస్ట్ ప్లాంట్, భవానీ ఘాట్ ప్రాంతాలను పర్యవేక్షించారు. ముందుగా సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్‌లో నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ చేసే ఆపరేషన్ థియేటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంలో ఆపరేషన్ ప్రక్రియ విధానాన్ని పరిశీలించి, ప్రతిరోజు ఎన్ని కుక్కలకు ఆపరేషన్ నిర్వహిస్తున్నది, ఆపరేషన్‌పూర్తి చేసిన తరువాత ఎన్ని రోజులు వాటిని సంరక్షిస్తున్నది తదితర వివరాలను అధికారులను అడిగారు. నగరంలో సంచరిస్తున్న కుక్కలను, డాగ్‌స్క్వాడ్ ద్వారా తరలిస్తున్న కుక్కలను ప్లాంట్‌లోని ప్రత్యేక సెల్‌లో ఉంచి, రోజుకు 35 నుంచి 40 కుక్కలకు ఆపరేషన్ చేస్తున్నట్లు కమిషనర్ వివరించారు. ఆపరేషన్ తరువాత వాటి సంరక్షణకు అందుబాటులో ఉన్న 40 కెన్నల్స్‌ను పరిశీలించి, మరో 40 కెనల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అదే ప్రాంతంలో ఉన్న ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో చెత్త వెయింగ్ మిషన్ పనితీరును పరిశీలించారు. రోజుకు ఎన్ని టన్నులు చెత్తను తరలిస్తున్నదీ, చెత్త సేకరణకు డంపర్ ప్లేజర్స్, టిప్పర్లు ఎన్ని ట్రిప్పులు వేస్తున్నదీ తదితర వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో వాహనాల సంఖ్యను పెంచి ఎక్కువ ట్రిప్‌లతో డంపర్‌బిన్స్‌ను తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

57వ డివిజన్‌లో ఉన్న వర్మికంపోస్ట్ ప్లాంట్ నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. చెత్త సెగ్రిగేషన్ నిర్వహిస్తున్న అన్ని డివిజన్‌లలో వర్మికంపోస్ట్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.


ఎక్సెల్‌ప్లాంట్‌లోని కుక్కల ఆపరేషన్ సెల్‌ను పరిశీలిస్తున్న నగర కమిషనర్ జె.నివాస్

అనంతరం భవానీ ఘాట్‌లో జరుగుతున్న మరుగుదొడ్ల మరమ్మతు పనులను పరిశీలించారు. దుర్గాఘాట్ ప్రాంతంలో మసీదు నుంచి బొమ్మ వరకు మట్టితో పూడుకుపోయిన డ్రెయిన్‌ను శుభ్రపరిచి, దానిపై స్లాబ్‌ను ఏర్పాటు చేసి డ్రెయిన్ ద్వారా మురుగు పారేలా చూడాలని అధికారులరు ఆదేశించారు. ఈ పర్యటనలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ శ్రీధర్, ఈఈలు జె.శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టరు బాబూ శ్రీనివాసన్, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 30-00, వంకాయ (గులాబీ) 32-00,వంకాయ(గుండ్రం) 30-00, బెండ కాయలు18-00, పచ్చిమిర్చి-సన్నం 28-00, కాకరకాయలు 20-00, బీర నాటు/ 10-00, క్యాబేజీ 15-00, క్యారెట్ 50-00, దొండకాయలు 18-00, బంగాళా దుంపలు 13-00/10-00, ఉల్లిపాయలు 15-00, గోరు చిక్కుళ్ళు 25-00, దోస 17-00, సొరపెద్ద/చిన్న 14-00/12-00, పొట్ల 12-00 /10-00, అరటి1కి 7-00/6-00, చిక్కుళ్లు హైబ్రిడ్ 30-00, చామదుంప 26-00, మునగ పెద్దది/ చిన్నది 6-00/5-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 25-00, బీట్ రూట్ 24-00, కాప్సికం 46-00, కీరదోస 26-00, ఫ్రెంచ్ బీన్స్ 56-00, నిమ్మకాయలు డజను 12-00/10-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 10-00/5-00, పొదీన 3-00/ 7-00, ముల్లంగిదుంప (ఒకటికి)8-00

చిరునవ్వును నిలబెడదాం

● ఆపరేషన్ ముస్కాన్‌లో 23 మంది చిన్నారుల గుర్తింపు
● సీడబ్ల్యూసీకి అప్పగించిన రైల్వే పోలీసులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ

బాల్యం బంగారంలా మారాలి... బాలల ముఖాల్లో చిరునవ్వులు కలకాలం ఉండాలి అంటున్నారు రైల్వే పోలీసులు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా విజయవాడ రైల్వేస్టేషన్‌లో మొత్తం 23 మంది చిన్నారులను గుర్తించారు. వీరిని రైల్వే ఎస్పీ కేవీ మోహనరావు బాలల సంరక్షణ కమిటీకి అప్పగించారు. ఈ చిన్నారుల్లో 21 మంది బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారు. జూలై నెలలో మొత్తం 90 మంది బాలబాలికలను గుర్తించారు. వారిలో 78 మంది బాలురు, 12 బాలికలు ఉన్నారు. వారిలో 67 మంది బాల సంరక్షణ కమిటీ ద్వారా తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. మరో 17 మందికి వివిధ సంరక్షణ కేంద్రాల్లో ఆశ్రయం కల్పించారు. మరో ఆరుగురికి తాతాల్కింగా స్వచ్ఛంద సంస్థలకు సంబంధించిన హాస్టల్‌లో ఆశ్రయమిచ్చారు. 'తల్లిదండ్రుల వద్దకు వెళ్తామన్న చిన్నారులకు వారికే అప్పగిస్తాం. అది ఇష్టం లేని వారిని ప్రభుత్వ ఆధీనంలో నడిచే హాస్టళ్లలో పెడతాం. వారు చదువుకోడానికి అవసరమైన సహకారం అందజేస్తాం' అని చెప్పారు రైల్వే ఎస్పీ మోహనరావు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ సురేష్, జీఆర్పీ డీఎస్పీ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.


చిన్నారులతో మాట్లాడుతున్న రైల్వే ఎస్పీ కేవీ మోహనరావు

చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చకు రండి

టీడీపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామ్

విజయవాడ: నగరాభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని తేదీని, వేదికను ఖరారు చేసినా ఆహ్వానాన్ని స్వీకరించకుండా సీపీఎం నేతలు పలాయన వాదానికి తెరతీశారని టీడీపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. కేశినేని భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చర్చకు తాము సిద్ధమని ప్రకటిస్తే మంత్రి లోకేష్ రావాలని పట్టుబట్టడం హాస్యాస్పదమన్నారు.

చర్చకు మంత్రి తరుపున టీడీపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అర్బన్ నాయకత్వం ఎవరైన రావాలని ప్రకటించి ఇప్పుడు లోకేష్‌తో చర్చిస్తామనడం వారి డొల్లతనం బట్టబయలైందన్నారు. సీపీఎం నగర నాయకత్వానికి చిత్తశద్ధి ఉంటే బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 14వ తేదీ సాయత్రం 4 గంటలకు సిద్ధార్థ ఆడిటోరియంలో విశ్రాంత ప్రొఫెసర్ ఎంసీ.దాసు మోడరేటర్‌గా వ్యవరించే చర్చలో నగర సీపీఎం కార్యవర్గం నుంచి ఎవరైనా ఒకరు పాల్గొనాలని సూచించారు.

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	01	02	03	04
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	49	41	47	49
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	46	49	49	49
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	41	49	45	49
3581	ఉ.07.30	(బీహెచ్ఈఎల్,గ)	44	45	44	46
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	42	49	49	48
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	36	38	40	31
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	41	38	35	40
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	45	41	45	49
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	36	35	41	39
3583	మ.14.30	(మియాపూర్,గ+)	42	46	48	46
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	36	19	23	33
3573	మ.15.30	(మియాపూర్,గ+)	46	42	44	49
3585	సా.4.30	(మియాపూర్,గ)	48	42	49	40
35133	సా.5.00	(మియాపూర్,గ)	49	47	49	49
35135	సా.05.30	(మియాపూర్,గ)	46	46	48	49
35085	సా.06.30	(మియాపూర్,గ)	48	49	49	47
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	31	36	45	42
35155	రా.10.00	(మియాపూర్,గ)	24	24	24	24
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	16	02	14	18
3938	రా.10.00	(మధురవాడ,గ)	47	43	49	49
9377	రా.11.15	(మియాపూర్,గ)	36	41	41	38
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	42	41	38	49
3599	రా.10.45	(మియాపూర్,గ)	49	49	49	49
3633	రా.10.30	(మియాపూర్,గ+)	49	41	45	49
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	38	36	38	40
3838	రా.11.00	(మియాపూర్,గ+)	48	49	49	49
3569	రా.11.15	(మియాపూర్,గ)	36	40	40	41
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	46	41	47	49
3872	సా.5.00	(బెంగళూర్, గ)	19	38	38	36
3874	సా.6.00	(బెంగళూర్, గ)	35	01	22	35
35115	రా.8.30	(వీజేఏ-సీఎన్ఐ,గ)	33	38	36	39
3918	రా.9.30	(వీజేఏ-సీఎన్ఐ, గ)	39	37	35	40
3876	రా.8.00	(కుప్పం, గ)	38	35	36	40
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	46	49	49	49
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	43	43	48	49
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	36	37	40	40
6058	రా.9.45	(కడప ఇంద్ర)	36	38	33	37
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	39	39	39	33

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. ICC Women's Cricket World Cup 2017 won by…
1) England 2) India
3) South Africa 4) Australia

2. 105th Indian Science Congress 2018 to be held in
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. Find the wrong pair?
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. Name the largest economy in the European Union (EU)?
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. The United Nations declared 2017 as…..
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. Nobel Prizes are awarded every year in …..
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. Find the Indirect Tax?
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. At present member nations of NATO?
1) 27 2) 28 3) 29 4) None of these

11. Who is associated with Bachpan Bachao Andolan?
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. Income Tax Day observed every year in India on…..
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. Which country has recently declared total independence from IMF and World Bank (WB)?
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. Who is Takehiko Nakao?
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. Rahul Chaudhari is associated with which sport?
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. Who among the following person is NOT associated with BRICS countries?
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

22. Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?



1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. Match the following?

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. Shikha Sharma is the MD & CEO of……
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. Which of these are payment banks in India?
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

33. What is the 'Malabar Exercise 2017'?
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. Find the correct statement?
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above

37. Name the trophies/Cups which are associated with Tennis?
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above

38. The current Central Vigilance Commissioner of India?
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 382

పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5

కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు

అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 29 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16

వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 42

ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2

అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.

వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576

ఎంపిక: రాత పరీక్ష ద్వారా

రాత పరీక్ష: సెప్టెంబరు 10న

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19

చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand

వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 25

అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.

వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వేతనం: నెలకు రూ.21,000

ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా

పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.

దరఖాస్తు ఫీజు: 300

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18

చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307

వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. **ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?**
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. **పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?**
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. **ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?**
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. **కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?**
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. **ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?**
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. **కింది వానిలో సరైన దానిని గుర్తించండి**
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. **ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్**
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. **ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటిగ్రేడ్స్‌లో**
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. **బాహ్య పీడనం పెరిగితే**
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. **విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది**
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. **α, β, γ మధ్య సంబంధం?**
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1


12. **పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?**
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. **సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?**
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. **అధమ ఉష్ణ శోషకాలు?**
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. **వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం**
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. **సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?**
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. **ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?**
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. **మానవ శరీర ఉష్ణోగ్రత?**
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. **ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?**
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. **$10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?**
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. **సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?**
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. **సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?**
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. **వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?**
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. **ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?**
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. **ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా**
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. **తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?**
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. **నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C**
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. **స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?**
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. **అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?**
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. **ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?**
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. **అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?**
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. **ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?**
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. **ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?**
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. **ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో**
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. **$pv = nRT$ సమీకరణంలో n అనేది?**
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. **టార్ అనేది దేని ప్రమాణం?**
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. **వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?**
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. **ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?**
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. **కింది వాటిలో శీతలీకరణ పదార్థం?**
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. **స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది**
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. **వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు**
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. **వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?**
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. **పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?**
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. **గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?**
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. **O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?**
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. **కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?**
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. **రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?**
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. **గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. **హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. **సీబెక్ ప్రభావానికి విపర్యం?**
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

			25) సి	34) బి	43) ఎ
1) బి	9) ఎ	17) బి	26) సి	35) బి	44) బి
2) సి	10) ఎ	18) డి	27) ఎ	36) ఎ	45) బి
3) ఎ	11) బి	19) బి	28) ఎ	37) సి	46) సి
4) బి	12) సి	20) సి	29) సి	38) బి	47) సి
5) డి	13) డి	21) ఎ	30) సి	39) బి	48) బి
6) బి	14) ఎ	22) బి	31) బి	40) ఎ	49) సి
7) సి	15) సి	23) ఎ	32) సి	41) సి	50) సి
8) బి	16) సి	24) డి	33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు పీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటి: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్‌ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్‌ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

దేశం కోసం తపించిన పింగళి

● భారతరత్న ఇవ్వాలంటూ వినతి ● రేపు జయంతి

కూచిపూడి : జాతీయ జెండా రూపకర్త, నిరంతర పరిశోధకుడు, కర్షక శాస్త్రవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్తుడు, బహుభాషా కోవిదుడు పింగళి వెంకయ్య. దేశం కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారతరత్న ఇవ్వాలని సర్వత్రా కోరుతున్నారు.

పింగళి జయంతిని ఆయన స్వగ్రామమైన భట్లపెనుమర్రులో ఈనెల రెండో తేదీన నిర్వహించనున్నారు. జిల్లాలోని మొవ్వ మండలం భట్లపెనుమర్రులో 1878 ఆగస్టు 2న ఆయన జన్మించారు. బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం అక్కడే చేశారు. కొంతకాలం బందరు హిందూ హైస్కూల్‌లో విద్యనభ్యసించారు. అప్పటికే దేశభక్తి మెండుగా ఉన్న ఆయన యుద్ధంలో చేరాలనే కోరికతో 19వ ఏట ముంబాయి వెళ్లి సైన్యంలో చేరి దక్షిణ ఆఫ్రికాలోని బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. జాతీయ పరిశ్రమల్లో శిక్షణ పొందాలనే కోరికతో జపాన్ వెళ్లి అక్కడి భాష నేర్చుకుని అనర్గళంగా మాట్లాడుతుంటే అందరూ ఆయనను జపాన్ వెంకయ్యగా పిలిచేవారు. 1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలకు హాజరై విషయ నిర్ణయాక సభ్యునిగా ఎంపికయ్యారు. 1919లో బందరు ఓడ రేవును పునరుద్ధరించాలనే ఆలోచనతో ఆంగ్లంలో ఓ పుస్తకం రాశారు. దాన్ని



భట్లపెనుమర్రులోని పింగళి వెంకయ్య విగ్రహం

చదివిన నైజాం నవాబు ఆయన్ను పిలిచి కిషన్ ప్రసాద్ బహదూర్‌తో చర్చించారు. 1924 నుంచి 1944వరకు ఖనిజాన్వేషణపై దృష్టి మరల్చి వజ్రకరూరు, హంపీ ప్రాంతాల్లో వజ్రాలు దొరుకుతాయని, 1955లో వజ్రపు తల్లి అన్న గ్రంథం రాశారు. 1960వరకు ఖనిజ పరిశోధన సలహాదారుగా ఉన్నారు. 1917లో నేషనల్ కాంగ్రెస్ మహాసభలో వెంకయ్య ప్రేరణపై హోం రూల్ లీగ్ వారు జాతీయ పతాక సంఘం స్థాపించారు. దానికి అనుబంధంగా భారత జాతీయ పతాక ప్రచార సంఘాన్ని స్థాపించి జెండా అవసరా న్ని ప్రచారం చేశారు. 1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీల్లో విజయవాడలో జరిగిన అఖిల భారత కాం గ్రెస్ మహాసభలకు మహాత్మాగాంధీ, లాలా లజపతిరాయ్, జవహర్‌లాల్ నెహ్రూ, రాజేంద్రప్రసాద్, సరోజినీ నాయుడు వంటి జాతీయ నేతలు హాజరై వెంకయ్యను కూడా ఆహ్వానించారు. ఆ సమయంలో మహాత్ముని కోరిక మేరకు మూడుగంటల వ్యవధిలో ఆయన జాతీయ పతాకాన్ని రూపొందించి గాంధీకి అందజేశారు. 1963 జూలై 4న అనారోగ్యంతో వెంకయ్య భట్లపెనుమర్రులో తుదిశ్వాస విడిచారు.



దాసరిభవన్‌లో సీపీఐ నేతల్ని కలిసిన దళిత మహిళలు

గరగపర్రు బాధితులకు అండగా ఉంటాం

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విజయవాడ సెంట్రల్ : గరగపర్రు బాధితులకు అండగా ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ భరోసా ఇచ్చారు. హనుమాన్‌పేటలోని దాసరిభవన్‌లో సోమవారం గరగపర్రు బాధితులు సీపీఐ, కెవీపీఎస్, డీహెచ్‌పీఎస్ నేతల్ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత దళితులకు న్యాయం జరిగి, సమస్య పరిష్కారమయ్యే వరకు వారి వెన్నంటే ఉండి, ఉద్యమిస్తామన్నారు. సాంఘిక బహిష్కరణ జరిగి నాలుగు నెలలు గడుస్తున్నా వారికి న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం వెలికి గురైన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని, గతంలో గరగపర్రు దళితులు సాగుచేసుకున్న భూములు వారికే తిరిగి కౌలుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుల్ని మంత్రులు పరామర్శించిన సందర్భంగా ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి ప్రభుత్వమే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొని ఇవ్వాలని, సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి కరవది సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కెవీపీఎస్ నేతలు రామకృష్ణ, కె.లక్ష్మణరావు, శేఖర్, హరి ప్రసాద్ పాల్గొన్నారు.

బీమా చెల్లింపులో కంపెనీల నిర్లక్ష్యం

● రాష్ట్ర రైతు సంఘం నేతల ఆరోపణ

విజయవాడ సెంట్రల్ : రైతులకు చెల్లించాల్సిన పంట బీమా సొమ్ము చెల్లింపులో ఆ కంపెనీలు, బ్యాంకులు అనుసరిస్తున్న నిర్లక్ష్యంపై తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పి.రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ డిమాండ్ చేశారు. హనుమాన్‌పేట దాసరిభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 2016-17 వ్యవసాయ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం సుమారు 21 లక్షల హెక్టార్లలో వేసిన పంటలకు 17.65 లక్షల మంది రైతులు బీమా చేసుకున్నారని పేర్కొన్నారు. సుమారు రూ.978 కోట్లు ప్రీమియం చెల్లించారని, ఇందుకు రూ.680 కోట్లు మంజూరు కాగా రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు చేరింది రూ.120 కోట్లు మాత్రమేనన్నారు. అనంతపురం వంటి కరువు జిల్లాలో సైతం నష్టపరిహారాన్ని బీమా కంపెనీలు ఇంతవరకు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. తిరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు ఖర్చులకు ఇబ్బందిపడుతున్న సమయానికి కూడా బీమా సంస్థలు, బ్యాంకులు చెల్లించాల్సిన సొమ్ము చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. సుమారు రూ.475 కోట్ల బీమా సొమ్మును బ్యాంకులు తమ వద్ద నిల్వ ఉంచుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా పేరుతో రైతుల నుంచి ప్రీమియం వసూలు చేసి నష్టపోయిన రైతులకు సకాలంలో చెల్లించకపోవడం ఆక్షేపణీయమన్నారు. రైతుకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు బీమా కంపెనీలకు ప్రయోజనకరంగా ప్రీమియం కట్టించుకుంటున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. తక్షణమే ప్రీమియం చెల్లించకుంటే ఆందోళనకు సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

ముగిసిన ఎన్నికల స్పెషల్ డ్రైవ్-2017

● ఓటరుగా నమోదు నిరంతర ప్రక్రియ అంటున్న అధికారులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో చేపట్టిన ప్రత్యేక ఎన్నికల డ్రైవ్-2017 జూలై 31తో ముగిసింది. దీని ప్రకారం నగరంలో 18 ఏళ్లు నిండి, ఇప్పటివరకు ఓటు హక్కు పొందని వారిని గుర్తించి ఓటు హక్కు కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఇందు లో భాగంగా తూర్పు నియోజకవర్గంలో 4692 మంది, పశ్చిమం లో 3025 మంది ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు.

ప్రత్యేక డ్రైవ్ గడువు ముగిసిన సందర్భంగా నియోజకవర్గాల వారీగా అన్ని పార్టీల ప్రతినిధులతో, సూపర్‌వైజర్లకు, బూత్‌లెవల్ అధికారలకు సమావేశం ఏర్పాటుచేసి తగు సూచనలు అందించినట్లు ఎలక్టోరల్ అధికారులు చెబుతున్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఆఖరు తేదీ ఏమీ లేదని, ఆగస్టు 1వ తేదీ నుంచి కూడా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవచ్చని తెలియజేశారు. నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాల్లో దరఖాస్తులను అందజేయవచ్చని అధికారులు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా కూడా ఓటరుగా నమోదుకావచ్చని, అందుకోసం ww-w.-ceoan-d-h-ra.n-i-c.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.



సీఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న జిల్లా శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చాలి

● కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలంటూ సీఎంకు వినతి

చిట్టినగర్ : శిష్టకరణాలను ఓబీసీలో చేర్చేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని జిల్లా శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ సీఎంకు వినతి పత్రం అందజేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన కార్యాలయంలో సోమ వారం పలువురు అసోసియేషన్ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయనను కలసిన వారిలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలివాడ శివకుమార్ పట్నాయక్, అధ్యక్షుడు గుమ్మ ఉమాశంకర్ పట్నాయక్, గౌరవ సలహాదారుడు పి.ఎస్.పట్నాయక్, నేతలు రాజా వి.శ్రీనివాస్, విజయ్‌కుమార్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

● ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు...

విజయవాడ : కేంద్ర వైమానిక దళం, బోయినపల్లి, సికింద్రాబాద్ ఎయిర్ మెన్ విభాగాల్లో ఉద్యోగాల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమ శాఖ క్రిషి కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. 12 ఎయిర్ మెన్ ఎంపికలో భాగంగా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. 1998-2001 మధ్య జన్మించి, ఇంటర్మీడియెట్ పాసైన వారు అర్హులన్నారు. నియామకపు ప్రక్రియ 2017 సెప్టెంబరు తొమ్మిది నుంచి 12వ తేదీ వరకు విజయవాడలోని ఇందిరాగాంధీ నగరపాలక క్రీడా ప్రాంగణంలో జరుగుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన జిల్లా యువకులకు ముందస్తు శిక్షణ వుంటుందన్నారు. శిక్షణకు హాజరైన వారికి ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తారు. అభ్యర్థులు 50శాతం మార్కులతో ఇంటర్‌ఉత్తీర్ణులై ఉండాలని, దరఖాస్తు కోసం వ్యక్తిగత ఆధార్‌కార్డు, నివాస ధ్రువపత్రం, విద్యార్హత, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈనెల మూడో తేదీన స్వయంగా హాజరై సమర్పించాలని సూచించారు. అధిక సమాచారానికి (ww-w.a-i-r-men-se-le-ct-ion.-go-v.in)ను సంప్రదించాలన్నారు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు వివరాలు

- **గుడివాడ :** ఎన్టీఆర్ స్టేడియం గం.11.00 నుంచి నాలుగు వరకు (ఎం.వి.ఎస్.సాయిబాబు 9441662911)
- **మచిలీపట్నం :** ఎంపీడీవో కార్యాలయం గం.11.00 నుంచి నాలుగు వరకు (డి.సుబ్బారావు 9949522694)
- **జగ్గయ్యపేట :** ఎంపీడీవో కార్యాలయం గం.11.00 నుంచి నాలుగు వరకు (ఎన్.నాగేశ్వరరావు 9666698554)
- **నూజివీడు :** ఎంపీడీవో కార్యాలయం గం.11.00 నుంచి నాలుగు వరకు (కె.పద్మావతి 9866715520)
- **విజయవాడ :** క్రిషి కార్యాలయం, వెటర్నరీ కాలనీ మూడో అడ్డరోడ్డు గం.11.00 నుంచి నాలుగు వరకు (0866- 2452722)

నెలకు రూ.15 వేల జీతం ఇవ్వాలి

● ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ నేతలు

జి.కొండూరు : తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ నేతలు కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను సోమవారం మచిలీపట్నంలో జరిగిన మీ కోసంలో వినతిపత్రం అందించారు. పంచాయతీల్లో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్లకు కొన్ని నెలలుగా జీతాలు అందడం లేదని, గంటకు రూ.50లు కాకుండా జీవో 151 ప్రకారం నెలకు రూ.15 వేల జీతం ఇప్పించాలని వారు కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోటా ఆనందబాబు, కార్యదర్శి గరికపాటి మహేష్, కన్వీనర్ దానియేలు, విజయవాడ డివిజనల్ కో-ఆర్డినేటర్ బెజవాడ వెంకటేశ్వరరావు ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	బాహుబలి-2
అన్నపూర్ణ	నిన్నుకోరి
అప్సర	గౌతమ్‌నంద
శ్రీదుర్గాకళామందిర్	ముఠామేస్త్రి
జయరామ్	శమంతకమణి
కళ్యాణచక్రవర్తి	వైశాఖం
కపర్థి	ఫిదా
నవరంగ్	ముబారకన్
నీలిమ	ఫిదా
రాజ్	గౌతమ్‌నంద
రామ్‌గోపాల్	గౌతమ్‌నంద
రాజకుమారి	గౌతమ్‌నంద
రాఘవేంద్ర	గౌతమ్‌నంద
స్వర్ణప్యాలెస్	వాసుకి
శకుంతల	దండుపాళ్యం-2
శైలజ	గౌతమ్‌నంద
శ్రీనివాసమహల్	వాసుకి
స్వాతి	గౌతమ్‌నంద
సౌమ్య	ఫిదా
వెంకటేశ్వరప్యాలెస్	మాయామల్
వెంకటస్వర్ణప్యాలెస్	దువ్వాడ జగన్నాథమ్
యువరాజ్	ఫిదా
పాయకాపురం	
రవీంద్ర సినిమాస్	గౌతమ్‌నంద/ ఫిదా
స్వర్ణలక్ష్మి	వాసుకి
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నాకు నేనే
పటమట	
దుర్గామహల్	వాసుకి
రామకృష్ణ	ఏమండి ఆయన ఊరెళ్లాడు
వినాయక్	ఫిదా
విజయలక్ష్మి (కానూరు)	గౌతమ్‌నంద
పోరంకి	
బాలాజీ సినీవిల్లా	ఫిదా
వెంకటకృష్ణ	గౌతమ్‌నంద
శ్రీనివాస	వాసుకి
కంకిపాడు	
శ్రీవిజయలక్ష్మి	గౌతమ్‌నంద
శ్రీచంద్ర	ఫిదా
శ్రీరామచంద్ర	వాసుకి
గన్నవరం	
శాంతి	ఫిదా
శ్రీవెంకటేశ్వర	గౌతమ్‌నంద
ఇబ్రహీంపట్నం	
బాలాజీ	ఫిదా
శ్రీవెంకటేశ్వరడీలక్స్	గౌతమ్‌నంద
శివకృష్ణ(కొండపల్లి)	గౌతమ్‌నంద

ఊర్వశి ఐనాక్స్: గౌతమ్‌నంద, వాసుకి, వలేరియన్ ఆన్ ది సిటీ ఆఫ్ 1000 ప్లానెట్స్, ముబారకన్, హిందూసర్కార్, ఫిదా

మిరజ్ సినిమాస్: గౌతమ్‌నంద, వాసుకి

వైస్క్రీన్స్: గౌతమ్‌నంద, వాసుకి, నిన్నుకోరి

పీవీఆర్ సినిమాస్: గౌతమ్‌నంద, వాసుకి, ఫిదా, ముబారకన్, నిన్నుకోరి

క్యాపిటల్ సినిమాస్: గౌతమ్‌నంద, వాసుకి, ఫిదా, నిన్నుకోరి, శమంతకమణి, బాహుబలి-2, ముబారకన్, హిందూ సర్కార్, డంకిర్క్

ఎల్ఈపీఎల్ఐనాక్స్: గౌతమ్‌నంద, వాసుకి, ఫిదా, డంకిర్క్, ముబారకన్, వలేరియన్ ఆన్ ది సిటీ ఆఫ్ 1000 ప్లానెట్స్, నిన్నుకోరి

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	69, 77, 84	ఫారం ధర	65
చికెన్ విత్ స్కిన్	136	రిటైల్ ధర	77
చికెన్ స్కిన్‌లెస్	146	చికెన్ విత్ స్కిన్	111
		చికెన్ స్కిన్‌లెస్	130

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.09

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.2,96,500
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,500
వెండి (కిలో)	రూ.39,600
వెండి (10 గ్రా)	రూ.396

పన్నుల వసూళ్లపై రెవెన్యూ అధికారుల దృష్టి

గృహాలకు కొలతలు వేసిన వైనం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)



సిబ్బందితో గృహాలకు కొలతలు డిప్యూటీ కమిషనర్(రెవెన్యూ)

పన్నుల వసూళ్లపై వీఎంసీ రెవెన్యూ అధికారులు ఇన్నాళ్లకు కళ్లు తెరిచారు. నిబంధనలకు అనుగుణంగానే పన్నులను విధించారా?లేదా అనే దిశగా చర్యలు చేపట్టారు. నగరంలోని సర్కిల్-2 పరిధిలోని 52, 53 డివిజన్లలోని పలు భవన సముదాయాలకు కొలతలు తీసుకుని రికార్డు చేశారు. బిల్లు కలెక్టర్ల కౌంటర్లతోపాటు ఆస్తి పన్ను మదింపు ప్రక్రియపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గృహాలకు వేసిన పన్ను మదింపులను స్వయంగా పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సుబ్బారావు పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన ప్రదేశాలతోపాటు మారుమూల ప్రాంతాల్లో కూడా పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ప్రాంతాల్లోని ఆస్తులకు తప్పని సరిగా పన్నులు విధించాలని ఆదేశాలు జారీ చేశారు. సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని బిల్ కలెక్టర్ కార్యాలయాలను తనిఖీ చేసి, సిబ్బంది హాజరు, వారి పనితీరు పరిశీలించి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంలో సిబ్బంది పన్ను వసూళ్లపై శ్రద్ధ వహించి, నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం వసూళ్లు పెంచాలని అన్నారు.

సిటీ డైరీ

ర్యాలీ
విషయం: తల్లిపాల వారోత్సవ ర్యాలీ
సమయం: ఉదయం 8 గంటలకు
వేదిక: ఐఎంఏ హాల్

మీజిల్స్ కార్యక్రమం
విషయం: మీజిల్స్ కార్యక్రమం
సమయం: ఉదయం 9 గంటలకు
వేదిక: బిషప్ అజరయ్య స్కూల్

ఈ-ప్రగతి
విషయం: ఈ-ప్రగతి
సమయం: ఉదయం 11 గంటలకు
వేదిక: తుమ్మలపల్లి కళాక్షేత్రం

సత్కారం
విషయం: ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం
సమయం:మధ్యాహ్నం3.30గంటలకు
వేదిక: మునిసిపల్ హైస్కూల్, పటమట

హరికథ
విషయం: నర్తనశాల - హరికథ
సమయం:సాయంత్రం6.30గంటలకు
వేదిక: ప్రభుత్వ సంగీత కళాశాల

పోరంకి, తాడిగడపల్లో అతిక్రమణల తొలగింపు

(ఆంధ్రజ్యోతి, అమరావతి)



పోరంకిలో అనుమతి లేని నిర్మాణాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

విజయవాడ శివారు పెనమలూరు మండలంలోని పోరంకి, తాడిగడప గ్రామాల్లో అనుమతుల్లేకుండా జరిపిన నిర్మాణాలను సీఆర్డీయే అధికారులు సోమవారం కూల్చివేసినట్లు డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ వి.రాముడు తెలిపారు. పోరంకిలో ఒక భవనంపై నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన మూడవ అంతస్థు, మరొక భవనంలో రెండో అంతస్థులో చోటు చేసుకున్న అతిక్రమణలను తొలగించామని, తాడిగడపలో అనుమతుల్లేని ఒక భవనంలోని మూడో అంతస్థును కూడా కూల్చివేశామని వివరించారు. సీఆర్డీయే పరిధి మొత్తంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని సాధించాలన్న లక్ష్యంతోనే అనధికార నిర్మాణాల తొలగింపు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.ప్రసాదరావు, టీపీఎస్ మురళీగౌడ్, సర్వేయర్లు ఎస్.వెంకటేశ్వర్లు, రుషేఖరరావు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు కరుణకుమారి తదితరులు పాల్గొన్నారన్నారు.



పదవీ విరమణ చేసిన సిబ్బందితో నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్

విశ్రాంత ఉద్యోగులు సరదాగా గడపాలి

సీపీ గౌతం సవాంగ్

గుణదల: విశ్రాంత ఉద్యోగులు ఆనందంగా జీవించాలని నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ తెలిపారు. పదవీ విరమణ చేసిన 11మంది పోలీసు సిబ్బంది వీడ్కోలు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీ మాట్లాడుతూ నేటి వరకు ఉద్యోగ బాధ్యతలో అంకిత భావంతో పనిచేసి ప్రజలకు రక్షక భటులుగా పనిచేసిన మీరు రేపటి నుంచి కుటుంబ సభ్యులతో సరదాగా గడపాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు శేష జీవితం ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

వివరాలు: ఎస్.రాములు(ఏఓ.),ఎస్.కె.బాబు(ఓఎస్‌డీ),ఎస్సైలు బి.కృష్ణారావు,డి.జయచంద్రరావు,సి.హెచ్.పవన్‌కుమార్, ఏఎస్సైలు కె.జె.మోహనరావు, ఎమ్.ఎస్.నారాయణ, ఎం.ఎస్.నారాయణ,వై.టి.వి.ఆచార్యులు, ఎ.జానేష్ (హెచ్‌సి), వి.విజయ్‌కుమార్ (హెచ్‌సి)లు పదవీ విరమణ చేయడంతో వీరందరికీ పోలీసుశాఖ నుంచి రావాల్సిన బెనిఫిట్స్‌ను సీపీ అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ జె.బ్రహ్మారెడ్డి,స్పెషల్ బ్రాంచి ఏసీపీ ఎస్.రమేష్‌బాబు,ఏవో రాజాబాస్కర్, విజయవాడ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు సోమయ్య, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై కేయూ వీసీకి వినతి

మచిలీపట్నం-రూరల్:

విద్యార్థుల సమస్యలపై కృష్ణా యూనివర్సిటీ వీసీకి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. డిగ్రీ విద్యార్థులకు చదువు పూర్తయిన వెంటనే ఒరిజినల్ సర్టిఫికేట్లు అందజేయాలని కోరారు. సర్టిఫికేట్లలో తల్లి దండ్రులు, అసలు పేర్లు తప్పుగా ముద్రణ అయితే వాటిని సరిచేయాలని కోరారు. పరీక్షలు, రుసుము, తదితర విషయాలను బోర్డులో అందరికీ తెలిసే పెట్టాలని సంఘ నాయకులు వీసీ కృష్ణారావును కోరారు. విద్యార్థుల సమస్యలను తప్పక పరిష్కరిస్తానని వీసీ విద్యార్థి సంఘ నాయకులు ఎం.సందీప్, సురేష్ తదితరులకు చెప్పారు.

క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తాం

చెన్నుపాటి రామకోటయ్య స్టేడియాన్ని సందర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర



బ్యాడ్మింటన్ కోర్టును పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మేయరు శ్రీధర్

పటమట: పటమట హైస్కూల్ రోడ్డులో ఉన్న చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్‌స్టేడియంలో వసతులు, సౌకర్యాలు కల్పించి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువస్తామని మత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. చెన్నుపాటి రామకోటయ్య స్టేడియం అధ్వానంగా మారింది. ఈ నెల 27వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు కొత్త బల్బులను ఏర్పాటు చేశారు. సోమవారం ఆ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చెన్నుపాటి రామకోటయ్య స్టేడియంను సందర్శించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మేయరు కోనేరు శ్రీధర్, క్రీడా విభాగానికి చెందిన ఉన్నతాధికారులతో కలిసి అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ స్టేడియం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పక్కన ఉన్న హాలులో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. స్టేడియం ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో బాస్కెట్ బాల్ కోర్టును ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

3.5 కోట్ల అంచనా వ్యయంతో.

బ్యాడ్మింటన్ కోర్టులో సింథటిక్ ఫ్లోరింగ్, పై అంతస్థులో రంధ్రాలు పడిన రేకుల స్థానంలో జింక్ షీట్‌లు, సీలింగ్, స్టేడియంలో విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కింగ్ సెల్లార్‌లోకి నీళ్లు రాకుండా మరమ్మతులు చేయడానికి క్రీడా విభాగానికి చెందిన అధికారులు అంచాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయనున్నారు. అందుకు సుమారు 3.5 కోట్ల వ్యయం అవసరం అవుతుందని, నిధులను సత్వరమే మంజూరు చేయించాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మంత్రి రవీంద్రను కోరారు. మరోవైపు మేయరు శ్రీధర్ స్టేడియం అభివృద్ధికి కార్పొరేషన్ నుంచి ప్రపోజల్స్‌ను సిద్ధం చేసి మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళారు. దశల వారీగా పనులు చేపట్టి సత్వరమే క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకు రావాలని మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ రామకృష్ణ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు కోనేరు రాజేష్, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి.రామారావు, మక్కిన హనుమంతరావు, పరుచూరి అజయ్, కంచర్ల రామారావు, గద్దె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పిన్నమనేని వైద్య విద్యార్థులకు ఝాన్సీలక్ష్మి పార్థివదేహం అప్పగింత



పటమట: అమరవాణి నికేతన్ హైస్కూల్ వ్యవస్థాపకులు గుత్తికొండ ఝాన్సీ లక్ష్మి (76) పార్థివ దేహాన్ని సోమవారం వైద్య విద్యార్థుల పరిశోధనకు అందజేశారు. పటమట కెనరా బ్యాంకు వీధిలోని ఆమె స్వగృహం వద్ద ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె, భర్త గుత్తికొండ జగన్మోహనరావుతో కలిసి పటమటలో 1970లో అమరవాణి పాఠశాలను నెలకొల్పారు. ఝాన్సీ లక్ష్మి కొంపల్లి హైస్కూల్‌లో హెచ్ఎంగా పనిచేశారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. సోమవారం ఆమె పార్థివ దేహాన్ని కుటుంబసభ్యులు పిన్నమనేని వైద్య కళాశాల విద్యార్థుల పరిశోధనకు అందజేశారు. మేయరు కోనేరు శ్రీధర్, సీపీఎం నేత సిహెచ్ బాబూరావు, ఐద్వా నాయకులు డి.రమాదేవి, కె. స్వరూపరాణి తదితర ప్రముఖులు ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఎస్ఆర్ఆర్ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ జోషితో ఎంఓయు కుదుర్చుకున్న వెస్టన్ కాలేజీ డైరెక్టర్ కె.దుర్గాప్రసాద్

'వెస్టన్'తో 'ఎస్ఆర్ఆర్' ఒప్పందం

గుణదల: టూరిజంకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచేందుకు వెస్టన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ వారితో ఎంఓయు కుదుర్చుకున్నట్లు ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెలగా జోషి తెలిపారు. కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన ఒప్పంద కార్యక్రమం సందర్భంగా వెలగా జోషి మాట్లాడుతూ పరిశోధనలకు ఊతమిస్తూ, ఎగ్జిబిషన్లు, కార్నివాల్స్, హ్యాపీ సండే కార్యక్రమాల్లో సహాయసహకారాలు అందించుకునే ఉద్దేశ్యంతో ఈ ఎంఓయు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఎంఓయుకు కళాశాలలో హిస్టరీ, టూరిజం విభాగాధిపతులు బాధ్యత వహిస్తారని చెప్పారు. అనంతరం ఒప్పంద పత్రాన్ని వెలగా జోషి, వెస్టన్ కాలేజి ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల డైరెక్టర్ కె.దుర్గాప్రసాద్, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల హిస్టరీ విభాగాదిపతి సుశీలరావులు పరస్పరం అందజేసుకున్నారు.

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిలో శిక్షణ

విద్యాధరపురం: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కొరకు జనశిక్షణా సంస్థాన్ ఆధ్వర్యంలో ఆగస్టులో పలు కోర్సులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు విజయవాడ జన శిక్షణా సంస్థాన్ డైరెక్టర్ వి.శ్రీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీ నుంచి రిఫ్రిజరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్, జామ్, జ్యూస్‌లు, జ్యూట్ బ్యాగులు తయారీ, 3నుంచి స్క్రీన్ ప్రింటింగ్ అండ్ కలర్ డైయింగ్, ఎంఎస్ ఆఫీస్‌లో శిక్షణ ప్రారంభం కానున్నట్లు డైరెక్టర్ తెలిపారు. 4నుంచి ఎలక్ట్రిషియన్, 7 నుంచి కటింగ్ అండ్ టైలరింగ్, బాతిక్ టై అండ్ డై, అద్దాలు కుట్టడం, 8 నుంచి హోమ్ అప్లయన్స్ మెకానిజమ్, 9 నుంచి సర్టిఫికెట్ కోర్సు ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజిలకు తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. 10వ తేదీ నుంచి లైట్ మోటర్ వెహికల్ డ్రైవింగ్, డీటీపీ, 16 నుంచి హోమ్ క్రాఫ్ట్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, జరీ, జర్ధోసి అండ్ ఆరీవర్క్, పేపరు బ్యాగ్స్ అండ్ ఎన్వలప్స్ తయారీ, పుట్టగొడుగుల తయారీలలో శిక్షణ తరగతులు జరుగుతాయని వివరాలకు 0866-2470420 ఫోన్‌ను సంప్రదించాలని డైరెక్టర్ వి.శ్రీనాథ్ కోరారు.

చైనా వస్తువులు బహిష్కరించండి

బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ

విజయవాడ సెంట్రల్: దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని యువత చైనా వస్తువులను కొనడం ఆపివేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. బీజేపీ నగర శాఖ ఆధ్వర్యంలో సోమవారం చైనా వస్తువుల అమ్మకాలకు వ్యతిరేకంగా నగరంలో ర్యాలీ జరిగింది. ర్యాలీ అనంతరం లెనిన్ సెంటర్‌లో బీజేపీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ చైనా వస్తువులను బహిష్కరించాలని తాము చేపట్టిన ఉద్యమానికి ప్రజలందరూ సహకరించాలని, ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

● అదిరే కళాక్షేత్రం...



బెజవాడలోని సంగీత నృత్య కళాశాల ఆవరణలో అత్యాధునిక కళాక్షేత్రం రూపుదిద్దుకోనుంది. ప్రస్తుతం ఈ కళాశాల నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఎకరం విస్తీర్ణంలోని భవన సముదాయాన్ని మినహాయించి మిగిలిన మూడు ఎకరాల్లో రూ.10 కోట్లతో కళాక్షేత్రం ఏర్పాటు చేసేందుకు పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రణాళికలను సిద్ధం చేసింది.







మనకూ ఓ ట్యాంక్ బండ్...

● అవకాశం ఉన్నా దృష్టిపెట్టే వారేరీ ● మొక్కలు నాటారు.. సంరక్షణే లేదు ● నాటిన మొక్కలను తొలగిస్తున్న చిరు వ్యాపారులు ● పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు ● అధికారులు దృష్టి పెడితే మరో ట్యాంక్ బండ్



బీఆర్టీఎస్ రోడ్డులో కాల్వ ఒడ్డు



బీఆర్టీఎస్ రోడ్డు కాల్వ ఒడ్డున ఆక్రమణలు



కూలిపోయిన ట్రీగార్డు

మధురానగర్ : హైదరాబాద్.. ట్యాంక్‌బండ్... అనగానే గుర్తుకొచ్చేది అక్కడ హుస్సేన్ సాగర్‌కు పక్కనే ఉన్న స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, పండితులు, రాజులు, చక్రవర్తులు, రాజకీయ నాయకుల విగ్రహాలు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు మనకు కూడా ఆ ప్రాంతం అంటే అంత అభిమానం ఉండేది. నవ్యాంధ్ర ఏర్పడి రాజధానిగా మారిన మన నగరంలో అలాంటి ట్యాంక్‌బండ్ మనకూ కావాలని అనిపిస్తోంది కదూ

మనకు అలాంటి ప్రాంతం ఉంది కానీ

మనకు కూడా అలాంటి ప్రాంతం ఉంది .. అదెక్కడంటే బీఆర్టీఎస్ రోడ్డులోని వంతెన నుంచి గుణదల పడవల రేవు వరకు దాదాపు ఆర కిలోమీటరు మేర ఉన్న రైవస్ కాల్వ ఒడ్డును అందుకు అనుగుణంగా తీర్చిదిద్దవచ్చు. కానీ అక్కడ ఆక్రమణలు చోటు చేసుకుని రోజు రోజుకు విస్తరిస్తున్నాయి.

ఏడాది క్రితం

సరిగ్గా సంవత్సరం క్రితం ఎంపీ కేశినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే బొండా ఉమా, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, స్థానిక కార్పొరేటర్లు ప్రజల్లో మొక్కల పెంపకంపై అవగాహన పెరగాలనే ఉద్దేశ్యంతో బీఆర్టీఎస్ రోడ్డులో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. వాటికి సంరక్షణ కోసం ట్రీగార్డులనుకూడా ఏర్పాటు చేయించారు. వాటికి నీరు పోసి పెంచాల్సిన వీఎంసీ ఉద్యాన శాఖాధికారులు వాటిపైపు కన్నెత్తి చూడలేదు.

మొక్కలు తీశారు.. పాగా వేశారు

బీఆర్టీఎస్ రోడ్డులో నేతలు మొక్కలు నాటిన ప్రాంతంలో ఇపుడు బడ్డీలు, చిరు వ్యాపారులు, నూడిల్స్ బండ్లు ప్రత్యక్షమయ్యాయి. వీరు అక్కడ మొదట డేరా వేయడం తర్వాత స్టాల్స్‌గా ఏర్పాటు చేస్తున్నారు. వీటికోసం వారు ట్రీగార్డులను, మొక్కలను తొలగించేస్తున్నారు

ఇలా చేస్తే బాగుంటుంది

బీఆర్టీఎస్ వంతెన నుంచి పడవల రేవు వరకు ఉన్న స్థలంలో మొక్కలు నాటిన ప్రాంతంలో ఆక్రమణలను తొలగించి మొక్కల చుట్టూ కార్పెట్ గడ్డి పెంచవచ్చు.

పాదచారులు విశ్రాంతి తీసుకోవడానికి అక్కడక్కడ సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయవచ్చు. హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్‌లా ప్రముఖల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలా చేస్తే ఈ ప్రాంతం ఆహ్లాదంగా ఉండటమే కాదు.. చెంతనే ట్యాంక్‌బండ్ ఉన్నట్టే.

అబ్బో... ఎండ!



బెజవాడ అంటేనే భగభగలు.. రుతువులు, మాసాలు, కార్తెలతో సంబంధం లేకుండా సూరీడు మండి పోతుంటాడు. వర్ష రుతువులోను ఎండ వేడి మంటెత్తించింది. సౌకుమార్యులకు చున్నీనే రక్షణ మరీ

- ఫొటో : సాంబ

● కొత్త వాహనాలొచ్చాయ్...



మృతదేహాలను తరలించేందుకు ప్రభుత్వ ఆసుపత్రికి చేరిన మహా ప్రస్థానం

ఇ-ఆఫీసుపై నిర్లక్ష్యం సహించం

● అధికారులతో కలెక్టర్ సమీక్ష

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

ఇ-ఆఫీస్ నిర్వహణపై నిర్లక్ష్యం తగదని కలెక్టర్ లక్ష్మీకాంతం హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం సందర్భంగా జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలు ఇ-ఆఫీస్ అమలు చేయాలన్నారు. ప్రతి ఫైలు ఇ-ఆఫీస్ ద్వారానే రావాలని, మాన్యువల్‌గా పంపవద్దని ఆదేశించారు. దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను గుర్తిస్తామన్నారు. రెవెన్యూశాఖతో పాటు ఎంపీడీవోలు ఇ-ఫైల్స్ అమలులో మెరుగ్గా ఉన్నారని, మిగతా శాఖలు దృష్టి పెట్టాలన్నారు. కొన్నిశాఖలు జీరోలో ఉన్నాయని, తక్షణం స్పందించక పోతే చర్యలు ఉంటాయన్నారు. జిల్లాలో ఇ-ఆఫీస్ అమలు నూరుశాతం జరగాలన్నారు. కోటి మొక్కలు నాటడానికి కృషి చేసిన డిఎఫ్‌వోతో పాటు పూడికతీత పనుల్లో ముందంజలో ఉన్న ఇరిగేషన్ శాఖ అధికారులకు అవార్డు ఇస్తామన్నారు. కూలీల రోజు వేతనాన్ని రూ. 130 నుంచి రూ.150కు చేయాలన్నారు. ఆగస్టు 5న జిల్లా అధికారులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 7 నుంచి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.


పట్టిసీమ నీరు చివరి భూములకు చేరాలి

పట్టిసీమ నుంచి జిల్లాకు 8 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామని, ఈ నీరు చివరి భూములకు సక్రమంగా చేరేందుకు ఆర్డీవోలు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా అధికారులతో మాట్లాడుతూ పట్టిసీమ నీటి పంపిణీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. వారాబందీ పద్ధతిలో కాలువలను పరిశీలిస్తూ అవసరమైన చోట మోటారు పంపు సెట్లను ఏర్పాటు చేయాలన్నారు. పరిస్థితిని బట్టి రెయిన్ గన్స్ వినియోగించాలన్నారు. మీ సేవలో పెండింగ్ దరఖాస్తులు ఉండకూడదన్నారు. పెండింగ్ ఉన్న అధికారులపై జరిమానా విధించేలా చర్యలు చేపట్టబోతున్నట్టు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో నీటిపన్ను వసూళ్ల నామ మాత్రంగా జరుగుతున్నాయన్నారు. రూ.40 కోట్లకు రూ.6 కోట్లు మాత్రమే వసూలు చేశారన్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో జేసీ గంధం చంద్రుడు, జెసి-2 మార్కండేయులు, ఇన్‌చార్జి డీఆర్వో వేణుగోపాలరెడ్డి, ఆర్డీవో సాయిబాబు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

ఉంగుటూరు: మానికొండకు చెందిన పలువురికి సీఎం సహాయనిధి మంజూరు పత్రాలను సోమవారం గ్రామ సర్పంచ్ గోగినేని కృష్ణబాబు గ్రామపార్టీ అధ్యక్షుడు యలమర్తి రాజు అందజేశారు.



మద్యం షాపు తొలగించాలని ధర్నా

హనుమాన్‌జంక్షన్: స్థానిక నూజివీడు రోడ్డులో నూతనంగా ఏర్పా టు చేస్తున్న మద్యం షాపును తొలగించాలని కోరుతూ సోమవారం మహిళలు ధర్నాకు దిగారు. స్థానిక శ్రీనివాసాకల్యాణ మండపం సమీపంలోని మద్యం షాపు నిర్మాణానికి నిర్వాహకులు సన్నాహాలు చేస్తుండగా ఆ ప్రాంత మహిళలు అక్కడికి చేరుకుని షాపు తొలగించాలని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్సై విజయ్ కుమార్ అక్కడికి చేరుకున్నారు. మద్యంషాపు నిర్వాహకులతో మాట్లాడారు. మహిళలు పట్టుబట్టడంతో మద్యం దుకాణాన్ని మూసివేయించారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు

బాపులపాడు మండలం మడిచర్లలో బెల్టుషాపు నిర్వహిస్తున్న పామర్తి వెంకటేశ్వరరావును జంక్షన్ ఏఎస్సై పి.వెంకటేశ్వరరావు అదుపులోకి తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా వట్లూరులోని ఓ మద్యం దుకాణం నుంచి మద్యం బాటిల్స్ తీసుకు వచ్చి గ్రామంలో విక్రయిస్తున్నాడు. సమాచారం మేరకు ఏఎస్సై బెల్టుషాపు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి ఎనిమిది క్వాటర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు.

బాపులపాడులో డ్రెయినేజీలకు మోక్షం

హనుమాన్‌జంక్షన్: మండల కేంద్రమైన బాపులపాడులో ఎంతోకాలంగా అపరి ష్కృతంగా ఉన్న డ్రెయినేజీ సమస్యకు సర్పంచ్ కాకాని అరుణ ఎట్టకేలకు మోక్షం కల్పించారు. దాదాపు 20 రోజులుగా సర్పంచ్ కాకాని అరుణ, ఉపసర్పంచ్ కాకాని బాబులు స్వీయ పర్యవేక్షణలో చప్టా డ్రెయినేజీలలో పూడికతీత పనులను ముమ్మరంగా చేయిస్తున్నారు.

వార్డుల్లోని డ్రెయిన్‌తో పాటు జాతీయ రహదారికి ఇరు వైపుల ఉన్న ప్రధాన డ్రెయిన్‌లో పూడిక తొలగింపు కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు.




సీఎం సహాయనిధి అందజేత

పి నైనవరం (విజయవాడ రూరల్) : పి నైనవరం గ్రామా నికి చెందిన గంపా నిర్మల శస్త్ర చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.45 వేలు ఆర్థిక సహాయం చెక్కును కుందావారి కండ్రిక కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పీ అంజనరావు సోమవారం అందజేశారు. కడుపులో గడ్డను తొలగించేందుకు ఆపరేషన్ అవసరం కావటంతో నిర్మల ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ద్వారా సీఎం సహాయనిధికి ప్రతిపాదనలు పంపించారు. విడుదలైన రూ. 45 వేలును పి నైనవరంలోనే ఆమెకు సొసైటీ అధ్యక్షుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బెజవాడ రామకృష్ణ పాల్గొన్నారు.

నిడమానూరు సర్పంచ్ దామర్ల రాజీనామా

రెండు గంటల్లోనే తిరస్కారం


గుణదల: నిడమానూరు గ్రామ సర్పంచ్ దామర్ల కోటేశ్వరరావు రాజీనామా వ్యవహారం ఓ హైడ్రామాలా కొనసాగుతుంది. ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి రాజీనామా చేయనున్నట్లు వెల్లడించిన విషయం విదితమే. ఇదిలా ఉండగా తన రాజీనామా పత్రాన్ని సమర్పించేందుకు డీఎల్‌పీవో కార్యాలయానికి సోమవారం వెళ్లగా అక్కడ సిబ్బంది మొదట రాజీనామా పత్రాన్ని తీసుకునేందకు అంగీకరించలేదు. సర్పంచ్ పట్టుబట్టడంతో సీనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణ విశాలాక్షి రాజీనామా పత్రాన్ని తీసుకుని ఎకనాలెడ్జ్‌మెంట్‌కూడా ఇచ్చారు. రెండు గంటల వ్యవధిలోనే రాజీనామా పత్రాన్ని తిరస్కరిస్తున్నట్లు తెలిపారు.



పాఠశాలను అభివృద్ధి చేస్తా

హనుమాన్‌జంక్షన్ రూరల్: పాఠశాల అభివృద్ధి చేస్తాం అవకాశం ఇవ్వండి అంటూ పాఠశాల పూర్వపు విద్యార్థి అధికారులకు వినతిపత్రం అందించారు. సోమవారం బాపులపాడు మండలం కొత్తమల్లవల్లి గ్రామానికి చెందిన మాజీ కో- ఆప్షన్ సభ్యుడు షేక్‌తానీషా మండల పరిషత్ అధికారులకు వినతిపత్రాన్ని అందించారు.









విజయవాడ ● మంగళవారం 1 ఆగస్టు 2017





టీడీపీ నేత గోగినేని మృతి

పురుషోత్తపట్నం(గన్నవరం)



పురుషోత్తపట్నం గ్రామ ప్రముఖుడు, టీడీపీ నేత గోగినేని వెంకట సుబ్బయ్య చౌదరి(70) సోమవారం తెల్లవారు జామున కన్నుమూశారు. చుట్టు ప్రక్కల నాలుగు గ్రామాలకు పెద్దగా వ్యవహరించి అందరి మన్ననలను అందుకున్నారు. ఆయన భౌతిక కాయాన్ని కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ చెరుకూరి రామ్మోహనరావు, వైస్ ఎంపీపీ గొంది పరందామయ్య, సర్పంచ్‌లు కొడాలి వెంకటేశ్వరరావు, ఏగి సరోజిని, నల్లూరి సత్యవతి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎంవి ఎల్ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్, నాయకులు కొమ్మినేని పార్ధసారధి, కంఠమనేని శ్రీనివాసరావు, కోటగిరి జగన్నాధరావు, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.


పశుపోషకులకు గోవులు అప్పగింత

కొండపావులూరు(గన్నవరం)

మండల పరిధిలోని కొండపావులూరు గోశాలలో ఉన్న ఆవులను పశుపోషకులకు సోమవారం అందజేశారు. జిల్లాలోని పలు గ్రామాల నుండి పశుపోషకులు వచ్చారు. వారికి నచ్చిన ఆవులను తీసుకువెళ్ళారు. 152 ఆవులు, దూడలకు గాను 76 ఆవులను, దూడలను పంపిణీ చేశారు. డాక్టర్ రెడ్డెమ్మ ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగింది. ఆవులను పరీక్షించి మందులు అందజేశారు.







దాడికి పాల్పడ్డ ఇద్దరిపై కేసు

పెనమలూరు: స్వల్ప విషయమై వ్యక్తిపై దాడికి పాల్పడ్డ ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పెనమలూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన చింతపల్లి నరేష్ మద్యం తాగి అందరిని దుర్భాషలాడుతుంటాడు. ఇది మంచి పద్ధతి కాదని అదే ప్రాంతానికి చెందిన కొప్పుల రాహుల్, నరేష్ సోదరుడైన ప్రతాప్‌కు తెలిపాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.

దీంతో రాహుల్‌పై ప్రతాప్ అతని స్నేహితుడు రవి కలిసి దాడి చేసి గాయపర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ కమల్‌రాజ్

180 మందికి వైద్య పరీక్షలు

ఉయ్యూరు: స్థానిక పదో వార్డు వాటర్ ట్యాంకు రోడ్డులో యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ బి.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జయ డయాబెటిస్ సెంటర్ అధిపతి డాక్టర్ కమల్‌రాజ్, వైద్య సిబ్బంది 180 మందికి వైద్య పరీక్షలు చేశారు. డయాబెటిస్ వ్యాధి గురించి వివరించి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. డెంగ్యూ, ఇతర వ్యాధులు సోకకుండా మందులు అందజేశారు. ట్రస్టు సభ్యులు ఎ.చిరంజీవి, కె.దుర్గాప్రసాద్, మోహనరావు, డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మురుగు కాలువలో పూడిక తీస్తున్న సిబ్బంది

మురుగు కాలువలో పూడికతీత

కానూరు (పెనమలూరు రూరల్): కానూరు తూర్పు వైపున కొత్త ఆటో నగర్ వైపునకు వెళ్లే మురుగు కాల్వలో సోమవారం పూడికతీత పనులు చేపట్టారు. అనంతరం కానూరు ప్రధాన రహదారి పక్కన చెత్త గుట్టలను తొలగించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. పనులను కార్యదర్శి అప్పల నరసమ్మ పర్యవేక్షించారు.


సుబ్రహ్మణ్యేశ్వరరావు రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న కొమ్మలు

ఇష్టారాజ్యంగా చెట్ల కొమ్మలు నరికివేత

పటమట: అయ్యప్పనగర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు రోడ్డులో ఉన్న వేపచెట్టు కొమ్మల్ని కొంతమంది అధికారులను సంప్రదించకుండా నరికించడంతో స్థానికంగా భయాందోళనకు గురిచేసింది. కొమ్మలు నరికే క్రమంలో రహదారి పక్కనున్న విద్యుత్ తీగలపై పడడంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు వచ్చాయి. దీంతో కొమ్మను నరికిన వ్యక్తి చెట్టు నుంచి కిందకు దూకి పరుగు పెట్టాడు. ఒక్కసారిగా నిప్పులు చెలరేగి పెద్ద శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు భయాందోళన చెందారు.

అయ్యప్పనగర్ కాలనీ అధ్యక్షుడు గుళ్లపల్లి వెంకటేశ్వరరావుకు సమాచారం తెలిసి సంఘటనా స్థలానికి చేరుకుని కొమ్మలు నరికిన వారిని మందలించారు. విద్యుత్ శాఖ ఏఈ సతీష్‌కు ఫిర్యాదు చేశారు. వేలాడుతున్న చెట్టు కొమ్మ కిందకు ఎవరూ రావద్దని స్థానికులను కోరారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి వేలాడుతున్న కొమ్మలను తొలగింపజేశారు.

సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు

ఉయ్యూరు: పట్టణంలో పారిశుధ్యం, మురుగు కాల్వల్లో పూడికతీతపై పలువురు కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు. నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమా వేశం సోమవారం జరిగింది. వార్డుల్లో పారిశుధ్య పరిస్థితి, మురుగు కాల్వల్లో సిల్ట్ తొలగింపునకు తీసుకున్న చర్యలపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డుల్లో చెత్త తొలగించకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారన్నారు.

మురుగు కాల్వల్లో సిల్ట్ తీసే పనిని నామినేషన్ పద్ధతి కాకుండా టెండర్లు పిలవాలని కౌన్సిలర్లు టి.జ్యోతి, కె.వెంకట లక్ష్మి, పి.రోజామణి, పి.సుధారాణి, ఎ.ఖుద్దూస్, ఆదిలక్ష్మి, బి.కళ్యాణి, టి.పద్మ, కో - ఆప్షన్ సభ్యులు ఎ.నజీర్, జె.గుర్నాథం కోరారు. ఈ మేరకు డీసెంట్ నోట్‌ను అందజేశారు. కుళాయిల ద్వారా మురుగునీరు వస్తుందని ఎ.ఆదిలక్ష్మి, పి.సుధారాణి సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. పారిశుధ్య సమస్య లేకుండా చూడాలని వైసీపీ ఫ్లోర్ లీడర్ వి.శ్రీనివాస ప్రసాద్, బి.నాగరాజు, జి.రాంబాబు విజ్ఞప్తి చేశారు. డివైడర్, విద్యుత్ స్తంభాలకు రంగుల కోసం చేసే ఖర్చు పట్టణంలో సమస్యలు పరిష్కరించేందుకు వినియోగించాలని పలువురు చైర్మన్‌కు విన్నవించారు. త్వరలో పారిశుధ్య సమస్య పరిష్కరిస్తామని కమిషనర్ శేఖర్‌రావు హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ టి.శ్రీనివాస బాబు తదితరులు పాల్గొన్నారు.


సమస్యలపై అధికారులను నిలదీస్తున్న మహిళా కౌన్సిలర్లు

మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

మొగల్రాజపురం : మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. కార్పొరేషన్ మెప్మా సహకారంతో నిర్వహించిన కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 114 మంది మహిళలకు ఏడో డివిజన్ బందిలదొడ్డి వద్ద జరిగిన కార్యక్రమంలో కుట్టుమిషన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని పేదరికం లేనిదిగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని గుర్తు చేస్తూ వాటిని వివరించారు. అందులో భాగంగా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో సీఎం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారికి బ్యాంకు రుణాలు ఇప్పించారన్నారు. టైలరింగ్ ద్వారా ప్రతి మహిళ నెలకు రూ.10 వేల వరకు సంపాదించుకునేలా కుట్టు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ డివిజన్‌ను అన్ని రకాలుగా మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. క్రీస్తురాజపురం రోడ్డు అభివృద్ధికి ఇప్పటికే రూ.7 కోట్లు కేటాయించారని గుర్తుచేశారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ దొమకొండ జ్యోతి, డివిజన్ అధ్యక్షుడు అన్నే వీరభోగ వసంతరాయలు, కార్యదర్శి పటమట సతీష్ చంద్ర, అర్బన్ నేతలు వడ్లమూడి సంపత్, రవి, నాగుమోతు రాజా, గుమ్మడి గురుప్రసాద్, వేగే వెంకటేశ్వరరావు, కరుణకుమారి పాల్గొన్నారు.


బార్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న మహిళలు

నివాసాల మధ్య బార్ ఏర్పాటు తగదు

● ఏపీఐఐసీ కాలనీ మహిళల ధర్నా

ఆటోనగర్: జనావాసాల మధ్య బార్ ఏర్పాటు చేయడం అనాగరికమని ఏటీపీ మాజీ అధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరరావు అన్నారు. ఏపీఐఐసీ కాలనీ ఆర్చి ఎదురుగా బార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండడంతో మహిళలు సోమవారం ధర్నా చేశారు. ఏపీఐఐసీ కాలనీ, రఘు గార్డెన్స్ ప్రాంతాలు ప్రశాంతతకు మారుపేరని, అక్కడ బార్ ఏర్పాటు చేస్తే మందు బాబుల ఆగడాలు, అలజడులు పెరుగుతాయన్నారు. బార్ ఏర్పాటు చేస్తే మహిళలు రోడ్డుపై నడవలేని పరిస్థితి ఉంటుందన్నారు. బార్ ఏర్పాటుకు అధికారులు అనుమతులు నిరాకరించాలని కోరారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో బార్ ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాలో నాగమణి, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, నారాయణమ్మ, వనజాక్షి, సుధ, దుర్గా, పార్వతి, రూప, గౌరమ్మ, నరసింహారావు పాల్గొన్నారు.


ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, విద్యార్థులు

తట్టు, పొంగు నివారణకు వ్యాక్సిన్ వేయించండి

పెనమలూరు: పిల్లల్లో తట్టు, పొంగు నివారణకు వ్యాక్సిన్ పంపిణీ చేయనున్నామని ఎంపీడీవో జె.విమాదేవి తెలిపారు. పెనమలూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, విద్యార్థులు సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో 38331 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ నెల నాలుగు నుంచి నెలాఖరు వరకు ప్రతి పాఠశాలలో విద్యార్థులందరికీ అందించనున్నామని ఆ తరువాత ఇంటింటికీ తిరిగి వ్యాక్సిన్ అందిస్తామన్నారు. ఏఎన్ఎంతో మరో ముగ్గురు సభ్యులు కలిసి ఒక టీమ్‌గా వెళ్తారన్నారు. ఈ వ్యాక్సిన్‌తో పిల్లల్లో తట్టు, పొంగు చర్మ వ్యాధులను అరికట్టవచ్చన్నారు.


ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు సమస్యలు వివరిస్తున్న ఐలా చైర్మన్ సుంకర

తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టండి

● ఏపీఐఐసీ జడ్‌ఎంకు ఐలా చైర్మన్ వినతి

ఆటోనగర్: జవహర్ ఆటోనగర్‌కు తాగునీరు సరఫరా చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎర్నేని శరత్‌బాబుకు ఐలా చైరన్ సుంకర దుర్గాప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఏపీఐఐసీ కార్యాలయంలో జడ్‌ఎంను ఐలా చైర్మన్ తన పాలకవర్గంతో సోమవారం కలిసి ఆటోనగర్‌లో పెడింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై చర్చించారు. డ్రెయిన్లు, ఎల్ఈడీ వీధి దీపాలు తదితర అంశాలపై చర్చించారు. ఆటోనగర్‌కు కృష్ణా జలాలు సరఫరా చేసేందుకు పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిందని, సాంకేతిక సమస్యల కారణంగా తాగునీరు సరఫరా కావడం లేదని సుంకర తెలిపారు. దీనిపై స్పందించిన జడ్‌ఎం వెంటనే సరఫరాకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐలా కార్యదర్శి అన్నే శివనాగేశ్వరరావు, పీఆర్వో దోనే శ్రీనివాసరావు, సభ్యులు దినకరరావు, నాయిబ్ రసూల్ పాల్గొన్నారు.

ఆస్తి కోసం తల్లిపై కొడుకు, స్నేహితుడు దాడి

తాడిగడప (పెనమలూరు): ఉమ్మడి ఆస్తిని తన పేరిట రాసి ఇవ్వాలని తల్లిపై కొడుకు అతని స్నేహితుడు దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన తాడిగడ పలో జరిగింది. గ్రామానికి చెందిన కొల్లిపర రమాదేవికి ఉమ్మడి ఆస్తి ఉంది. ఆమెకు ముగ్గురు సంతానం కాగా విదేశాల్లో ఉంటున్నారు. ఒక కుమారుడు కొల్లిపర రవికుమార్ తాడిగడప వచ్చి ఆస్తి అమ్మి తనకు అందించాలంటూ తల్లితో గొడవ పడ్డాడు. దీంతో ఆమె నిరాకరించడంతో రవికుమార్ అతని స్నేహితుడు బి.కె.శ్రీనివాస్ కలిసి దాడి చేసి పారిపోయారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్యంపై పంచాయతీ నిర్లక్ష్యం

ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు కానూరు గ్రామస్థుల ఫిర్యాదు

కానూరు (పెనమలూరు): గ్రామంలో పారిశుధ్యం లోపించిందని, రోజుల తరబడి చెత్తాచెదారం పేరుకుపోయినా తొలగించడంలో పంచాయతీ నిర్లక్ష్యం వహిస్తుందని కానూరు గ్రామస్థులు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. కానూరులో డీఎన్ఆర్ కాలనీలో ఎమ్మెల్యే సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఇంటికెళ్లిన ఒక్కటే మాట వినిపించింది. పారిశుధ్యంపై పంచాయతీ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని నాలుగు రోజులైనా చెత్తా చెదారం తొలగించటం లేదని ప్రజలు ఆవేదన చెందారు. వెంటనే ఎమ్మెల్యే కార్యదర్శిని పిలిపించి పారిశుధ్య కార్మికులను రప్పించి చెత్తాచెదారాన్ని దగ్గరుండి తరలించారు. డ్రెయినేజీ వ్యవస్థ బాగోలేదని, మురుగు దుర్వాసనతో బతకలేకపోతున్నామని, దోమల సమస్య అధికంగా ఉందని పంచాయతీ వారు నివారణ చర్యలు చేపట్టి ఏళ్లు గడుస్తున్నాయని ఫిర్యాదు చేశారు. దీంతో కార్యదర్శి అప్పల నర్సమ్మపై ఎమ్మెల్యే మండిపడ్డారు. కానూరులో ఎక్కడ చూసినా ఇదే సమస్య పరిష్కరించ లేరా? అంటూ ప్రశ్నించారు. వెంటనే చర్యలు చేపడతామని ఆమె సమాధానమిచ్చారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్, అన్నే శ్రావణ్, బొగ్గవరపు శ్రీనివాసరావు, బొర్రా కృష్ణ, బన్నీ, అంగిరేకుల మురళీ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు సమస్యలు తెలుపుతున్న గ్రామస్థుడు

ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లతో చిక్కులు తెచ్చుకోవద్దు

చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ భూపాల్‌రెడ్డి

చిట్టినగర్ : ఖాళీ చెక్కులు, ఖాళీ ప్రామిసరీ నోటులతో చిక్కులు తెచ్చుకోవద్దని చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఒ.భూపాల్‌రెడ్డి అన్నారు. చిట్టినగర్ నగరాల మహాలక్ష్మి దేవస్థానంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉంటే కొన్ని కేసులు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. ప్రజలు అప్పు విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉచిత న్యాయ సలహా కేంద్రాలను, మండళ్లను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఒకప్పుడు నాయవ్యవస్థ నాలుగు గోడల మధ్య ఉండేదని, ప్రసుత్తం న్యాయ సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. లోక్ అదాలత్‌ల ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. కొత్తపేట సీఐ దుర్గారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయన్నారు.

బ్యాంక్‌ల నుంచి ఫోన్ చేస్తున్నామని, మీ ఏటీఎం పిన్ నెంబర్ అడిగి మోసాలు చేస్తారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భార్యభర్తల మధ్య వచ్చే గొడవలను సాధ్యమైనంత వరకు పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు(పీసీ), ఆలయ కమిటీ ఛైర్మన్ బేసికంఠేశ్వరుడు, గౌతమ్ విద్యాసంస్థ అధినేత ఎన్.సూర్యారావు, చింతాడ రాము తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ భూపాల్‌రెడ్డి

ఇద్దరు పాత నేరస్థుల అరెస్టు

పాయకాపురం : గంజాయి కలిగి ఉన్న ఇద్దరు పాత నేరస్తులను పాయకాపురం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వాంబేకాలనీలో కన్నీరు ఆంజనేయులు(20) నివసిస్తున్నాడు. ఇతనిపై గతంలో పలు కేసులు ఉన్నాయి. కాలనీలో గంజాయి అమ్ముతున్నాడనే సమాచారంతో పాయకాపురం పోలీసులు దాడిచేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

మరో కేసులో ..

వాంబేకాలనీకి చెందిన పాత నేరస్తుడు ఏ శోభనాద్రి(28) ఇటీవల ప్రకాష్‌నగర్ ప్రాంతానికి మకాంమార్చి గంజాయి విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని కేజీ గంజాయిని స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసి అరెస్టు చేశారు.

పనులు చేసేదెన్నడో.. పూడ్చేదెప్పుడో..

వన్‌టౌన్ : మురుగు, వర్షం నీటితో నిండుతున్న కాల్వ మరమ్మతుల కోసం కార్పొరేషన్ అధికారులు ఆ ప్రాంతాన్ని తవ్వేసి.. వదిలేశారు. రథం సెంటర్ సమీపంలో డ్రెయిన్ సక్రమంగా లేదు. దుర్గగుడి మల్లికార్జున కొండ ప్రాంతం నుంచి దీనిలోకి మురుగునీరు వస్తుంది. అయితే కొద్దిపాటి వర్షానికి ఇక్కడ మురుగు పొంగి రోడ్డుపైకి వస్తోంది. దీంతో దుర్గమ్మ భక్తులు ఇబ్బంది పడుతున్నారు. సుమారు పది రోజుల క్రితం కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు ఈ సమస్యను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు. అభివృద్ధి పనుల్లో భాగంగా కాల్వను తవ్వేశారు. తర్వాత పనులు జరగకపోవడంతో ఇటీవల కురిసిన వర్షానికి మురుగు, వాన నీటితో కాల్వ నిండిపోయింది. ఇక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. అవి కాల్వలో పడిపోయాయి. ఈ సమస్యను సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని పలువురు స్థానికులు, వాహనచోదకులు, పాదచారులు ఆరోపిస్తున్నారు.


రథం సెంటర్‌లో తవ్వి వదిలేశారు

పూర్ణానందం పేటలోని లక్ష్మణరావు వీధిలోని మొదటి అడ్డరోడ్డుపై మురుగు



హలో లక్ష్మణా...

పూర్ణానందంపేట(పాతరాజరాజేశ్వరి పేట) : పూర్ణానందంపేటలోని ప్రజలు మురుగు సమస్యలతో సతమతమవుతున్నారు. పేటలోని లక్ష్మణరావు వీధిలో హోటళ్ల వల్ల ఇక్కట్లు ఎదురవుతున్నాయి. హోటళ్ల నుంచి నేరుగా వచ్చే మురుగు.. సైడు డ్రెయిన్లకు కలిపి ఉంటుంది. కాల్వలు అంతంతమాత్రంగా ఉండటంతో రోడ్లపైకి మురుగు చేరుతోంది. దీంతో భరించలేని దుర్వాసన వస్తోంది. వాహనాలు వెళ్లినప్పుడు మురుగు చింది పాదచారులపై పడుతోంది.

అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


బార్బర్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న మంచినేని పరమేష్

బార్బర్ దుకాణం అందజేత

పోరంకి (పెనమలూరు): పేదలకు ఏ కష్టమొచ్చినా మంచినేని చారిటీస్ అండగా ఉంటుందని మంచినేని వెంకటరత్నం చారిటీస్ ఛైర్మన్ మంచినేని పరమేష్ పేర్కొన్నారు. పోరంకికి చెందిన నిరుపేద క్షౌర వృత్తిదారుడికి రూ.14 వేలు విలువైన బార్బర్ దుకాణాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకుడు బొర్రా కృష్ణ పాల్గొన్నారు.

'గౌతమ్‌నంద'లో అభ్యంతరకర వ్యాఖ్యలు తొలగించాలి

ఉయ్యూరు: గౌతమ్‌నంద సినిమాలో నాయీబ్రాహ్మణులను కించపరిచే విధంగా ఉన్న వ్యాఖ్యలను తొలగించాలని నందనాయీ బ్రాహ్మణ యువసేన జిల్లా అధ్యక్షుడు మంచికంటి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వణుకూరు సురేష్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గౌతమ్‌నంద చిత్రంలో నటుడు గోపీచంద్ ఓ సన్నివేశంలో మంగళ పనులు కూడా ఈ మధ్య మంగళకరంగా చేస్తున్నారంటూ ఎద్దేవాగా మాట్లాడే డైలాగు సరికాదన్నారు. సినిమా లో అభ్యంతరకర వ్యాఖ్య నాయీ బ్రాహ్మణుల మనోభావాలను కించపరిచే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోపీచంద్ డైలాగును తొలగించి నాయీ బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు.

గోసాలలో మీ ఇంటికి - మీ భూమి సభ నేడు

గోసాల (పెనమలూరు): మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమాన్ని గోసాల పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు. రైతులు ఎలాంటి భూముల సమస్యలైనా పరిష్కరించుకోవచ్చన్నారు. రైతుల సమస్యల పరిష్కార వేదికగా గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. రైతులు గ్రామ సభలకు వచ్చేటప్పుడు భూమి పత్రాలు తీసుకొని హాజరవ్వాలని కోరారు.



మండలి సభ్యులతో విద్యార్థినులు

భారత మహిళా మండలి సేవలు అభినందనీయం

విజయవాడ, సెంట్రల్ : భారత మహిళా మండలి సేవా కార్యక్రమాలు అభినందనీయమని 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి అన్నారు. గవర్నర్‌పేట అప్సర థియేటర్ సెంటర్.. భారత మహిళా మండలిలో సోమవారం మండలి ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పి.అనురాధ ఆధ్వర్యాన పేద, మెరిట్ విద్యార్థినులకు లక్ష రూపాయల స్కాలర్‌షిప్‌ల చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళల ఎదుగుదలకు మహిళా మండలి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. అనంతరం ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు కుట్టుమెషిన్లు, వ్యాధి పీడితులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో భారత మహిళా మండలి ప్రెసిడెంట్ వి.అనురాధ, వైస్ ఛైర్మన్ అరుణబోస్, ఎ.రత్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
విజయవాడ పశ్చిమ
4
మంగళవారం 1 ఆగస్టు 2017
విద్యాధరపురం | చిట్టినగర్ | వన్‌టౌన్ | కేదారేశ్వరపేట | పాతరాజరాజేశ్వరిపేట | కబేళా



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ మంగళవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న మంగళవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

ఇలా వదిలేశారు



ఐరన్‌యార్డు ఊర్మిళా సుబ్బారావు వీధి పరిసరాల్లో ఐదు నెలల క్రితం పైపులైన్ల ఏర్పాటు కోసం రోడ్డును తవ్వి వదిలేశారు. దీంతో ఇంట్లో నుంచి బయటకు రావాలన్నా వెళ్లాలన్నా ఇబ్బంది పడుతున్నాం. పిల్లలు, వృద్ధులు గోతుల్లో పడి గాయాల పాలవుతున్నారు. అధికారులకు చెప్పినా స్పందించడం లేదు. **-నవీన్, స్థానికుడు**

సమాధానం : సిబ్బందిని పంపిస్తాం. రోడ్లకు మరమ్మతులు చేయించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తాం.

- రంగారావు, డీఈ, నీటిసరఫరా విభాగం, సర్కిల్-1

ప్రమాదం పొంచి ఉంది..



కేదారేశ్వరపేట రెండోలైన్‌లో రోడ్డుపైనే చెత్తను వేస్తున్నారు. దీంతో ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్‌కు దగ్గరగా వీటిని వేస్తున్నారు. చెత్తను సకాలంలో తీయడం లేదు. ఏమాత్రం చెత్తకు నిప్పు అంటుకున్నా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. దీనికి తోడు పక్కనే ఓ ఆటో పార్కింగ్ చేసి కనిపిస్తుంది. దీనిలో చెత్త, సామగ్రి, ప్లాస్టిక్ వ్యర్థాలు, పనికిరాని టైర్లు, ఆటోపైన పట్టాలు ఉంటాయి. ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరగా ఉండటంతో ప్రమాదాలు జరగవచ్చని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

-కేదారేశ్వరపేట(పాతరాజరాజేశ్వరిపేట)

టీడీపీకి గుణపాఠం చెబుతారు

● **వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆసిఫ్**

చిట్టినగర్ : ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు నంద్యాలలో ఓటర్లను ప్రలోభపెడుతున్నారని, వైసీపీని గెలిపించి టీడీపీకి గుణపాఠం చెబుతారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, 40వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఆసిఫ్ అన్నారు. సోమవారం పంజా సెంటర్.. కార్పొరేటర్ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ మూడేళ్ల పాలనలో పేద ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. నిరుద్యోగభృతి పేరుతో నిరుద్యోగులను, 50 ఏళ్లకే రిటైర్మెంట్ అంటూ ఉన్న ఉద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. ఆయన సొంతం నియోజక వర్గంలోని కుప్పంలో కూడా బెల్టు షాపులను మూయించలేకపోయిన చంద్రబాబు ఇచ్చిన హామీలను ఏం నెరవేరుస్తారని ఎద్దేవా చేశారు. సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

ముంగిట మురుగు..
మమ్మల్ని పట్టించుకునేవారే లేరు

జక్కంపూడి కాలనీవాసుల ఆవేదన

'కొన్ని నెలలుగా జక్కంపూడి హౌసింగ్ కాలనీలో మేం నివసించే బ్లాక్‌ల చుట్టూ మురుగునీరు నిలిచి దోమలకు ఆవాసంగా మారాయి. సాయంత్రమైతే దోమలు పీక్కు తింటున్నాయి. అనేక మంది జ్వరాలతో బాధ పడుతున్నారు. ఇక్కడి మురుగు సమస్యపై అధికారులకు వివరించినా పట్టించుకోవడం లేదు. మీడియాలో వస్తే తూతూ మంత్రంగా బ్లాక్‌ల ముందు మురుగును హడావిడిగా తొలగించడం తప్ప ఇతర చర్యలు తీసుకోవడం లేదు. మురుగునీటి నుంచి వచ్చే దుర్వాసనతోపాటు, దోమల విజృంభణతో బ్లాక్‌ల్లో ఉండలేక పోతున్నాం. రోడ్లు బురదమయంగా మారి నడవలేకపోతున్నాం. మా కాలనీలో సమస్యలు పరిష్కరించాలని' కాలనీవాసులు కోరుతున్నారు. **-చిట్టినగర్**



కాలనీలో వాటర్‌ట్యాంకు ఎదురుగా నిలిచిన మురుగునీరు



హైస్కూల్ పక్కనే



మురుగు మధ్యలో తాగునీరు

హలో లక్ష్మణా...

పూర్ణానందం పేటలోని లక్ష్మణరావు వీధిలోని మొదటి అడ్డరోడ్డుపై మురుగు



పూర్ణానందంపేట(పాతరాజరాజేశ్వరిపేట) : పూర్ణానందంపేటలోని ప్రజలు మురుగు సమస్యలతో సతమతమవుతున్నారు. పేటలోని లక్ష్మణరావు వీధిలో హోటళ్ల వల్ల ఇక్కట్లు ఎదురవుతున్నాయి. హోటళ్ల నుంచి నేరుగా వచ్చే మురుగు.. సైడు డ్రెయిన్లకు కలిపి ఉంటుంది. కాల్వలు అంతంతమాత్రంగా ఉండటంతో రోడ్లపైకి మురుగు చేరుతోంది. దీంతో భరించలేని దుర్వాసన వస్తోంది. వాహనాలు వెళ్లినప్పుడు మురుగు చింది పాదచారులపై పడుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లతో చిక్కులు తెచ్చుకోవద్దు

చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ భూపాల్‌రెడ్డి

చిట్టినగర్ : ఖాళీ చెక్కులు, ఖాళీ ప్రామిసరీ నోటులతో చిక్కులు తెచ్చుకోవద్దని చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఒ.భూపాల్‌రెడ్డి అన్నారు. చిట్టినగర్ నగరాల మహాలక్ష్మి దేవస్థానంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉంటే కొన్ని కేసులు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. ప్రజలు అప్పు విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉచిత న్యాయ సలహా కేంద్రాలను, మండళ్లను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఒకప్పుడు నాయవ్యవస్థ నాలుగు గోడల మధ్య ఉండేదని, ప్రస్తుతం న్యాయ సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. లోక్ అదాలత్‌ల ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. కొత్తపేట సీఐ దుర్గారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయన్నారు. బ్యాంక్‌ల నుంచి ఫోన్ చేస్తున్నామని, మీ ఏటీఎం పిన్ నెంబర్ అడిగి మోసాలు చేస్తారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భార్యభర్తల మధ్య వచ్చే గొడవలను సాధ్యమైనంత వరకు పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు(పీసీ), ఆలయ కమిటీ ఛైర్మన్ బేసికంతేశ్వరుడు, గౌతమ్ విద్యాసంస్థ అధినేత ఎన్.సూర్యారావు, చింతాడ రాము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ భూపాల్‌రెడ్డి

అధ్వానం.. మానవ మందిర్ రోడ్డు

విద్యాధరపురం : భవానీపురం మానవ మందిర్ రోడ్డు అధ్వానంగా మారింది. కాల్వలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలతోపాటు రోడ్డుపై చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి. పారిశుధ్య సిబ్బంది నిత్యం వీటిని తొలగించకపోవడంతో పేరుకుపోతున్నాయి. ఈ ప్రాంతం దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. దీంతో ప్రాంతవాసులు అవస్థ పడుతున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ కొరవడటంతో పారిశుధ్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.



ఇద్దరు పాత నేరస్తుల అరెస్టు

పాయకాపురం : గంజాయి కలిగి ఉన్న ఇద్దరు పాత నేరస్తులను పాయకాపురం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వాంబేకాలనీలో కన్నీరు ఆంజనేయులు(20) నివసిస్తున్నాడు. ఇతనిపై గతంలో పలు కేసులు ఉన్నాయి. కాలనీలో గంజాయి అమ్ముతున్నాడనే సమాచారంతో పాయకాపురం పోలీసులు దాడిచేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

మరో కేసులో ..

వాంబేకాలనీకి చెందిన పాత నేరస్తుడు ఏ శోభనాద్రి(28) ఇటీవల ప్రకాష్‌నగర్ ప్రాంతానికి మకాంమార్చి గంజాయి విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని కేజీ గంజాయిని స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసి అరెస్టు చేశారు.

పనులు చేసేదెన్నడో.. పూడ్చేదెప్పుడో..

వన్‌టౌన్ : మురుగు, వర్షం నీటితో నిండుతున్న కాల్వ మరమ్మతుల కోసం కార్పొరేషన్ అధికారులు ఆ ప్రాంతాన్ని తవ్వేసి.. వదిలేశారు. రథం సెంటర్ సమీపంలో డ్రెయిన్ సక్రమంగా లేదు. దుర్గగుడి మల్లికార్జున కొండ ప్రాంతం నుంచి దీనిలోకి మురుగునీరు వస్తుంది. అయితే కొద్దిపాటి వర్షానికి ఇక్కడ మురుగు పొంగి రోడ్డుపైకి వస్తోంది. దీంతో దుర్గమ్మ భక్తులు ఇబ్బంది పడుతున్నారు. సుమారు పది రోజుల క్రితం కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు ఈ సమస్యను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు. అభివృద్ధి పనుల్లో భాగంగా కాల్వను తవ్వేశారు. తర్వాత పనులు జరగకపోవడంతో ఇటీవల కురిసిన వర్షానికి మురుగు, వాన నీటితో కాల్వ నిండిపోయింది. ఇక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. అవి కాల్వలో పడిపోయాయి. ఈ సమస్యను సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని పలువురు స్థానికులు, వాహనచోదకులు, పాదచారులు ఆరోపిస్తున్నారు.



రథం సెంటర్‌లో తవ్వి వదిలేశారు

పవన్‌కళ్యాణ్‌కు స్వాగతం



సీతమ్మవారి పాదాల సెంటర్‌లో స్వాగతం పలుకుతున్న మహిళలు

వన్‌టౌన్ : పాతబస్తీలో నగరపాలక సంస్థ కార్యాలయం సమీపాన సీతమ్మ వారి పాదాల వద్ద సోమవారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌కు ఆ పార్టీ రాష్ట్ర కార్యకర్త పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యాన మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఉద్దానంలో కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారానికి హార్వర్డ్ యూనివర్సిటీ వైద్యులతో కలిసి ఆయన సీఎం చంద్రబాబును కలవడానికి సచివాలయానికి ప్రత్యేక వాహనంలో వెళ్లారు. ఈ సందర్భంగా స్వాగతం పలికారు.

● **కబేళా :** స్థానిక చర్చి సెంటర్ నుంచి జనసేన కార్యకర్తలు మద్దిరాల రామకృష్ణ ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. ఉద్దానం సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించడానికి సచివాలయానికి వస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు సోమవారం గన్నవరం విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్యకర్తలు కాజ, విజయ్, మీరవలి, వెంకటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కబేళాలో అభిమానుల సందడి

మద్యం దుకాణం ఏర్పాటుపై బాహాబాహీ

● ఒకరికి గాయాలు ● రాజీ పడిన వైనం

విద్యాధరపురం : భవానీపురం కాంబ్వే రోడ్డుపై మద్యం దుకాణం ఏర్పాటు వ్యవహారంలో డివిజన్‌లో టీడీపీ, వైసీపీ నేతలు మద్యం మత్తులో బాహాబాహీకి దిగారు. ఈ సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. 28వ డివిజన్ పరిధిలో భవానీపురం కాంబ్వే రోడ్డులోని నివాసాలు, స్కూళ్ల మధ్య ఇటీవల స్వాతి వైన్స్‌ను ఏర్పాటు చేశారు. ఐద్వా నాయకులు, విద్యార్థులు, స్థానికులు మద్యం దుకాణాన్ని తొలగించాలని ఆందోళన చేపట్టారు.

ఈ వ్యవహారంలో మూడు రోజుల క్రితం 28వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు, అతని స్నేహితుడు శ్రీనివాసరెడ్డి కాంబ్వే రోడ్డులో కారు ఆపి లోపల కూర్చున్నారు. ఆ సమయంలో అటు వైపు వెళుతున్న వైసీపీ నేత రంగారెడ్డి.. శ్రీనివాసరెడ్డి ఆపి మద్యం దుకాణం ఏర్పాటు వ్యవహారంలో అసత్య ప్రచారం చేస్తున్నారంటూ గొడవపడి అతన్ని కొట్టాడు. అనంతరం పత్తి నాగేశ్వరరావు, శ్రీనివాస్ శివాలయం సెంటర్ వద్దకు వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న 28వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పోటీ చేసిన వైసీపీ నేత పి.రమణారెడ్డి శివాలయం సెంటర్ వద్దకు వెళ్లి మద్యం దుకాణం వ్యవహారంలో శ్రీనివాసరెడ్డి ఎలా మాట్లాడాడో తన సెల్‌ఫోన్‌లో ఆధారాలు ఉన్నాయని పత్తి నాగేశ్వరరావుకు చెప్పాడు.

శ్రీనివాసరెడ్డి రమణారెడ్డితో గొడవపడి, అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను లాక్కొని పక్కనే ఉన్న కాల్వలో పడేశాడు. దీంతో వారి మధ్య గొడవ జరిగింది. రమణారెడ్డి నాగేశ్వరరావును కొట్టడంతో పాటు రాయితో శ్రీనివాసరెడ్డిపై దాడి చేశాడు. ఈ సంఘటనలో శ్రీనివాసరెడ్డి చెయ్యి విరిగింది. ఇరు వర్గాలు భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడంతో రాజీ పడ్డారు. అయితే చెయ్యి విరిగిన శ్రీనివాస్‌రెడ్డిని చికిత్స నిమిత్తం గుంటూరు జిల్లా నరసారావుపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దీనిపై సీఐ కె.శ్రీనివాసరావును వివరణ కోరగా ఇరువర్గాలు గొడవపడిన విషయం వాస్తవమేనని, తర్వాత వారే రాజీ పడ్డారని ఆంధ్రజ్యోతికి తెలిపారు.

రుబెల్లాపై అవగాహన ఉండాలి

గొల్లపూడి : రుబెల్లా వ్యాక్సిన్‌పై అందరికీ అవగాహన కలిగి ఉండాలని హెల్త్ సూపర్‌వైజర్ అప్పారావు తెలిపారు. సోమవారం గొల్లపూడిలో స్కూల్ విద్యార్థులతో రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి రుబెల్లా నివారణకు ఎమ్మార్ వ్యాక్సిన్‌ను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, సబ్‌సెంటర్లలో స్కూళ్లలో వ్యాక్సిన్ వేసేందుకు ఏర్పాట్లు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమన్నారాయణ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారత మహిళా మండలి సేవలు అభినందనీయం

విజయవాడ, సెంట్రల్ : భారత మహిళా మండలి సేవా కార్యక్రమాలు అభినందనీయమని 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి అన్నారు. గవర్నర్‌పేట అప్సర థియేటర్ సెంటర్.. భారత మహిళా మండలిలో సోమవారం మండలి ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పి. అనురాధ ఆధ్వర్యాన పేద, మెరిట్ విద్యార్థినులకు లక్ష రూపాయల స్కాలర్‌షిప్‌ల చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళల ఎదుగుదలకు మహిళా మండలి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. అనంతరం ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు కుట్టుమెషిన్లు, వ్యాధి పీడితులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో భారత మహిళా మండలి ప్రెసిడెంట్ వి.అనురాధ, వైస్ చైర్మన్ అరుణబోస్, ఎ.రత్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మండలి సభ్యులతో విద్యార్థినులు

దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేత

గొల్లపూడి : దివ్యాంగులు ఇంటికే పరిమితం కాకుండా బయటకు రావడానికి వీలుగా వారికి ట్రైసైకిళ్లు అందించినట్లు మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జలిపర్తి గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం గొల్లపూడిలోని మంత్రి దేవినేని ఉమా కార్యాలయం వద్ద ట్రై సైకిళ్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న వికలాంగులకు మంత్రి ఉమామహేశ్వరరావు ఈ సైకిళ్లను అందించాలని పంపించారని తెలిపారు. ప్రస్తుతం ముగ్గురికి సైకిళ్లు ఇచ్చామని, మిగిలినవి హ్యాపీసండే రోజున పది మందికి అందించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, దుర్గగుడి పాలక మండలి సభ్యుడు గూడపాటి పద్మశేఖర్, ఎంపీటీసీ బొర్రా తిరుపతిరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు నర్రా వాసు, పార్టీ నేతలు వేమూరి సుధీర్, సాధనాల ప్రసాద్, బాషా, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● దోమలను తరిమే పనిలో..

వీఎంసీ మలేరియా విభాగం అధికారులు సోమవారం 52వ డివిజన్ న్యూరాజరాజేశ్వరిపేటలో యాంటీలార్వా ఆపరేషన్ నిర్వహించారు. మలేరియా ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ పర్యవేక్షణలో సిబ్బంది ఖాళీ స్థలాలు, నీటి నిల్వల్లో ఆయిల్‌బాల్స్ ఏర్పాటు చేశారు. కల్వర్టుల దిగువన పైరత్రం చల్లారు. దోమను లార్వా దశలోనే నిర్మూలించడానికి చర్యలు తీసుకున్నారు. శివారులో ప్రధాన డ్రెయిన్లలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించి, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలని అధికారులు సూచించారు. **-అజిత్‌సింగ్‌నగర్**



స్వచ్ఛ భారత్‌కు మేము సైతం..



పాయకాపురం 55వ డివిజన్ శాంతినగర్‌లోని వీఎంసీ పార్కులో సింగ్‌నగర్ ఎంకేబేగ్ స్కూల్ ఎన్‌సీసీ విభాగం విద్యార్థులు సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 మంది విద్యార్థులు పార్కులో పిచ్చిమొక్కలను తొలగించి, మట్టిని చదును చేసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పిరియా జగదాంబ, వీఎంసీ డీఫైఈవో దుర్గాప్రసాద్, టీడీపీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాసరావు, పిరియా సోమేశ్వరరావు, సూపర్‌బజారు డైరెక్టర్ దాసరి కనకారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. **-పాయకాపురం**



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మంగళవారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మంగళ వారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

డంపర్‌బిన్లు లేవాయే.. రోడ్డు చెత్తాయె



శాంతినగర్‌లోని చివరి వీధి చెత్తా, చెదారంతో అపరిశుభ్రంగా మారింది. దేవినేని గాంధీపురం, ప్రశాంతినగర్లకు వెళ్లే నాలుగురోడ్ల కూడలి చెత్త కుండీలా తయారైంది. ఈ ప్రాంతంలో డంపర్‌బిన్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అలాంటివి ఏమీ చేయకపోవడంతో స్థానికులు రోడ్డుపక్కనే చెత్తను పడేస్తున్నారు. ఇక పారిశుధ్య సిబ్బంది కూడా సేకరించిన చెత్తను ఇక్కడే వేయడం కొసమెరుపు. దీంతో ఈ ప్రాంతం అధ్వానంగా కనిపిస్తోంది. అధికారులు స్పందించి ఈ పరిసరాల్లో డంపర్‌బిన్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **-పాయకాపురం**

ముందుకొచ్చారు... గోతులు పూడ్చారు



ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురుచూడకుండా ప్రజల ఇబ్బందులకు మోక్షం కలిగించేందుకు టీడీపీ 53వ డివిజన్ నేతలు నడుం బిగించారు. అజిత్‌సింగ్‌నగర్, రామకృష్ణాపురానికి అనుసంధానంగా ఉన్న ఆర్‌యూబీ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గోతులమయంగా మారింది. దీంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. పరిస్థితిని గమనించిన టీడీపీ 53వ డివిజన్ అధ్యక్షుడు గొట్టుముక్కల శేషంరాజు తన సొంత నిధులతో రెండు లారీల కంకర, డస్ట్ తీసుకొచ్చి కార్మికుల సాయంతో గోతులను పూడ్పించారు. స్థానికంగా టీడీపీ నేతలు చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన వచ్చింది. కార్యక్రమంలో డివిజన్ నేతలు పాల్గొన్నారు. **-అజిత్‌సింగ్‌నగర్**

ఏడాది కూడా గడవక ముందే..



స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనుల్లో డొల్లతనం ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. గతంలో యూజీడీ(అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ) పనుల్లో మ్యాన్‌హోల్స్ మూతలు శిథిలమైనట్టే ఇప్పుడు రోడ్డు కల్వర్టులు అధ్వానంగా మారుతున్నాయి. పాయకాపురం పరిధిలో కాల్వలపై కల్వర్టులు నిర్మించి ఏడాది గడవకముందే వాటి నాణ్యతాలోపాలు ఒక్కొక్కటి కనిపిస్తున్నాయి. భారీ వాహనాలు కూడా రాని ఈ ప్రాంతంలో అప్పుడే కల్వర్టుల ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తుండటంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల నిధులు ఖర్చుచేసి నిర్మించిన కల్వర్టులు పగిలిపోయి ఇనుపచువ్వలు బయటపడటంపై పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. **-పాయకాపురం**

ఆక్రమణలతో మరింత ఇరుగ్గా..

- ఇరుకు రోడ్లపై వ్యాపార సామగ్రి
- పట్టించుకోని అధికారులు
- గోతులతో ప్రమాదం
- ఏళ్లు గడుస్తున్నా విస్తరణకు నోచుకోలేదు



సివిల్ సప్లై జిల్లా కార్యాలయం వద్ద మార్జిన్‌లో పాత సామగ్రి

విజయవాడ, సెంట్రల్ : నగరంలోని రోడ్లు ఆక్రమణలతో మరింత ఇరుగ్గా మారుతున్నాయి. దీంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే ముందుకెళ్లలేని పరిస్థితి ఎదురవుతోంది. ఓ వైపు గోతులు, పక్కనే పాత వాహనాలు ఉండటంతో పక్కకు తప్పుకోలేకుండా ఉంది. నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రమాదాలతోపాటు ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. గవర్నర్‌పేట పోలీసు స్టేషన్ రోడ్డుపై నిత్యం వాహనచోదకులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. కృష్ణా పుష్కరాల సమయం నుంచి అనేక రోడ్లు నగరంలో విస్తరణకు నోచుకున్నా ఈ రహదారి విస్తరణపై అధికారులు శ్రద్ధపెట్టలేదు. రూరల్ తహసీల్దార్ కార్యాలయం సెంటర్ నుంచి లెనిన్ సెంటర్‌కు వచ్చే ఈ రహదారి పొడవునా ఆక్రమణలు పెరిగిపోయాయి. నిత్యం ఈ దారి మీదుగా ఇతర ప్రాంతాలకు, కాలనీలకు ద్విచక్రవాహనాలు, ఆటోలు, ఆర్టీసీ సిటీ బస్సులు వందల సంఖ్యలో వస్తూ పోతూ ఉంటాయి. ఇక్కడ వీఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది.

వారి అండదండలతో ఆక్రమణలు..

కొందరు అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలతో ఇరుకైన రోడ్డుపై ఆక్రమణలకు పాల్పడుతున్నారు. రహదారిపై టింకరింగ్ పనులు చేస్తున్నారు. వారు వ్యాపార సామగ్రిని రోడ్డుపక్కనే ఉంచి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు.

గవర్నర్‌పేట పోలీసు స్టేషన్ నుంచి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ వరకు పాత వాహనాలు, ఇనుప గ్రిల్స్, వేస్ట్ మెటీరియల్ మార్జిన్ అంతా పరిచేశారు. దీంతో సిటీ బస్సులు తప్పుకునే పరిస్థితి లేకుండా పోయింది. భవన నిర్మాణం జరుగుతుండటంతో ఇసుక, కంకర, చిప్స్ రోడ్డు మార్జిన్‌లో గుట్టలుగా పోశారు. ఐఎంఏ హాలు సమీపంలో రోడ్డుపై పెద్ద గోతులు పడి వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. దీనికి తోడు మంచినీటి పైపు లీకవడంతో ఈ ప్రాంతమంతా నీరు నిలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మార్జిన్‌లోని ఆక్రమణలు తొలగించాలని వాహనచోదకులు కోరుతున్నారు.



బస్సులు తిరిగే మలుపులో గోతులు, మిక్సింగ్ మెషిన్లు



ఐఎంఏ హాల్ ప్రహరీ పక్కన



పోలీస్ క్వార్టర్స్ సమీపంలో రోడ్డు మార్జిన్‌లో ఇసుక దిబ్బలు

దోమలను తరిమే పనిలో..



వీఎంసీ మలేరియా విభాగం అధికారులు సోమవారం 52వ డివిజన్ న్యూరాజరాజేశ్వరిపేటలో యాంటీలార్వా ఆపరేషన్ నిర్వహించారు. మలేరియా ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ పర్యవేక్షణలో సిబ్బంది ఖాళీ స్థలాలు, నీటి నిల్వల్లో ఆయిల్‌బాల్స్ ఏర్పాటు చేశారు. కల్వర్టుల దిగువన పైరత్రం చల్లారు. దోమను లార్వా దశలోనే నిర్మూలించడానికి చర్యలు తీసుకున్నారు. శివారులో ప్రధాన డ్రెయిన్‌లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించి, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలని అధికారులు సూచించారు. **-అజిత్‌సింగ్‌నగర్**

స్వచ్ఛ భారత్‌కు మేము సైతం..



పాయకాపురం 55వ డివిజన్ శాంతినగర్‌లోని వీఎంసీ పార్కులో సింగ్‌నగర్ ఎంకేబేగ్ స్కూల్ ఎన్‌సీసీ విభాగం విద్యార్థులు సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 మంది విద్యార్థులు పార్కులో పిచ్చిమొక్కలను తొలగించి, మట్టిని చదును చేసి పార్కును శుభ్రం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పిరియా జగదాంబ, వీఎంసీ డీవైఈవో దుర్గాప్రసాద్, టీడీపీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాసరావు, పిరియా సోమేశ్వరరావు, సూపర్‌బజారు డైరెక్టర్ దాసరి కనకారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. **-పాయకాపురం**

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

పాయకాపురం/సత్యనారాయణపురం : పాయకాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని ఉడాకాలనీ, పాత రాజీవ్‌నగర్, కొత్త రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆ శాఖ ఏఈ కృష్ణారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులతో ఉదయం 8.30 నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

● ముత్యాలంపాడు సబ్‌స్టేషన్ పరిధిలో పలుప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా ఉండదని డీఈ మురళీమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. సత్యనారాయణపురం, ముత్యాలంపాడు పరిధిలోని పలుప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

డంపింగ్‌యార్డు కాదు..

నూజివీడు రహదారే..



నూజివీడు రోడ్డు పక్కన వ్యాపారులు పడేసిన చెత్త



కండ్రిక కాలనీ వద్ద నూజివీడు రహదారిపై మట్టిదిబ్బలు

పాయకాపురం : గతంలో పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉన్న నూజివీడు రహదారి.. డంపింగ్ కేంద్రంగా మారుతోంది. స్థానిక వ్యాపారులు పడవేస్తున్న చెత్తతో ఈ రహదారి కుచించుకుపోతోంది. చెత్త కారణంగా రోడ్డు పొడవునా దుర్వాసన వెదజల్లుతుండటంతో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాయకాపురం శివారుల్లో కండ్రిక కాలనీ ప్రధానద్వారం నుంచి మ్యాంగోమార్కెట్ వరకు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పరిసరాల్లో చెప్పుల తయారీ కంపెనీలు, పుట్టగొడుగుల పెంపకం దార్లు, రెడీమేడ్ వ్యాపారులు రోడ్డుపైనే చెత్తను పడవేస్తున్నారు. ప్రధానంగా చేపలు, కోళ్ల వ్యర్థాలు వేస్తుండటంతో రోడ్డుపై వెళ్లలేకపోతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు.

ఆదివారం వస్తే దారిపొడవునా వ్యర్థాలు వేస్తున్నారని దుర్వాసన భరించలేకపోతున్నామని పలువురు చెబుతున్నారు. అన్నీ తెలిసినా సంబంధిత అధికారులు నూజివీడు రోడ్డుపై వ్యర్థాలు వేసేవారిని ఉదాసీనంగా వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పూడికతీసిన మట్టి ఇక్కడే

వీఎంసీ కండ్రికకాలనీ, నూజివీడు రోడ్డుపై మధ్యన ఉన్న అవుట్‌ఫాల్‌డ్రెయిన్‌కు ఇటీవల పూడిక తీయించింది. ఆ సమయంలో మట్టిని రహదారి పక్కనే వేశారు. తర్వాత వాటిని తొలగించాల్సిఉన్నా అధికారులు ఆ పని చేయలేదు. దీంతో రోడ్డు మట్టిదిబ్బలతో ఇబ్బందికరంగా మారింది. తక్షణం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఇద్దరు పాత నేరస్తుల అరెస్టు... గంజాయి స్వాధీనం

పాయకాపురం : గంజాయి కలిగి ఉన్న ఇద్దరు పాత నేరస్తులను పాయకాపురం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వాంబేకాలనీలో కన్నీరు ఆంజనేయులు(20) నివసిస్తున్నాడు. ఇతనిపై గతంలో పలుకేసులు ఉన్నాయి. కాలనీలో గంజాయి అమ్ముతున్నాడనే సమాచారంతో పాయకాపురం పోలీసులు దాడిచేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

మరో కేసులో ..

వాంబేకాలనీకి చెందిన పాత నేరస్తుడు ఏ శోభనాద్రి(28) ఇటీవల ప్రకాష్‌నగర్ ప్రాంతానికి మకాంమార్చి గంజాయి విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని కేజీ గంజాయిని స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసి అరెస్టు చేశారు.

ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లతో చిక్కులు తెచ్చుకోవద్దు

చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ భూపాల్‌రెడ్డి

చిట్టినగర్ : ఖాళీ చెక్కులు, ఖాళీ ప్రామిసరీ నోటులతో చిక్కులు తెచ్చుకోవద్దని చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఒ.భూపాల్‌రెడ్డి అన్నారు. చిట్టినగర్ నగరాల మహాలక్ష్మి దేవస్థానంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉంటే కొన్ని కేసులు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. ప్రజలు అప్పు విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉచిత న్యాయ సలహా కేంద్రాలను, మండళ్లను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఒకప్పుడు నాయవ్యవస్థ నాలుగు గోడల మధ్య ఉండేదని, ప్రసుత్తం న్యాయ సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. లోక్ అదాలత్‌ల ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. కొత్తపేట సీఐ దుర్గారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయన్నారు.

బ్యాంక్‌ల నుంచి ఫోన్ చేస్తున్నామని, మీ ఏటీఎం పిన్ నెంబర్ అడిగి మోసాలు చేస్తారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భార్యభర్తల మధ్య వచ్చే గొడవలను సాధ్యమైనంత వరకు పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు(పీసీ), ఆలయ కమిటీ ఛైర్మన్ బేసికంఠేశ్వరుడు, గౌతమ్ విద్యాసంస్థ అధినేత ఎన్.సూర్యారావు, చింతాడ రాము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ భూపాల్‌రెడ్డి

భారత మహిళా మండలి సేవలు అభినందనీయం

● విద్యార్థినులకు రూ. లక్ష స్కాలర్‌షిప్‌లు అందజేత



మెరిట్, పేద విద్యార్థినులకు లక్ష రూపాయల స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న భారత మహిళా మండలి సభ్యులు

విజయవాడ, సెంట్రల్ : భారత మహిళా మండలి సేవా కార్యక్రమాలు అభినందనీయమని 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి అన్నారు. గవర్నర్‌పేట అప్సర థియేటర్ సెంటర్.. భారత మహిళా మండలిలో సోమవారం మండలి ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పి. అనురాధ ఆధ్వర్యాన పేద, మెరిట్ విద్యార్థినులకు లక్ష రూపాయల స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళల ఎదుగుదలకు మహిళా మండలి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. అనంతరం ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు కుట్టుమెషిన్లు, వ్యాధి పీడితులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో భారత మహిళా మండలి ప్రెసిడెంట్ వి.అనురాధ, వైస్ ఛైర్మన్ అరుణబోస్, ఎ.రత్నలక్ష్మి పాల్గొన్నారు.

కో-ఆప్టెక్స్ రాజేశ్వరరావుకు సత్కారం



రాజేశ్వరరావు దంపతులను సన్మానించిన సిబ్బంది

విజయవాడ, సెంట్రల్ : కో-ఆప్టెక్స్ ద్వారా మేనేజర్ రాజేశ్వరరావు అందించిన సేవలు సంస్థకే వన్నె తీసుకువచ్చాయని ఆ సంస్థ ప్రాంతీయ అధికారి అరుల్ రాజన్ అన్నారు. ఏలూరు రోడ్డులోని కో-ఆప్టెక్స్ షోరూంలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తూ సోమవారం ఉద్యోగ విరమణ చేసిన రాజేశ్వరరావుకు అభినందన సభ జరిగింది. గవర్నర్‌పేటలోని కో-ఆప్టెక్స్ ప్రాంతీయ కార్యాలయంలో ఉద్యోగులు, స్నేహితులు, సన్నిహితులు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంస్థను లాభాల బాటలో నడిపించడంలో రాజేశ్వరరావు కృషి మరువలేనిదన్నారు. తమిళనాడు చేనేత సహకార సంస్థలో అసిస్టెంట్ సేల్స్‌మేన్‌గా బాధ్యతలు చేపట్టి 36 సంవత్సరాల కాలంలో అనేక సేవలు అందించి అధికారుల మన్ననలు పొందారన్నారు. రాజేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ ఉన్నతాధికారులు అందించిన ప్రోత్సాహంతో షోరూం అమ్మకాలు పెంచేందుకు కృషి చేశానన్నారు. అనంతరం కో-ఆప్టెక్స్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కె. చంద్రశేఖరరావు, షోరూం మేనేజర్ యస్. హుస్సేన్ ఫరూఖ్, అధికారులు, సిబ్బంది రాజేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే గద్దెరామ్మోహన్ మంగళవారం ఉదయం గుంటూరులో జరిగే పార్టీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు నుంచి 3.30 వరకు విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నెంబర్ 9959545058 (పటమట)



సున్నపుబట్టీల సెంటర్ వద్ద రోడ్డు మీదే ఇసుక, ఇటుకల అమ్మకాలతోపాటు సిపాయి బల్లల అద్దెకు ఇచ్చే దుకాణం



లయోల కళాశాల వైపు వెళ్లే మలుపు వద్ద గుంతల మయంగా ఉన్న రోడ్డు



విజయనగర్‌కాలనీ రోడ్డుపై గుంతల్లో పాకుడు పట్టిన మురుగు

క్రీస్తురాజుపురం రోడ్డుకు మోక్షం లేదా!

● గుంతలమయంగా ఉన్నా పట్టించుకోని అధికారులు

గుణదల : బందరు, ఏలూరు రోడ్లను, ఐదో నెంబరు రోడ్డును కలుపుతూ అనుసంధానంగా ఉన్న క్రీస్తురాజపురం రోడ్డు రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా తయారైంది. గుంతలమయంగా ఉన్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. రోడ్డుకు ఇరువైపులా యథేచ్ఛగా ఆక్రమణలు చోటు చేసుకుంటున్నాయి. న్యాయం చేయాలని కోరుతూ రెండు రోజుల క్రితం మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఆర్డీఎం చర్చి వద్ద ధర్నా చేసిన విషయం తెలిసిందే. ఏలూరు రోడ్డులో వాహనాలను ఐదోనెంబరు రోడ్డు వైపు మళ్లించే సమయంలో క్రీస్తురాజపురం రోడ్డు ఎంతో ఉపయోగపడుతుంది. గుణదల మేరీమాత ఉత్సవాల సమయంలో ఏలూరురోడ్డు మీదు గా మార్కెట్‌కు వెళ్లే వాహనాలను మళ్లిస్తారు. తాగునీటి పైపులైన్ల కోసం, డ్రెయినేజీ లైన్ల మరమ్మత్తుల కోసం రోడ్డును తవ్వి సరిగా పూడ్చకుండా వదిలేయడంతో ఎక్కడ చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయి. చిన్న పాటి వర్షం వస్తే ఎక్కడ గుంత ఉందో అర్థం కాని పరిస్థితి. దీనికితోడు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలే. సున్నపుబట్టీల సెంటర్ వద్ద ఇసుక, ఇటుక రాయి విక్రయించే దుకాణం, సిపాయి బల్లలు, నిచ్చెనలు అద్దెకిచ్చే దుకాణదారులు రోడ్డును ఆక్రమించేశారు. దీంతో వాహన రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. రోడ్డు నిర్మాణ విషయంలో అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారో అర్థం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఆక్రమణలు తొలగించి పక్కా రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు. 60 అడుగుల రోడ్డును విస్తరించి మధ్యలో డివైడర్, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తే రాకపోకలు సజావుగా జరగడమే కాక ప్రమాదాలు నివారించే అవకాశం ఉంటుందని స్థానికులు అంటున్నారు.



సుబ్రహ్మణ్యేశ్వరరావు రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న కొమ్మలు

ఇష్టారాజ్యంగా చెట్ల కొమ్మలు నరికివేత

పటమట : అయ్యప్పనగర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు రోడ్డులో ఉన్న వేపచెట్టు కొమ్మల్ని కొంతమంది అధికారులను సంప్రదించకుండా నరికించడంతో స్థానికంగా భయాందోళనకు గురిచేసింది. కొమ్మలు నరికే క్రమంలో రహదారి పక్కనున్న విద్యుత్ తీగలపై పడడంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు వచ్చాయి. దీంతో కొమ్మను నరికిన వ్యక్తి చెట్టు నుంచి కిందకు దూకి పరుగు పెట్టాడు. ఒక్కసారిగా నిప్పులు చెలరేగి పెద్ద శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు భయాందోళన చెందారు.

అయ్యప్పనగర్ కాలనీ అధ్యక్షుడు గుళ్లపల్లి వెంకటేశ్వరరావుకు సమాచారం తెలిసి సంఘటనా స్థలానికి చేరుకుని కొమ్మలు నరికిన వారిని మందలించారు. విద్యుత్ శాఖ ఏఈ సతీష్‌కు ఫిర్యాదు చేశారు. వేలాడుతున్న చెట్టు కొమ్మ కిందకు ఎవరూ రావద్దని స్థానికులను కోరారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి వేలాడుతున్న కొమ్మలను తొలగింపజేశారు.



బార్ ఏర్పాటుకు నిరసనగా ధర్నాలో పాల్గొన్న మహిళలు

నివాసాల మధ్య బార్ ఏర్పాటు తగదు

● ఏపీఐఐసీ కాలనీ మహిళలు ధర్నా

ఆటోనగర్ : జనావాసాల మధ్య బార్ ఏర్పాటు చేయడం అనాగరికమని ఏటీపీ మాజీ అధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరరావు అన్నారు. ఏపీఐఐసీ కాలనీ ఆర్చి ఎదురుగా బార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండడంతో మహిళలు నిరసన, ధర్నా చేశారు. ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాలనీ మహిళలు స్వచ్ఛందంగా బార్ ఏర్పాటుపై నిరసన తెలపడం అభినందనీయమన్నారు. మహిళా సంఘ నాయకురాలు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏపీఐఐసీకాలనీ, రమణ గార్డెన్స్ ప్రాంతాలు ప్రశాంతతకు మారుపేరని, అక్కడ బార్ ఏర్పాటుచేస్తే మందు బాబుల ఆగడాలు, అలజడులు పెరుగుతాయన్నారు. బార్ ఏర్పాటు చేస్తే మహిళలు రోడ్డుపై నడవలేని పరిస్థితి ఉంటుందన్నారు. బార్ ఏర్పాటుకు అధికారులు అనుమతులు నిరాకరించాలని కోరారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో బార్ ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కాలనీ మహిళలు సంతకాలు సేకరించి, ఎక్సైజ్ కమిషనర్‌కు అందజేస్తామన్నారు. ధర్నా లో నాగమణి, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, నారాయణమ్మ, వనజాక్షి, సుధ, దుర్గా, పార్వతి, రూప, గౌరమ్మ, నరసింహారావు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం

● ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు కానూరు గ్రామస్థుల ఫిర్యాదు

కానూరు (పెనమలూరు): గ్రామంలో పారిశుధ్యం లోపించిందని, రోజుల తరబడి చెత్తాచెదారం పేరుకు పోయినా తొలగించడంలో పంచాయతీ నిర్లక్ష్యం వహిస్తోందని కానూరు గ్రామస్థులు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. కానూరులో డీఎన్ఆర్ కాలనీలో ఎమ్మెల్యే సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఇంటికెళ్లిన ఒక్కటే మాట వినిపించింది. పారిశుధ్యంపై పంచాయతీ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని నాలుగు రోజులైనా చెత్తాచెదారం తొలగించటం లేదని ప్రజలు ఆవేదన చెందారు. వెంటనే ఎమ్మెల్యే కార్యదర్శిని పిలిపించి పారిశుధ్య కార్మికులను రప్పించి చెత్తాచెదారాన్ని దగ్గరుండి తరలించారు. డ్రెయినేజీ వ్యవస్థ బాగోలేదని, మురుగు దుర్వాసనతో బతకలేకపోతున్నామని, దోమల సమస్య అధికంగా ఉందని పంచాయతీ వారు నివారణ చర్యలు చేపట్టి ఏళ్లు గడుస్తున్నాయని ఫిర్యాదు చేశారు. దీంతో కార్యదర్శి అప్పల నర్సమ్మపై ఎమ్మెల్యే మండిపడ్డారు. కానూరులో ఎక్కడ చూసినా ఇదే సమస్య పరిష్కరించ లేరా? అంటూ ప్రశ్నించారు. వెంటనే చర్యలు చేపడతామని ఆమె సమాధానమిచ్చారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్, అన్నే శ్రావణ్, బొగ్గవరపు శ్రీనివాసరావు, బొర్రా కృష్ణ, బన్నీ, అంగిరేకుల మురళీ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు సమస్యలు తెలుపుతున్న గ్రామస్థుడు



మహిళలకు కుట్టుమిషన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మేయర్ శ్రీధర్, కార్పొరేటర్ జ్యోతి తదితరులు

మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

మొగల్రాజపురం : మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. కార్పొరేషన్ మెప్మా సహకారంతో నిర్వహించిన కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 114 మంది మహిళలకు ఏడో డివిజన్ బందిల దొడ్డి వద్ద జరిగిన కార్యక్రమంలో కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని పేదరికం లేనిదిగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని గుర్తు చేస్తూ వాటిని వివరించారు. అందులో భాగంగా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో సీఎం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారికి బ్యాంకు రుణాలు ఇప్పించారన్నారు. టైలరింగ్ ద్వారా ప్రతి మహిళ నెలకు రూ.10 వేల వరకు సంపాదించుకునేలా కుట్టుశిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ డివిజన్‌ను అన్ని రకాలుగా మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. క్రీస్తురాజపురం రోడ్డు అభివృద్ధికి ఇప్పటికే ఏడు కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తుచేశారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ దొమకొండ జ్యోతి, డివిజన్ అధ్యక్షుడు అన్నే వీరభోగ వసంతరాయలు, కార్యదర్శి పటమట సతీష్ చంద్ర, అర్బన్ నేతలు వడ్లమూడి సంపత్, రవి, నాగమోతు రాజా, గుమ్మడి గురుప్రసాద్, వేగే వెంకటేశ్వరరావు, కరుణకుమారి పాల్గొన్నారు.

గౌతమ్‌నందలో అభ్యంతరకర వ్యాఖ్యలు తొలగించాలి

ఉయ్యూరు: గౌతమ్‌నంద సినిమాలో నాయీ బ్రాహ్మణులను కించపరిచే విధంగా ఉన్న వ్యాఖ్యలను తొలగించాలని నందనాయీ బ్రాహ్మణ యువసేన జిల్లా అధ్యక్షుడు మంచికంటి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వణుకూరు సురేష్‌బాబు డిమాండ్ చేశారు.

స్థానిక విలేకరులతో సోమవారం వారు మాట్లాడుతూ గౌతమ్‌నంద చిత్రంలో నటుడు గోపీచంద్ ఓ సన్నివేశంలో మంగళ పనులు కూడా ఈ మధ్య మంగళకరంగా చేస్తున్నారంటూ ఎద్దేవాగా మాట్లాడే డైలాగు సరికాదన్నారు. సినిమాలో అభ్యంతరకర వ్యాఖ్య నాయీ బ్రాహ్మణుల మనోభావాలను కించపరిచే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోపీచంద్ డైలాగును తొలగించి నాయీ బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు.

తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టండి

● ఏపీఐఐసీ జడ్‌ఎంకు ఐలా ఛైర్మన్ వినతి

ఆటోనగర్ : జవహర్ ఆటోనగర్‌కు తాగునీరు సరఫరా చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎర్నేని శరత్‌బాబుకు ఐలా ఛైరన్ సుంకర దుర్గాప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఏపీఐఐసీ కార్యాలయంలో జడ్‌ఎంను ఐలా ఛైర్మన్ తన పాలక వర్గంతో సోమవారం కలిసి ఆటోనగర్‌లో పెడింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై చర్చించారు. డ్రెయిన్లు, ఎల్ఈడీ వీధిదీపాలు తదితర అంశాలపై చర్చించారు. ఆటోనగర్‌కు కృష్ణాజలాలు సరఫరా చేసేందుకు పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిందని, సాంకేతిక సమస్యల కారణంగా తాగునీరు సరఫరా కావడం లేదని సుంకర తెలిపారు. దీనిపై స్పందించిన జడ్‌ఎం వెంటనే సరఫరాకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో ఐలా కార్యదర్శి అన్నే శివనాగేశ్వరరావు, పీఆర్వో దోనే శ్రీనివాసరావు, సభ్యులు దినకరరావు, నాయిబ్ రసూల్ పాల్గొన్నారు.



ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు సమస్యలు వివరిస్తున్న ఐలా ఛైర్మన్ సుంకర

చంద్రబాబు పేదల ముఖ్యమంత్రి

గుణదల : పేదల పక్షాన ఉండి సహాయ, సహకారాలు అందించేది ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని రామవరప్పాడు ఉప సర్పంచ్ కొల్లా ఆనంద్ అన్నారు. నిరంతరం పేదల కోసం ఆలోచన చేసే నేతల్లో ఆయన ప్రథమ స్థానంలో ఉన్నారని వివరించారు. శాంతాటి నాగలక్ష్మి మోకాలు మార్పిడికి రూ.1.8లక్షలు, చెదలవాడు వైష్ణవికి హియరింగ్ మిషన్ ఏర్పాటు కోసం రూ.30వేల నగదును ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థికసాయంగా గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ మంజూరు చేయించారు. ఈ మొత్తాన్ని బాధితులకు అందజేసే కార్యక్రమం సోమవారం రామవరప్పాడులో జరిగింది. ఈ సందర్భంగా రామవరప్పాడు ఉపసర్పంచ్ కొల్లా ఆనంద్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి ఆరోగ్య పరిరక్షణకు అప్పుల ఊబిలో కూరుకుపోయిన వారికి ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవడం విశేషమన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేస్తున్న రామవరప్పాడు ఉప సర్పంచ్ కొల్లా ఆనంద్, తదితరులు

గోసాలలో మీ ఇంటికి - మీ భూమి సభ నేడు

గోసాల (పెనమలూరు): మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమాన్ని గోసాల పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు. రైతులు ఎలాంటి భూముల సమస్యలైనా పరిష్కరించుకోవచ్చన్నారు. రైతుల సమస్యల పరిష్కార వేదికగా గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. రైతులు గ్రామ సభలకు వచ్చేటప్పుడు భూమి పత్రాలు తీసుకొని హాజరవ్వాలని కోరారు.



రమేష్ ఆస్పత్రి సమీపంలోని ఐదో నెంబర్ రోడ్డులో అడ్డంగా పార్కింగ్ చేసిన కార్లు



కరెన్సీనగర్ సర్వీస్ రోడ్డులో వరుసగా పార్కింగ్ చేసిన వాహనాలు

అడ్డగోలు పార్కింగ్

● ప్రధాన రహదారులు, సర్వీస్ రోడ్లలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ● రమేష్ ఆస్పత్రి, కరెన్సీనగర్‌ల్లో రోడ్లపైనే వాహనాలు

భారతీనగర్ : ప్రధాన రహదారులు, సర్వీస్ రోడ్డు రోడ్లలో అడ్డగోలు పార్కింగ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏలూరు రోడ్డులోని రమేష్ ఆస్పత్రి జంక్షన్ సమీపం లోని ఐదో నెంబరు రోడ్డులో ఆస్పత్రి సమీపంలో, గురునానక్ నగర్ రోడ్డులో గురుద్వార్ సెంటర్ వద్ద, ఏలూరు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డులో పలు ప్రధాన కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, బ్యాంక్‌లు, ఆస్పత్రులు, ఆఫీస్‌లు ఉండడంతో వాటి కోసం వచ్చే వారు ఆయా రోడ్లపై ద్విచక్ర వాహనాలు, కార్లు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. అవి గంటల తరబడి అక్కడే ఉండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా శ్రీనివాస బ్యాంక్ కాలనీ సర్వీస్‌రోడ్డు, ఐదో నెంబరు రోడ్డు, రమేష్ ఆసుపత్రి సమీపంలో వాహనాల పార్కింగ్‌తో సాయంత్రం ఆరు గంటల సమయంలో స్కూల్స్, కళాశాలలు, కార్యాలయాలు ఒకేసారి వదలడంతో పెద్ద సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతాయి. దీంతో ఆ రోడ్డులో ప్రయాణించాలంటే తలప్రాణం తోకకు వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలంతా కార్యాలయంలో పనిచేసి త్వరగా ఇంటికి వెళదామంటే ట్రాఫిక్‌లో సమయం మొత్తం ఇక్కడే సరిపో తోందని వాహనదారులు వాపోతున్నారు.

ద్విచక్రవాహనంలో వెళ్లే వారిని ఆపి మరీ ఫైన్ (రుసుం చలనా) వేసే అధికారులు, అడ్డంగా పార్కింగ్ చేసే వారికి ఎందుకు ఫైన్ వేయడం లేదని కొందరు స్థానికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

బాబోయ్! చెత్తకుప్పలు



భారతీనగర్ కాలనీ వాటర్‌ట్యాంక్ రోడ్డులో పేరుకున్న చెత్త

భారతీనగర్ కాలనీ అంతర్గత రోడ్లు చెత్త కుప్పలతో పేరుకు పోయాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో మెయిన్ రోడ్డులో పేరుకుపోయిన చెత్తకుప్పలను పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగిస్తున్నా, అంతర్గత రోడ్లపై దృష్టి సారించడం లేదని స్థానికులు వాపోతున్నారు. కాలనీ అంతర్గత రోడ్లలో రోజుల తరబడి చెత్త నిల్వ ఉండడంతో వర్షానికి తడిసి దుర్వాసన వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని వీధి కుక్కలు చిందర వందరగా పడవేస్తున్నాయని అంటున్నారు. అధికారులు స్పందించి వెంటనే చెత్త తొలగింప చేయాలని కోరుతున్నారు.

- భారతీనగర్



పదో నెంబరు రోడ్డులో...



సరిహద్దు రోడ్డులో